Issued on 10-6-58

Vol. XII
No. 3



15th March, 1958
Saturday

ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[Part II — Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

44th Day of the Sixth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 15th March, 1958.

The House met at Half Past Eight of the Clock.

[MR. SPEAKER IN THE CHAIR]

QUESTIONS AND ANSWERS

(See Part I)

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE-AMENDMENT TO ANDHRA - PUBLIC SERVICE COMMISSION REGULATIONS

The Chief Minister (Sri N. Sanjeeva Reddy) : I beg to lay on the Table a copy of Notification issued with G. O. No. 2060 - General Administration (Services-A) dated 24-12-1957 making an amendment to the Andhra Public Service Commission Regulations in accordance with clause (5) of Article 320 of the Constitution.

Mr. Speaker : Paper laid on the Table of the House. Given notice of by Sri N. P. Chengalraya Naidu. He may speak.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE : STARTING CO-OPERATIVE SUGAR MILLS

శ్రీ యన్. పి. చెంగల్రాయనాయుడు (వేపంజేరి) : అధ్యక్షా ! ఆంధ్ర రాష్ట్రంలో మూడు సహకార పంచదారమిల్లులను ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం లైసెన్సులు మంజూరు చేసింది. రూ. 9 లక్షలు వసూలుచేస్తే ఈ సంవత్సరం రూ. 8 లక్షలు ప్రతి మిల్లుకు ఇస్తామన్నారు. ఈ మార్చి 31 వ తేదీలోగా ఆ సొమ్ము ఇవ్వకపోతే బడ్జెట్‌లో కేటాయించిన సొమ్ము మురిగిపోతుంది. కాబట్టి

ఆ సొమ్ము ఈ మార్చి 31 వ తేదీలోపలే ఇచ్చే ఏర్పాటుచేయాలి. మేము రూ. 9 లక్షలు వసూలుచేసినను భారత ప్రభుత్వం విదేశాలనుంచి మెషినరీ వగైరాలు తెప్పించడానికి ఏలాంటి ప్రయత్నమూ చెయ్యడములేదు. మెషినరీ సకాలంలో లభించకపోతే సహకార సంఘాలమీద ప్రజలకు నమ్మకం పోతుంది. ఇంకేవైనా సహకార సంఘాలు నడిపించాలంటే ప్రజలు ముందుకు రారు. అది చాలా ముఖ్యమైన విషయం. అందుచేత ముఖ్యమంత్రిగారు ఈ మార్చి 31 వ తేదీలోగా మిల్లుకు రూ. 8 లక్షలు కేటాయించడానికి, భారత ప్రభుత్వం మన పరిశ్రమలకు కావలసిన మెషినరీని వెంటనే తెప్పించేటట్లు ప్రయత్నంచేయమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:—అధ్యక్షా ! ఈ ప్రయత్నం చాలా సంవత్సరాలుగా జరుగుతోంది. కొన్ని సంవత్సరాలు ప్రయత్నించేసిన తరువాత ఇప్పుడిప్పుడే 4-3 Societies అవసరమైన ధనాన్ని సేకరించ గలిగాయి. మొదట Societies వారు రూ. 13, 14 లక్షల డబ్బు Shares గా వసూలు చెయ్యాలన్నారు కానీ డబ్బు రాకపోవడంచేత, ఢిల్లీ ప్రభుత్వంవారు కనీసం రూ. 9 లక్షలైనా వసూలు చెయ్యమని చెప్పారు. ఆ విధంగా చేస్తే Sugar factory పెట్టడానికి వీలు అవుతుందన్నారు. ఆ ప్రయత్నంలో చోడవరం, ఆముదాలవలస, చిత్తూరు Societies వారు మాత్రం కృతకృత్యులైనారు. హిందుపూర్ లో పెట్టదలచిన factory కి share capital రాకపోవడంచేత ఆ ప్రయత్నం మానుకోబడింది. పాలకొల్లు Society వారు ఇంకా గట్టిగా ప్రయత్నం చేస్తున్నారు. ఆ ప్రయత్నంలో ఉండటంవల్లే అద్దేపల్లి వారు అసెంబ్లీకి రావడం కూడా మానుకొంటున్నారు. ఇంకొకటి తెలంగాణా ప్రాంతంలో Nizambad Sugar Factory లాంటిది పెట్టాలని Co-operative Society వారు ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటివరకు మాకు వచ్చిన list ను బట్టి రూ. 4½ లక్షలు మాత్రం వారు వసూలు చేయగలిగారు. ఇంకా చేయవలసింది చాలా ఉంది. పాలకొల్లు Sugar Factory వారు యింకా Share Capital వసూలు చేయాలి. మూడు Societies మాత్రం అనుకొన్న ప్రకారం డబ్బు వసూలు చేశాయి. ఈ సొమ్ము వసూలైన తరువాత కేంద్ర ప్రభుత్వానికి తమ వాటా డబ్బు ఇవ్వమని మన ప్రభుత్వం వ్రాసింది.

ఆ విషయంలో, State Trading Corporation ద్వారా, మనకు కావలసిన machinery సరఫరా చేయడానికి ప్రయత్నించవలసిందని, కేంద్ర ప్రభుత్వాన్ని మన రాష్ట్రప్రభుత్వము కోరింది. డబ్బు కొరకు, machinery కొరకు ఎన్నో పర్యాయములు వారికి వ్రాశాము. అక్కడ ఉన్న అధికారులను, అనధికారులను మేము కలుసుకోవడం జరిగినది. మరికొంత కాలము పోనియ్యండి, డబ్బు వసూలు అయిన తరువాత చూద్దాము, ఇప్పుడు, ఈ Stage లో అనవసరమని వ్రాతల

మూలకంగా సమాధానాలు వచ్చాయి. ఈ విధంగా వ్రాసి వారి సంపూర్ణ సహకారం మనకులభిస్తుంది అన్న ఆశకల్పించారు. ఆ ప్రయత్నముతోనే మేము, ఇప్పుడు డబ్బు వసూలు చేసిన తరువాత వారికి వ్రాస్తే, Foreign exchange position వల్ల, మిగిలిన import మొదలైన ఇబ్బందులవల్ల, ఇప్పుడు వెంటనే ఈ కార్యక్రమాన్ని పూనుకోవడం కోసం సాహసంగా ఏమీ చెప్పలేక పోతున్నాము, కొంత కాలము వరకు ఈ ప్రయత్నము నిలిచే పోతుందేమో'' అన్న సందేహాలను కేంద్ర ప్రభుత్వమువారు వెలిబుచ్చారు. సహాయము చేస్తామని, డబ్బు ఇస్తామని, ముందు హామి ఇచ్చి, తీరా, మేము చిన్న చిన్న రైతుల వద్ద నుంచి share capital ఎన్నో లక్షల రూపాయలు వసూలు చేసిన తరువాత ఈ విధంగా అడ్డంకులు చెప్పడం చాల విచారకరమైన విషయం. కాబట్టే మన ఆర్థిక మంత్రిగారు ......

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ (చిన్న కాండూరు):- అధ్యక్షా! డబ్బు వసూలు కాకున్నా, 15 Factories Bombay కు మాత్రం allot చేశారు. ఇది నిజమేనా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:- ఆ information నా దగ్గర లేదు. కాని మాట మాత్రం అన్నారు. ''మీ మూడు sugar factories మాత్రమే గాక ఈలాంటి factories ను ఇతర రాష్ట్రాలలో కూడ పెట్టమని ఒత్తిడి చేస్తున్నారు. కాబట్టి ఇన్ని factories కు కావలసిన ధనాన్ని ఇవ్వలేక పోతున్నాము" అని అన్నారు.

కళా వెంకటరావుగారు ఆర్థిక మంత్రిగా ఉన్న రోజులలో, నేను, వారు, ఢిల్లీకి వెళ్లినప్పుడు ఆనాడు ఉన్న ఆర్థిక మంత్రి, కృష్ణమాచారి గారిని కలుసుకొని, "ఇంత కార్యక్రమము జరిగిన తరువాత ఇప్పుడు నిలిపివేస్తే, వేలాదిమంది రైతులు నిరాశ జెందడమేగాక, ఇలాంటి ప్రయత్నములు ఇక ముందు ఫలించకుండా ప్రభుత్వము తలపెట్టిన సహకార సంస్థలపై విశ్వాసము కూడ పోతుంది" అనే విషయాన్ని వారికి గట్టిగా చెప్పాము.

అంత డబ్బు వారు మనకు ఇవ్వకపోయినా, రాష్ట్ర ప్రభుత్వమే ఈ భారాన్ని మొయ్యడానికి సిద్ధంగా ఉన్నది. అందులో అటువంటి సందేహంగాని, భయంగాని ఉండనక్కరలేదు. కాని, మనకు కావలసిన machinery ని తెప్పించుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, మీకందరికి తెలిసిన విషయమే. డబ్బు కావలసివస్తే మనము, ఏదో ఒక విధంగా సరిదిద్దుకోవడమో, అప్పు చేయడమో చెయ్యవచ్చు. గాని machinery విషయంలో మాత్రము వారి సంపూర్ణ సహకారం అత్యవసరము. ఎన్నోవిధాల వ్రాస్తున్నాము, మాట్లాడు తున్నాము, వత్తిడి చేస్తున్నాము, కాని వారు కడపటివరకూ పాత ధోరణినే వెలిబుచ్చుతూ, "మీ మూడు ఫ్యాక్టరీలేకాక, ఇతర రాష్ట్రాలలో కూడ ఇటువంటివి నెలకొల్పాలని ఒత్తిడి వస్తున్నదని చెబుతున్నారు. అంతేగాక "భారతదేశం మొత్తంపైన

ఇలాంటి factoryలు మూడు, నాల్గింటికి మాత్రమే యంత్రసామగ్రి import చేసు కోవడానికి అవకాశం కల్పిస్తున్నామని, అందులో ఆంధ్ర రాష్ట్రానికి వస్తే, గిస్తే ఒక factory కి మాత్రమే యంత్రసామగ్రి వస్తుంది" అని చల్లటి కబురు ఒకటి వదిలేరు.ఒకటి రెండు ఏళ్లుగా డబ్బు వసూలై సిద్ధంగా ఉన్నప్పుడు, కనీసం ఈ మూడు factory లకైనా అవకాశం ఇయ్యాలని, లేకపోతే రాష్ట్రానికి చాల లోటుగా ఉంటుందనే విషయాన్ని కూడా వారికి తెలియజేస్తున్నాము. ఈ ప్రయత్నము ఫలిస్తుందని ఆశిస్తున్నాము. ప్రయత్నము మాత్రము వదులుకోమని మనవి చేస్తున్నాను.

BUSINESS OF THE HOUSE.

మిస్టర్ స్పీకర్ : I made a mistake. I am very sorry. ఇందాక, శ్రీ రాజేశ్వరరావుగారు అడిగినప్పుడు, ఆఖరున మళ్ళీ వారి ప్రశ్నను తీసుకోవడంలేదని అన్నాను. అది తప్పు. Rule లోనే ఉన్నది.

"57. Questions of absent members. -- When all the questions for which an oral answer is desired have been called, the Speaker may, if time permits, call again any questions which has not been asked by reason of the absence of the member in whose name it stands, and may also permit a member to ask a question standing in the name of another member, if so authorized by him"

Time ఉంటే, allow చేయవచ్చునని ఉన్నది. కాబట్టి ఈ వేళ, ఈ ప్రశ్నను టైము లేదనే ground మీద తీసివెయ్యలేదు; గనుక రేపటి పట్టికలో వేస్తున్నాను. అందుకు రాజేశ్వరరావుగారు, రేపు సిద్ధంగా ఉండాలని చెబుతున్నాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అధ్యక్షా ! ప్రశ్న అయిపోయిన తరువాత వాళ్ళు 2, 3 నిమిషాలు late గా వచ్చారో, లేక 20 నిమిషాలు "లేటు"గా వచ్చారో నిర్ణయించడం చాల కష్టంగా ఉంటుంది. ఈ విధంగా మీరు, ఈవేళటి ప్రశ్నలు రేపు allow చేస్తే, రేపటివి ఎల్లుండికి పడిపోతవి. కావున ఏదైనా important ప్రశ్న అయితే, ఆలాంటి అవకాశం ఇయ్యండి. నాకు ఎట్టి ఆక్షేపణ ఉండదు. లేకపోతే, ఈ రోజు ప్రశ్నకు మళ్ళీ రేపు సమాధానము తెచ్చుకోవలసిన ఇబ్బంది వస్తుంది. కాబట్టి, మేము ఇతర మంత్రులకు ఏ విధంగా అధికారమిస్తున్నామో, అదేవిధంగా శాసన సభ్యులుకూడ ఇంకెవరికైనా అధికారం ఇచ్చి, వారిద్వారా ఆ ప్రశ్నను అడిగిస్తే బాగుంటుంది. ప్రస్తుతము ఎవరు అడిగినా అడగనిస్తున్నాము. ఈ అవకాశం ఉన్నప్పుడు, రేపటికి వాయిదా వెయ్యడం భావ్యంగా ఉండదు.

మిస్టర్ స్పీకర్ : నేను పొరపాటు చేశాను గనుక, దీనిని ప్రత్యేకంగా రేప

టికి allow చేస్తున్నాను. అంతేగాని, "time లో నేను రాలేక పోయాను, రేప టికి వాయిదా వెయ్యండి" అని అంటే నేను ఒప్పుకోను.

Now we proceed to the next subjcet.

BUDGET - DEMANDS FOR GRANTS

DEMAND NO. X.—*Heads of State, Ministers and Headquarters staff—Rs. 1,14,16,100.*

DEMAND NO. XI.—*State Legislature—Rs. 38,72,700.*

శ్రీ పి. గున్నయ్య (పాతపట్నం-రిజర్వుడు):—అధ్యక్షా ! ఈ Demand ను నేను, హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పడి 1½ సంవత్సరములు అయినది. ఈ 1½ సంవత్సరంలోగా, ఈ ప్రభుత్వము వారు ప్రజలకు ఎంతో కృషి చేశారని చెప్పక తప్పదు. సంజీవరెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు గొప్ప ఘనమైన కార్యాలు రెండు చేసినందుకు, వారిని తమ ద్వారా అభినందిస్తున్నాను.

ఒకటి ఏమనగా ధనవంతులను లక్ష్యపెట్టకుండా ప్రభుత్వమువారు భూసంస్కరణలను త్వరలోనే అమలు పరచడానికి ప్రయత్నిస్తున్నారు.

ఇక రెండవది-ఎవరు ఎన్ని చెప్పినప్పటికిని, Bus లను జాతీయము చెయ్యుట కొరకు పూనుకొన్నందుకు నా హృదయపూర్వకంగా ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఈ సందర్భంలో రాష్ట్రం అంతటా ప్రజలందరూ, ప్రభుత్వానికి వారి సంతోషాన్ని వెలిబుచ్చారు. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వము ఏ మాత్రము అశ్రద్ధ చెయ్యక, సాధ్యమైనంత త్వరలోనే రాష్ట్రమంతటా Bus లను జాతీయము చేయడంలో ముందంజ వెయ్యాలని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తాను.

ఇంతవరకు ప్రతిపక్షసభ్యులు, కాంగ్రెసు సభ్యులు తెలంగాణా విషయంలో చాలా అంశాలు చర్చించారు. నేను రాష్ట్ర స్థాయిలోని మనిషిని కాకపోయినా జిల్లా స్థాయిలోని మనిషినే అయినప్పటికినీ ఇక్కడ సెక్రటేరియట్ ఆఫీసులోనూ, అక్కడ జిల్లా ఆఫీసులలోనూ ఎక్కడ చూద్దామన్నా "ఆంధ్రులకే అన్యాయం జరుగుతున్నది" అని ఆఫీసర్లంతా చెప్పడం అనేకమందిద్వారా విన్నాను. అదే విధముగా ఇప్పుడుకూడా ఎప్పుడూ తెలంగాణాకే అన్యాయం జరుగుతున్నదని కాంగ్రెసు సభ్యులూ, ప్రతిపక్ష సభ్యులూ చెబుతున్నారు. ఇది అన్యాయం అని ఎలా నిరూపించుకోవడం ? పదకొండు జిల్లాలలోనివారము సుమారు రెండుకోట్ల 10 లక్షల మందిమి వచ్చి ఒక కోటి జనంలో కలసిపోయినాము. మనం కర్నూలులో వుండేటప్పుడు easy గా ఏ పని కావలసినా జిల్లా స్థాయిలోనూ గ్రామ స్థాయిలోనూ చేసుకునేవాళ్లం. పదకొండు జిల్లాలలో ప్రకాశం పంతులు గారు మంచి గవర్నమెంటు ఏర్పరచి అనేక పనులు చేశారు. కర్నూలులో వుండగా పూజ్యులైన సంజీవరెడ్డిగారికి — శ్రీకాకుళం ఎక్కడ !

పాతపట్నం ఎక్కడ !—772 మైళ్ల దూరంలోఒక ఉత్తరం వ్రాస్తే అక్కడ పనులు జరుగుతూ వుండేవి. ఇప్పుడు వుండే పెద్ద రాష్ట్రంలో ఒక మంత్రి గారికి కాగితం యిచ్చిన 3 మాసాలకుగాని తేలదు. ఛీఫ్ సెక్రటరీ గారికి కాగితం యిస్తే అరు మాసాలకు తేలుతుంది. అయినప్పటికీ ఎంతోమంది పూజ్యుల కృషి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ వచ్చింది. కాబట్టి మేమంతా సంతోషించి తెలంగాణాకు ఎక్కువ ప్రిఫరెన్సు యివ్వమని సోదరులైన ఆంధ్ర శాసన సభ్యులు చెబుతున్నారు. నేను కూడా నా హృదయ పూర్వకంగా చెబుతున్నాను. ఇంకా తెలంగాణాకు అన్యాయం జరుగుతున్న దంటున్నారు. ఇదేమిటి! మహాత్మా గాంధీ గారనుకున్న ఆశయాలను నెరవేర్చడానికి నిర్దేశించబడిన ప్లానింగు శాఖను తెలంగాణా మంత్రిగారి కిచ్చారు. అలాగే పోలీసుశాఖ. మూడు కోట్ల జనం పోలీసులకు లొంగిపోవాలి! అలాంటి పోలీసు పోర్టుఫోలియోను తెలంగాణా మంత్రిగారి కిచ్చేశారు. ఇరిగేషనుశాఖ కర్నూలులో శ్రీ సంజీవరెడ్డిగారి చేతులలో వుండగా శ్రీకాకుళం వారికి రాయలసీమ వారికి కొంచెం అన్నంపెట్టే శక్తి వారికి ఉండేది. ఎక్కడయినా ఒక చిన్న ప్రాజెక్టు కావాలంటే గబాలున వారు చేసే వారు. చెఱువు మరమ్మత్తంటే చేసేవారు, అలాంటిది తెలంగాణా వారైన శ్రీ నరసింగరావుగారి కిచ్చేశారు. మాకు యేముంది చెప్పండి. శ్రీ సంజీవరెడ్డిగారి చేతులలో రోడ్లశాఖ వుండేటప్పుడు తక్షణమే రోడ్డు బాగుచేసుకొనే వాళ్లం. అది కూడా తెలంగాణా మంత్రిగారికే ఇచ్చేశాము. రోడ్లు చూసినా వారివే, చెఱువులు చూసినా వారివే. అలాంటివి కూడా మేము సహిస్తున్నాము. మళ్ళీ 10 సంవత్సరాల వరకూ తెలంగాణా ఆంధ్ర అనే పద్ధతిపైన తెలంగాణాలో వసూలైన డబ్బు తెలంగాణాకే ఖర్చు పెట్టాలి, ఆంధ్రలో వచ్చిన డబ్బు ఆంధ్రకే ఖర్చుపెట్టాలి. అలాంటప్పుడు తెలంగాణావారు తెలంగాణాకు అన్యాయము జరిగింది, అనడం విచారకరమైన విషయము. వారెంత పన్ను వసూలు చేసుకుంటే అంత ఖర్చు పెడతారు. వరంగల్లులో పెద్ద కాలేజీ పెడితే పెట్టనీ, హైదరాబాదులో ఇంకో పెద్ద భవనం కట్టుకుంటే కట్టుకోనీ, మాకేమి కావాలి. 10 ఏండ్ల వరకూ వారెంత పన్ను తెచ్చుకుంటే అంత ఖర్చుపెడతారు. ఆంధ్రలో మేము ఎంత డబ్బు తెచ్చుకుంటే అంత ఖర్చు పెడతారు. కాని ఆ డబ్బు యిందులో, యీ డబ్బు అందులో కలపడానికి ఆఫీసర్లు ఎప్పుడూ అన్యాయం చేయరు. ఎప్పటినుంచో ప్రజలంతా కోరిన ఆంధ్ర ప్రదేశము వచ్చింది తెలంగాణాకు అన్యాయము జరిగిందని ఏ సభ్యులయినా చెప్పడం మంచిదికాదని నా అభిప్రాయం. నేను చూసినంతవరకూ శ్రీ జె. వి నరసింగరావుగారు—నిజముగా చెప్పకూడదు కాని-అనంతపురంలోకూడా హైదరాబాదులో వుండే తెలంగాణా ఆఫీసరును వేశారని భోగట్టా విన్నాను. అదేవిధముగా నెల్లూరులో ఇరిగేషను శాఖలో ఒక సూపరింటెండెంటును వేశారు.

పాతపట్నం తాలూకాలో హైదరాబాదునుండి ఒక సబ్ కలెక్టరును వేశారు. అదే విధముగా బెజవాడలో వేశారు. జిల్లాకలెక్టర్లే కాదు, ఏ పోస్టులు ఖాళీ వచ్చినప్పుటికీ తెలంగాణావాళ్ళకే యిచ్చేస్తే ఆంధ్రులు ఏ పని చేసుకోవాలో తమరే ఆలోచించండి. నిన్ననే విజయనగరంలో నేను దిగాను. అక్కడ ఒక డాక్టరుగారు, "అయ్యా! నేను పది సంవత్సరాల సీనియరు ఉద్యోగిని, నన్ను విడచి ఎక్కడనో తెలంగాణా డాక్టరుకు D. M. O. ప్రమోషను యిస్తున్నారు. దీనిలో ఎంత న్యాయం వుందో చెప్పండి" అన్నారు. ఇటువంటి గొడవలు పెట్టుకోకుండా ఆంధ్ర తెలంగాణాలు తల్లీ పిల్లలవలె కలిసివుండటానికి ప్రయత్నం చేయాలని వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను. ఈ డిమాండులో మంత్రుల జీతాలు, ఆఫీసర్సు వగైరాల జీతాలు వున్నవి. Headquarters లో వున్న ఆఫీసర్లు వేయి రూపాయలు, మూడువేల రూపాయలు జీతం తిననీయండి కాని ప్రజలపని కాస్త చేసేటట్లు చేయాలని నా ప్రార్థన. ఒక శాసనసభ్యుడు ఒక కాగితం వ్రాస్తే దానిని ఆఫీసరు దిగువకు పంపించి 15 రోజులలో కాకపోతే ఒక నెలరోజులకైనా సమాధానం వచ్చేటట్లుగా చేస్తారని ఆశిస్తున్నాను. అదిగాక, ఏదయినా భోగట్టా చెప్పాలంటే–"అది చెప్పకూడదు. అది సీక్రెట్" అంటున్నారు. అది నిజమే. కాని ఇక్కడ యం. ఎల్. ఏ. లు ఏమి మాట్లాడుతున్నారో, శ్రీకాకుళం జిల్లా రెవిన్యూ ఇనస్పెక్టర్ల నోట్లో ఎలా పడుతుందో! ఆ రివిన్యూ ఇన్‌స్పెక్టర్లు గ్రామాలలో ప్రజలతో "అయ్యా ఈ పన్నులు మీ యం. ఎల్. ఏ. వేశారు. ఇదంతా ఆయనే చేశారు" అని చెబుతున్నారు. కమ్యూనిస్టుల మీద సోషలిస్టు మీద చెప్పరు. కాంగ్రెసు వాళ్ళమీదే చెబుతున్నారు. "మీ కాంగ్రెసువాళ్ళే యీ పన్ను లన్నీ వేస్తున్నారు. మీ కాంగ్రెసువాళ్ళే ఇదంతా చేస్తున్నారు" అని చెప్పడం చాలా విచారకరమైనది. కాబట్టి పూజ్యులు శ్రీ సంజీవరెడ్డిగారు మేమిక్కడ చేసిన ప్రసంగాలను, ఆమోదించిన బిల్లులను రహస్యంగా వుంచి తమ డ్యూటీ తాము చేయవలసినదిగా ఆఫీసర్లందరికీ తగు ఉత్తరువుల నియ్యవలెనని కోరుతున్నాను. ప్రజలు ఏమి అనుకుంటారు ? పోనీ, ఒక మాటు elect అయినవాడు యింకో మాటు elect కాకూడదని చెబితే వారి యిష్టంవచ్చినట్లు వారిని ప్రచారం చేసుకోనివ్వండి. మేము చేసిన బిల్లులను, వేసిన పన్నులను గ్రామాలలో రహస్యంగా ఉంచాలని ప్రార్థిస్తున్నాను. ప్రభుత్వంవారు రైతులకు బ్రహ్మాండమైన సదుపాయాలు చేస్తున్నారు. ఆ సదుపాయాలు రైతులకు సద్వినియోగం కావడంలేదు. ఎడ్ల బండీ లోన్సు 500 రూపాయలు మొదలుకొని వేయి రూపాయల వరకూ యిస్తున్నారు. అది వ్యవసాయ శాఖలోని మేస్త్రీల ద్వారా యిస్తే కొంత అవినీతి కడుతుంది. ఆ పని రిటైర్డు తహసీల్దారుల చేతులలో

పెడితే రైతులకు వేయి రూపాయలు ముట్టవలసినచోట 500 రూపాయలే ముడుతుంది. కాబట్టి ఆ విధముగా చేయకుండా వ్యవసాయ శాఖద్వారా యివ్వడానికి ప్రభుత్వం ఆలోచించాలి. వ్యవసాయ శాఖవారు ప్రతి పొలములోకి వెళుతున్నారు. రైతులను కలుసుకుంటున్నారు. కనుక తక్కావ లోన్సు, ఎరువుల పంపకం వారికే యిప్పిస్తారని ఆశిస్తున్నాను. మైనరు ఇరిగేషనులో ప్రభుత్వం కొన్నికోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నది. రామపాదసాగర్ వంటి పెద్ద ప్రాజెక్టులు కట్టనీయండి, అభ్యంతరంలేదు. పదేళ్లనాటికి అమలులోకి వస్తుంది. కాని చిన్నచిన్న వాగులపై ప్రాజెక్టులు, చెఱువుల మరమ్మత్తులు 2 లక్షల, 10 లక్షల రూపాయలతో పూర్తయ్యే పనులు త్వరలోనే చేయించాలి. పాతపట్నం తాలూకాలో బత్తిలిగెడ్డ, గొట్టిపల్లిగెడ్డ, జంఝావటి, గుమ్మిడిగెడ్డ మొదలైన వాటిపై పనులకు 20 లక్షల రూపాయలవుతుంది. అలాంటప్పుడు ప్రభుత్వంవారు స్వయముగా దానిని పరిశీలించి ఆ పనులు అక్కడ చేయిస్తారని ఆశిస్తున్నాను. మంత్రులు, అధికారులు, **M. L. A.** లు చెప్పినది విని ప్రజలకు కావలసిన పనినిచేసి శ్రీ సంజీవరెడ్డి ప్రభుత్వంను 1962 వ సం॥రం॥ వరకు వుండేటట్లు చేయగలరని ఆశిస్తూ వినయపూర్వకముగా మీ ద్వారా ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి (బద్వేల్) :-అధ్యక్షా, నిన్న ముఖ్య మంత్రిగారు డిమాండును ప్రవేశపెడుతూ సుమారు గంటన్నరసేపు ఉపన్యాసము చేశారు. ఈ demand కు సంబంధించి గవర్నరు విషయములో అయితేనేమి, శాసనసభ్యుల విషయములో అయితేనేమి, అధికారుల విషయములో అయితేనేమి మార్పులు రావలసిన అవసరము ఎంతైనావుంది. ఈ విషయాలలో కొత్తకొత్త పోకడలు గాని, ఆలోచనలుగాని మనముందర వుంచుతారేమోనవి అనుకొంటిమి. గంటన్నర సేపు మాట్లాడినా కూడా వారు ఆ విషయం చెప్పలేదు. కాక పోతే వారు 'కాంగ్రెసు పార్టీలోవున్న వ్యవహారాలు, డిప్యూటీ చీఫ్ మినిష్టర్ వ్యవహారాలు, మొదలైన వాటిని గురించి ఎక్కువగా చెప్పారు. ఈ వ్యవహారాలన్నీ శాసనసభలో వాళ్ల సభ్యులకు సంబంధించినంతవరకు ఉత్సాహముగాను, కుతూహలముగాను వుండవచ్చు. కాని శాసన సభలోని ఇతర సభ్యులనుగాని, ప్రజలనుగాని అది యే విధముగా ఉపయోగ మవుతవి అనే విషయము వారు ఆలోచించారా? అని అడుగుతున్నాను. కాంగ్రెసు వ్యవహారలను గురించి చాలసేపు మాట్లాడినారు. కాంగ్రెసు వ్యవహారాలలో మాకు ఎలాంటి సంబంధముంధి. అవసరమైన విషయాలు చెపితే సంతోషించే వాళ్ళము. వారికి ఒక విషయము మనవి చేసుకోవలసి వున్నది. ఇక్కడ ఉపన్యాసములు చేసిన సభ్యులు చాల అర్థ రహితముగా ఉపన్యసించిరని చెప్పిరి. కాని స్థూలముగా ఆలో

15th March, 1958]

చన చేసి చూస్తే వారు చేసిన ఉపన్యాసానికి సభ్యులు చేసిన ఉపన్యాసానికి అట్టే తేడా లేదని నా అభిప్రాయము. అందులో ప్రత్యేకించి ఒక విషయము చెప్పారు. "మంత్రులు పర్యటన చేయకుండానే బత్తాలు draw చేస్తున్నారని ఒక సభ్యుడు ఉపన్యాసము చేసినారు" అని చెప్పారు. అతడు ఎవరా అని విచారిస్తే మా పార్టీ సభ్యుడయిన శ్రీ జి. రాములు గారేనని తెలిసింది. నేను వారిని అడిగాను. వారు తమ ఉపన్యాసములో చెప్పినదది కాదన్నారు. "మంత్రులు పర్యటన చేస్తున్నారు. గ్రామాలకు పోకుండానే బత్తాలు తీసుకొంటున్నారు" అని వారు చెప్పలేదు. "మంత్రులు పర్యటనలు చేస్తూ బత్తాలు పెద్ద పెద్దగా తీసుకొంటున్నారు" అని చెప్పారట. రోడ్లు లేని గ్రామాలు చాల వున్నవి. అటువంటి గ్రామాలకు పోవడము లేదని చెప్పారు. నిన్న ముఖ్యమంత్రిగారు విని వున్నారు.

ఒక గౌరవ సభ్యుడు : అట్లానే చెప్పారు వారు.

Sri N. Sanjeeva Reddy : We should accept his explanation and be done with it. వారు చెప్పారు కాబట్టి నేను సంపూర్ణముగా అంగీకరించాను. చాల సంతోషము.

శ్రీ బి. రత్నసభాపతి : మా పార్టీ సభ్యులు ఏదైనా చెప్పారంటే విచారించడం మా బాధ్యత. Programmes వేసుకొని అక్కడకు పోకుండా బత్తాలు మంత్రులు తీసుకొంటున్నారని వారు చెప్పలేదు. అది prove చేసి సవరించుకోవలసిన బాధ్యత మామీద వుంది. వారు చెప్పింది అది కాదు. అతని భాషలో కొంత తేడావుండి వుండవచ్చు.

తరువాత రెండు పత్రికల గురించి ముఖ్య మంత్రిగారు చెప్పారు. ఒక పత్రికతో మాకు సంబంధము లేదు. రెండవ పత్రిక పేరు "నవశక్తి". అది మాపార్టీ పేపరు.

మిస్టర్ స్పీకర్ : ఆ పత్రిక నన్ను తిట్టినపుడు నరసింగరావుగారిని పిలిచి ఈ పత్రిక మీదేనా అని అడిగాను. మాది కాదని చెప్పారు.

శ్రీ బి. రత్నసభాపతి : ఆ రోజు ఆ పత్రిక మా పార్టీది కాదు. ఆ రోజున లోహియా పార్టీది అన్నారు. కాని Socialist Party పత్రిక అనలేదు.

మిస్టర్ స్పీకర్ : నన్ను తెగ తిట్టింది. Prosecute చేయిద్దామనిపించింది. కాని ఇంత నీచమైన, చిన్నదైన పత్రికను prosecute చేయడం ఎందుకని ఊరుకొన్నాను. అందువల్ల నరసింగరావుగారిని అడిగాను. వారు ఇది మా పార్టీ పత్రిక కాదని చెప్పారు. నేను వూరుకొన్నాను.

శ్రీ బి. రత్నసభాపతి : ఆ రోజున మిమ్ములను గురించి ప్రచురించిందో లేదో నాకు తెలియదు. ప్రచురించిన రోజుకు మాత్రము మా పార్టీ పత్రిక కాదు. తరువాత మా పార్టీ పత్రికగా చేశాము. దానిని గురించి apology మిమ్ములను కోరటములేదు. ఈ పత్రికా సంపాదకులు మన అసెంబ్లీ సభ్యులైన శ్రీ పద్మనాభ రాజుగారే. వారిపై చేసిన allegations కు వారు సమాధానము చెప్పారు. నిన్న ముఖ్యమంత్రిగారు చేసిన ఉపన్యాసమంతా దానిలో ప్రచురిస్తారు. దానికి కావలసిన సమాధాన మీయబడుతుంది అని చెప్పవలసిన అవసరము లేదు. ఒక విషయం మాత్రం చెప్పదలచుకొన్నాను. "అంతా కుళ్ళు, బురద" అని చెప్పారు. "దానిమీద రాళ్ళు వేస్తే మీద పడుతుంది" అని చెప్పారు. అటువంటి బురదే ఈ ప్రభుత్వములో వుంది. అది చూపించి బాగుచేయించమనే మేము అడుగుతున్నది. కాని అది అంతా బురద అనుకొంటే వారు చేసేది అంతా బురదేనని చెబుతున్నాను. దానికి సమాధానము చెప్పక కేవలం హేళనగా మాట్లాడినంతమాత్రాన ప్రభుత్వాని కేమీ లాభము కలుగదు. మాకొక సవాలు చేశారు. "ఈ వార్తలకు మేము భయపడము" అని చెప్పారు. భయపడమని ఎవరు చెప్పినారు. "భయపడము" అని చెప్పడములోనే వారి weakness వుంది. "ఇదివరకు నరసింగరావు గారు prosecution చేయాలని అనుకొన్నారు. నేను వద్దని అన్నాను" అని ముఖ్యమంత్రి చెపుతున్నారు. ఒకవిషయం జ్ఞాపకంచేస్తున్నాను. Departmentలో Engineers మొదలైన పెద్దలు వున్నారు. వారిపైన సహేతుకముగా allegations చేశారు. కారణాలు చూపించారు. ఫైళ్ళ numbers కూడ quote చేశారు. వాటిపైన ఏదైన action ఇంతవరకు తీసుకొన్నారా ? ఈ aspect చూడండి. "మాకు అధికారము వుంది; మేము prosecute చేయగలము, కాని చేయలేదు" అన్నంత మాత్రాన వారి విద్యుక్త ధర్మము నెరవేరడంలేదు. కాని files యొక్క numbers తెలిపి "ఇక్కడ Corruption జరిగింది" అని చూపించాము. "ఇక్కడ ద్రోహం, అక్రమము జరిగింది" అని చూపించాము. "ఏమి చేస్తున్నారు" అని ఆపత్రిక వారు సవాలు చేసినారు. ప్రభుత్వంనుంచి దానికి సమాధానములేదు. పోతే, ఆ శాఖ Chief Engineer గారు, మంత్రి శ్రీ నరసింగ రావు గారు, ఇద్దరు నోటీసులు యిచ్చారు. "మీ పత్రికలో ప్రచురించిన వ్యవహారాలన్నింటికి నోటీసు యిస్తున్నాము. తాము ఈ లోపుగా 15 వేల రూ. లో లేక 18 వేల రూ. లో నష్టపరిహారము కట్టుకొని apology చేసుకొంటే సరేసరి లేకపోతే కోర్టుకు ఈడుస్తాము" అన్నారు. ఆ రోజునే "మేము ప్రచురించిన ప్రతి విషయమును ఋజువు చేయడానికి సిద్ధంగా వున్నాము. మీకు సాహసము, ధైర్యము వుంటే కోర్టుకు పోయి కోర్టులో దావా వేయండి. ప్రతి విషయము ఋజువు చేయడానికి మేము సిద్ధముగా వున్నాము" అని నవశక్తి సమాధానం

యిచ్చింది. వారు కోర్టుకు పోగలిగారా? యీ ప్రభుత్వానికి ధైర్యములేదు. శ్రీ సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న యీ ప్రభుత్వం జనవరి 28 వ తేదీన ఒక ప్రెస్ నోటీసు ఇచ్చింది. "నవశక్తి పత్రిక కొన్ని వార్తలు ప్రకటించింది. అవి నిజముకాదు. గవర్నమెంటు దానిని ప్రాసిక్యూట్ చేయటానికి నిర్ణయమైంది" అని చెప్పారు. జనవరి 28 నుంచి యీనాటి వరకూ ఏమి చేయలేదు. ఫిబ్రవరి నెల నడిచింది, మార్చి నెల జరుగుతున్నది. యీ నెల 28 వ తారీఖు ఎంతో దూరము లేదు. ఐతే ఇంతవరకు ఆ ప్రాసిక్యూషన్ ఎందువల్ల జరుపలేదు అని సంజీవరెడ్డిగారిని అడుగుతున్నాను; శ్రీ నరసింగరావు గారిని అడుగుతున్నాను. వారి ఆత్మమీద, గుండెమీద చెయ్యివేసుకుని చెప్పమని అడుగుతున్నాను. నవశక్తి మా పార్టీ పత్రిక. సంజీవరెడ్డిగారిపైనగాని, నరసింగ రావుగారి పైన కాని, ఏ ఆఫీసరుపైన కాని ప్రచురించినది అంతా కూడా మా బాధ్యతతో జరిగినదే. అందులోని ప్రతి అక్షరము ఋజువు చేయటానికి సిద్ధముగా ఉన్నాము. ఋజువు చేయలేకపోతే ఏ శిక్షనైనా అనుభవించడానికి సిద్ధంగా ఉన్నామని నవశక్తి ప్రచురించినది. అధికార రీత్యా నేను కూడా చెబుతున్నాను. బురద మీద రాళ్లు రువ్వితే మీద పడుతుందని హేళన చేసినంత మాత్రాన యీ ప్రభుత్వానికి వచ్చిన ప్రతిష్టా, కీర్తి ఏమో నాకు అర్థం కావడంలేదు. నవశక్తి ప్రచురించిన వార్తలలోని నిజానిజాలు పరిశీలన చేయించండి. ప్రభుత్వము అటువంటి పనులు చేయకపోతే భయపడవలసిన పనిలేదు. ఒకవేళ ఆ విధంగా జరిగినట్లయితే వాటిని సరిదిద్దుకోడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్నదా అని అడుగుతున్నాను నవశక్తి సవాల్ చేసినట్లు యీ విషయాలన్నిటిని ఒక ట్రిబ్యునల్ ముందుంచి ఎంక్వైరీ చేయించగలరా అని అడుగుతున్నాను. నవశక్తి ఎన్నో విషయాల గురించి ప్రచురించింది. ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు గురించి వ్రాసింది పి. డబ్ల్యు. డి. డిపార్టుమెంటును గురించి వ్రాసింది. కొందరు ఆఫీసర్సు గురించి కూడా వ్రాసింది. ఆ పత్రికవారు ఇప్పటికీ కూడా తాము ఆ వార్తలు ప్రచురించ కూడదని కాని, ప్రచురించినది పొరపాటని, నిరాధారములని చెప్పడానికి సిద్ధంగాలేరు. వారు ఆరోపించిన ప్రతి విషయం ఋజువు చేసుకోడానికి సిద్ధంగా ఉన్నారు. యీ విషయమై చీఫ్‌మినిస్టరు గారికి సవాలు చేస్తున్నాను. నవశక్తి చేసిన ఆరోపణలకు సంబంధించిన ఫైల్సు తీసుకురండి. అన్నీ విచారించి ఇద్దాము, కోర్టుకు తీసుకుని వెళ్లినా సిద్ధంగా ఉన్నాము. లేదా ఒక జడ్జిని నియమించి ఇవన్నీ విచారణ చేయించి, నవశక్తి చేసిన ఆరోపణలు నిజమా, అబద్ధమా నిర్ధారణ చేయించండి. అందులో నవశక్తి చేసిన ఆరోపణలు ఋజువు కాకపోయి నట్లయితే ఆ పత్రిక కాని, సోషలిస్టు పార్టీకాని ఏ పనిష్‌మెంటుకైనా సిద్ధంగా ఉన్నదని నేను సవాల్ చేస్తున్నాను. వారు ఇపుడు ఇక్కడ ఉంటే బాగుండేది. కాని వారు లేరు. బురదపై రాళ్లువేస్తే ముఖమున

పడుతుందన్నారు సంజీవరెడ్డిగారు, మా నవశక్తి కూడా అలాగే అభిప్రాయపడు తున్నది. యీ ప్రభుత్వములో ఉన్న కుళ్లు అంతా తెలుసు. రాళ్ళు వేస్తే ముఖాన చిందుతుందని కూడా వారికి తెలుసు, కాని వాళ్ల విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చడానికి యీ విధంగా వ్రాయవలసి వచ్చింది. పరిపాలనలో ఉన్న అక్రమాలను అన్యాయాలను, కుళ్ళును బయటపెట్టడానికి నవశక్తి ప్రయత్నించింది. ప్రజలకు యీ విధంగా సేవ చేయడమే వారిధ్యేయం. వాళ్ళు ఇకముందు కూడా యిలా చేయడానికి సిద్ధంగా ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ : ఏ తారీఖునుంచి నవశక్తిలో వ్రాసినవాటికి మీరు బాధ్యత తీసుకోడానికి సిద్ధంగా ఉన్నారు. స్పీకరుగా నాకు కొంత సంబంధం ఉన్నది కనుక అడుగుతున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి : తమకు ఆ సమాచారము అందచేస్తాను. ఆపత్రిక పుట్టిన నాటినుంచి వివరాలు తమకు అందచేస్తాను.

మిస్టర్ స్పీకర్ : పార్టీ పత్రికలపట్ల, బజారు పత్రికలపట్ల వేరువేరు దృక్పథాలు తీసుకోవలసి ఉంటుంది. అందువల్ల మీపార్టీ పత్రిక గురించి వీలైతే సమాచారమీయండి.

శ్రీ యం. సత్యనారాయణరాజు : ఏ తారీఖునుంచి శ్రీ కె. వి. యస్. పద్మనాభరాజు ఆ పత్రికకు ఎడిటరుగా ఉన్నారో ఆనాటినుంచి అది సోషలిస్టుపార్టీ పత్రిక అని తెలియచేస్తున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి : నవశక్తిలో ప్రచురించిన ప్రతి విషయమునకు మేము బాధ్యతవహిస్తాం. జనవరి 28 వ తారీఖున నవశక్తిపత్రికను ప్రాసిక్యూట్ చేస్తున్నట్లు నోటీసు జారీచేయడం జరిగింది. ప్రభుత్వాన్ని అభినందించే పత్రికలే, ప్రభుత్వ విధానం బాగిడే పత్రికలే ఆ వార్తలను ప్రచురించినాయి. జనవరి 28 వ తారీఖున నవశక్తిని ప్రాసిక్యూట్ చేయబోతున్నామని గవర్నమెంటు ప్రకటించి నప్పటికి ఆ విధంగా ఎందుకు చేయలేకపోయినారని ప్రభుత్వమును అడుగుతున్నాను. వారు చేయలేరు, నాకు తెలుసును. నవశక్తి చేసిన ఆరోపణలలోని శక్తి అది.

శ్రీ యన్. సంజీవరెడ్డి : ఇది తప్పు వారింకే విషయము చెప్పలేరు. కాబట్టి వారిని ఇంకా చెప్పనీయండి.

శ్రీ బి. రత్నసభాపతి : ముఖ్యమంత్రిగారు యీ డిమాండును ప్రవేశ పెడుతూ చెప్పినదికూడ యీ విషయమే. నేను చెప్పవలసినవి చాలా విషయాలున్నాయి. ఐతే ముఖ్యమంత్రిగారి ఉపన్యాసములో నవశక్తి విషయం తప్ప

మిగతావి హెచ్చుగా లేవు కనుక వారికి నేను సమాధానము యీయవలసి యున్నది.

ఇక గవర్నరుగారి పర్యటనలుగురించి మనవిచేస్తాను. మనకు స్వాతంత్ర్యం రాని కాలంలో గవర్నరు చాలా నిరంకుశంగా ఉండేవారు. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత ఆ పరిస్థితులలో కొంత మార్పు వచ్చింది. అసలు, రాష్ట్రాలకు గవర్నరు ఉండాలా లేదా' అనేవి ఆ యా పార్టీల సిద్ధాంతాలపై ఆధారపడి ఉంటుంది. గవర్నరు అనవసరమని మా పార్టీ సిద్ధాంతం. అయితే కాంగ్రెసుపార్టీ వారు గవర్నరు ఉండాలంటున్నారు. గవర్నరు అక్కరలేదని మా ఉద్దేశ్యం.

మిస్టర్ స్పీకర్ : రాష్ట్రాలకు గవర్నర్లు ఉండాలని కాన్‌స్టిట్యూషన్ ఆదేశి స్తున్నది.

శ్రీ బి. రత్నసభాపతి : అదికూడా కాంగ్రెసుపార్టీవారి నిర్ణయప్రకారమే జరుగుతున్నది. గవర్నర్లు రాష్ట్రమంతటా పర్యటనలుచేస్తున్నారు. గత సంవత్సరం గవర్నరు పర్యటనల నిమిత్తము 130 వేల రూపాయలు ఖర్చుపెట్టారు. యీ సంవత్సరం ఒక లక్ష రూపాయలు ఖర్చుపెట్టబోతున్నారు. కొత్తగా వచ్చిన గవ ర్నరుగారుకూడ అన్ని జిల్లాలు పర్యటించినారని అనుకుంటున్నాను. మా జిల్లాకు వచ్చినట్లు కచ్చితముగా తెలుసు. అక్కడ వారితో మాట్లాడినాను. జిల్లాలో ఉన్నటువంటి పరిస్థితులనుగురించి రాష్ట్రం మొత్తంమీద స్థితిగతులగురించి వారికి చెప్పాను. యీనాడు గవర్నర్లు ప్రజలను కలుసుకుంటున్నారు. కాని వారు చేయ గలిగినటువంటి పని ఏమి లేదు. పర్యటన చేసినంతమాత్రముచేత ప్రజలకు కలిగే మేలేమిటని అడిగాను. వారు నాకు చెప్పిన సమాధానం ఒకటే. "మీరు చెప్పిన దంతా బాగుంది. నాకు కూడా తెలుసు. నేను కేవలము కాన్‌స్టిట్యూషనల్ హెడ్డుగా ఉన్నాను. నేను చేయగలిగినది ఏమి ఉండదు" అని వారన్నారు. ఇటు వంటి పరిస్థితులలో ఇంత హెచ్చు మొత్తము ఖర్చుపెట్టి వారు పర్యటన చేయవల సిన అవసర మేమిటని అడుగుతున్నాను. యీ పర్యటనలలో జరుగుతున్న ముఖ్య కార్యకలాపాలను గురించి ఇక్కడ ఉన్న చాలమంది సభ్యులు తెలుసుకొని ఉంటారు. ఇప్పుడు ఒక కొత్త పద్ధతి తీసుకునివచ్చారు. గవర్నరు ఎక్కడ పర్యటన చేసినా ఆయనకు ఒక స్టేట్ డ్రైవ్ ఏర్పాటుచేస్తున్నారు. బంగళా నుంచి పబ్లిక్ మీటింగు జరిగే స్థలమువరకు ఉన్న రోడ్లమీద ప్రజలు నడవ టానికి వీలు లేకుండా చేస్తున్నారు. గవర్నమెంటు ఆఫీసర్లందరూ కారు లలో తిరగవలసివస్తున్నది. స్వాతంత్ర్యము వచ్చిన తరువాతకూడా ఎందుకు యీ భేషజం, గవర్నరు వచ్చినంత మాత్రాన ఉద్యోగులు వారి కార్యకలాపాలు మానుకొని గవర్నరు వెంటబడటం ఎందుకు? బ్రిటిషు సామ్రాజ్యవాదుల కాల

[15th March, 1958

ములో గవర్నర్లుగాని గవర్నరు జనరలుగాని సంచారమునకు వస్తే ప్రజలందరినీ వారి ఎదుట నిలిపి పూలహారములు వేయించేవారు. ఈనాడు ఎందుకు ఆ పద్ధతులను అనుసరించాలి. ఈ విధంగా మా జిల్లాలో జరిగినది. తెలంగాణాలో మరొక చోటకూడా జరినట్లు తెలిసింది. ఆఫీసర్లు గవర్నరువెంట ఉండటం అనవసరం. గవర్నరు బహిరంగ సభలలో ఉపన్యసిస్తున్నారు. ఐతే వారు అధికారంలో ఉన్న పార్టీ వ్యవహారములకు అతీతంగా ఉండాలి. గవర్నరు కేవలము కాన్‌స్టిట్యూషనల్ హెడ్‌గా మాత్రమే ఉండాలి కాని, పార్టీ వ్యవహారములలో జోక్యము కలుగ చేసుకొనకూడదు. కేంద్ర ప్రభుత్వమునకు, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారములలో మాత్రమే ఆయన తన అభిప్రాయ మీయవలెనే గాని కాంగ్రెసు పార్టీయొక్క లేదా రాష్ట్ర ప్రభుత్వ రాజకీయాలకు లోబడి పనిచేసే వ్యక్తిగా ఉండకూడదు. యీ గవర్నర్లకు పెద్ద పెద్ద జీతాలు ఇస్తున్నారు. పోయిన సంవత్సరానికి ఇప్పటికి చాలా తేడా ఉన్నది. దానిని గురించి నేను ప్రశంస చేయ దలచుకోలేదు. క్రిందటి సంవత్సరము గవర్నరు జీతం నిమిత్తం 50 వేలు లెక్కలో చూపించారు. కాని రివైజ్‌డ్ ఎస్టిమేట్సు ప్రకారము అది 55 వేలు అయినది. తరువాత 59 వేల నాలుగువందల రూపాయలకు పెరిగింది. ఈ విధంగా ఎందుకు జరిగిందో నాకు అర్థంకావడంలేదు. ఒక్కొక్కప్పుడు గవర్నర్లు తమ జీతాలలో వాలంటరీకట్సు పెట్టుకుంటున్నారు. ఇట్టి పరిస్థితులలో వారి నిమిత్తమయ్యే ఖర్చు తగ్గవలెనే గాని ఎక్కువయ్యే అవకాశములేదు. కేవలము జీతము ఇవ్వడము గురించే నేను అభ్యంతర పెట్టడంలేదు. గవర్నరును బురక్రాటిక్ పద్ధతిలో తీసుకుని రావడంగాని, లేదా ప్రజలచే ఎన్నిక చేయించడముగాని జరగాలి. ఐతే అతడు ఒక కాన్‌స్టిట్యుషనల్ హెడ్‌గా మాత్రమే ప్రవర్తించాలి. కాంగ్రెసు పార్టీకి సంబంధించినంతవరకు ఎన్నికలలో ఓడిపోయినందువలనగాని లేక రాజకీయంగా ఇరుకున పడినప్పుడుగాని అట్టివారిని గవర్నరులుగా నియమించడం జరుగుతున్నది. ఇట్టి వ్యక్తులనిమిత్తమై రాష్ట్ర ప్రభుత్వాలు వేలాది మొత్తాలు ఖర్చుపెడుతున్నాయి. గవర్నరు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు సంబంధించిన విషయాలు మాత్రమే చూడవలసియున్నది కనుక అతనికి అయ్యే ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరించవలెనని ఎందుకు అడుగలేదు? గవర్నరు జీతము నిమిత్తం 50 వేల రూపాయలు మాత్రము ఖర్చుచేస్తున్నారు. అంతేకాక సుమారు 7, 8 వేల రూపాయలు అదనంగా ఖర్చవుతున్నాయి. యీ మొత్తమును కేంద్ర ప్రభుత్వం ఎందుకు భరించకూడదు.

ఇక పరిపాలనకు సంబంధించిన కొన్ని విషయాలనుగురించి నేను తెలియచేస్తాను. శాసనసభలో చేయబడిన తీర్మానాలకు ప్రభుత్వం హెచ్చు శ్రద్ధ చూపడంలేదు. ఎస్టిమేట్సు కమిటీ అని ప్రాజెక్టులకు సంబంధించిన లెక్కలను తనిఖీచేసి వాటిలోని లోపాలను బయటపెట్టింది. ప్రభుత్వ ధనం ఏవిధంగా దుర్వినియోగ

మవుతుందో ఆ కమిటీ నివేదికలో తెలుపబడింది. శాసనసభలో ఆమోదము పొందిన పద్దులను ప్రభుత్వం పూర్తిగా ఖర్చు చేయడంలేదు. యీ ప్రాజెక్టుల నిర్వాహణ సక్రమంగా జరగడంలేదు. శాసన సభలో చేసిన తీర్మానాలను అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ — ఏ విధంగానూ గౌరవించుటలేదు. దానికి కారణాలు చాలా ఉన్నవి. తరువాత చెబుతాను. ఈ విధముగా శాసన సభయొక్క సావిరెనిటీని, ఆధిక్యతనూ, అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్‌గాని, మంత్రివర్గంగాని ఏ విధంగానూ పాటించుటలేదు. బడ్జెటులో అల్లాట్‌మెంట్స్ చేస్తారు, కొన్ని ప్రాజెక్ట్స్ తీసుకుంటారు. కడపనుంచి నెల్లూరుకు ఎలెక్ట్రిసిటీ లైను అని కొంతవరకు వేశారు. ఒకటి రెండు లక్షలు ఖర్చు దానికి అల్లాట్‌మెంటు బడ్జెటులో చూపించారు. కాని అది పూర్తిచేయకుండా ఆపేశారు. ఆపేసి హైదరాబాదుకో, కర్నూలు డిస్ట్రిక్టుకో తీసుకుపోయారు. ఎక్కడకు తీసుకుపోయినదీ తెలియదు. బడ్జెటులో చేసిన అల్లాట్‌మెంట్ ప్రకారం దానిని వినియోగించకుండా శాసన సభ చేసిన తీర్మానాన్ని ధిక్కరించారు.

శ్రీ యన్. సంజీవరెడ్డి : ఎలెక్ట్రిక్ లైన్‌ను గురించి శాసన సభ తీర్మానం చేసిందా ? ఇటువంటిది కొత్తగా వింటున్నాను. నాకు తెలియదు. ఇది ఏమిటో క్లారిఫై చేస్తే చెబుతాను.

శ్రీ బి. రత్నసభాపతి : తీర్మానం అంటే రిజల్యూషన్ అని కాదు. మాకు యిచ్చిన బడ్జెటులో అల్లాట్‌మెంట్సు చూపించారు. వాటికి అప్రోప్రియేషన్ బిల్లు పాస్ అయిన తరువాత, అది శాసన సభ పాస్‌చేసినది కాబట్టి శాసన సభ యొక్క తీర్మానమని— ఆ అర్థములో చెప్పాను. పదాలకు వేరు వేరు అర్థాలు ఉంటే ఉండవచ్చును. కాబట్టి సావిరెనిటీ ఆఫ్ లెజిస్లేచరును ధిక్కరిస్తున్నారని చెప్పాను. ఈ విధానాన్ని సరిదిద్దటానికి పూనుకుంటారా అని అడుగుతున్నాను.

తెలంగాణా గురించి చాలాసేపు ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. వారి కాంగ్రెసు పార్టీ వ్యవహారాలు, డిప్యూటీ చీఫ్ మినిస్టరు యిస్తారో లేదో— అటువంటి విషయాలమీద మాట్లాడారు. వాటితో మాకు సంబంధం లేదు. సర్వీసెస్ గురించి చెప్పారు. సెక్రటరీస్, డిప్యూటీ సెక్రటరీస్ — ఆంధ్రలో ఎంతమంది, తెలంగాణాలో ఎంతమంది — అనేది ఒక లిస్టు యిచ్చారు. కాని వీరిని గురించి ప్రతిపక్షంనుంచి ఏమీ అడగలేదు. మేము అడిగినది — ఏ ఏ గ్రామాలలో ఎంత పని జరిగింది, స్కూల్సు ఎన్ని పెట్టారు, నూరు రూపాయల లోపు జీతం వచ్చే.

వారిని ఎంతమందిని తగ్గిస్తున్నారు, ఎంతమందిని ఉద్యోగాలలో ఉంచుతున్నారు, రిట్రెంచ్ చేయటానికి ఉన్న అధికారం ఏమిటి? మొదట ఏమని అగ్రిమెంట్ చేసుకున్నారు? అటువంటి విషయాలు రీజియనల్ కమిటీకి పోవలెనా, లేదా?— యిటువంటి ప్రశ్నలు మేము అడిగాము గాని, సెక్రటరీస్ విషయం, డిప్యూటీ చీఫ్ మినిష్టరు విషయం కాదు. అవి వారి పార్టీకి సంబంధించిన విషయాలు.

శ్రీ యన్. సంజీవరెడ్డి : తెలంగాణా మహాసభలో కూర్చొన్న పెద్దలలో వారుకూడా ఉన్నారు. ఉపన్యాసం చేశారు. రాయలసీమ తరఫున వీరు ఒక్కరే ఉన్నారు. వీరు అక్కడ హామీకూడా యిచ్చారు. ఆ విషయాలు నేను చదివాను. కొత్తవేమీ కాదు ఆ సభవారు చేసిన తీర్మానాలు చదివాను. ఇప్పుడు యిక్కడ మాట్లాడుతూ అవి మాకు సంబంధంలేదనంటారు. అది ఏమిటో తెలియదు.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) : పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్, శాసన సభ బయట జరుగుతున్న విషయాలు తీసుకొని జవాబు చెప్పేందుకు శాసన సభను వేదికక్రింద తీసుకొనే సాంప్రదాయం మంచిదా? అదే సరైనసాంప్రదాయ మైతే అటువంటి అవకాశం మాకుకూడా యిక్కడ అధ్యక్షులవారు కల్పిస్తారా? తెలంగాణా మహాసభకుగాని, 'నవశక్తి' విమర్శలకుగాని వారు సమాధానంయివ్వ డానికి శాసనసభను అవకాశంగా తీసుకున్నారు. అది సరైన విధానం కాకపోతే ఆ విషయం క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇది హెడ్స్ ఆఫ్ స్టేట్సు, లెజిస్లేచరు యావత్తు పరిపాల నకు సంబంధించిన విషయం. "Burning topics of the day" ఏమిటి? ఇక్కడ గాని, బయటగాని మాట్లాడే విషయాలని కాదు. మొత్తము ఆంధ్రప్రదేశ్ స్టేటులో జరుగుతున్న విషయాలు. commotions, emotions—యివన్నీ ఉన్నాయి. అందువల్ల వాటిని గురించి రిఫర్ చేయడం సరైనదే. అందులో తప్పు లేదు. కొన్ని పత్రికలు అడ్డగోలుగా వ్రాస్తున్నాయి. అది వేరే సంగతి కొందరు బాగున్న దనవచ్చును. ఆ విషయం గురించి నేనేమీ అనుటలేదు. అన్యాయంగా, అక్రమంగా తిట్టుతున్నాయంటే, దానిని గురించి రిఫర్ చేయవచ్చును. దానికి మీరు జవాబు చెప్పారు, చెప్పటానికి అధికారము యిచ్చాను. అంతకంటె ఏమీ లేదు. అది సరైనదే.

శ్రీ బి. రత్నసభాపతి : ముఖ్యమంత్రిగారు నా ఉపన్యాసంగురించి ప్రస్తా వనచేసి నాకు మరీ సహాయంచేశారు. ఈ శాసనసభలో ఆ విషయాలు తీసుకు

15th March, 1958]

రాకూడదనుకున్నాను. కాని వారు చెప్పినందువల్ల నేను ఇప్పుడు తీసుకు రావలసిన అవసరం ఉన్నది. నేను ఏ ఏరియా తరఫునుంచి మాట్లాడినా, నేను చెప్పినది ఒక్కటే. తెలంగాణా ప్రభుత్వం వ్యతిరేకమని కాదు, ఆంధ్ర ప్రభుత్వం వ్యతిరేకమనీ కాదు. వాళ్ళ (ప్రస్తుతపక్షం) వాళ్ళకు కావలసినవారికే యీ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారేగాని, ప్రజలకొరకు నడపడములేదని సహేతుకముగా ఋజువుచేశాను. తెలంగాణావారి కోరికలు కొన్ని ఉన్నాయి. చిన్న చిన్న ఉద్యోగస్థులు, రైతులు అటువంటివారిని గురించిన విషయాలు ఉన్నాయి. వాటిని గురించి ప్రభుత్వం శ్రద్ధ వహించాలి. అంతేగాని డిప్యూటీ చీఫ్ మినిస్టరు కావాలని గాని, కాంగ్రెసు పార్టీ రాజకీయాలలో నేను ఐక్యము కలుగజేసు కోవాలని, ఏమీ చెప్పలేదు. అటువంటి అభిప్రాయం నాకు లేదు. ఆ విధంగా రిపోర్ట్సు వచ్చి వుంటే, అది పొరపాటు. సర్వీసెస్‌కు సంబంధించినంత వరకు ప్రభుత్వదృష్టి రెండు రకాలుగా ఉన్నది. ఆంధ్ర ఏరియా నుండి వచ్చిన మంత్రులు ఆంధ్ర సర్వీసెస్‌ను సపోర్టు చేస్తున్నారు. తెలంగాణా మంత్రులు తెలంగాణా ఆఫీసర్సును, పెద్ద పెద్ద ఉద్యోగులను మాత్రమే సపోర్టు చేస్తున్నారు. ఈ రోజున సెక్రెటేరియట్ అంతా, బ్యూరాక్రసీ అంతా రాజకీయాలలో జోక్యం కల్పించుకొంటోంది. ప్రభుత్వ పాలసీల నన్నింటిని, ఆ బ్యూరాక్రసీ నిర్ణయిస్తోంది. ఇది ప్రజల ప్రభుత్వం కాదు. ప్రజలు చేస్తున్న వ్యవహారం కాదు. ప్రభుత్వము యొక్క క్లిక్కు వల్ల వాళ్ళ బంధువులు, స్నేహితులు, వాళ్లక్రింద సర్వీస్‌చేస్తున్న సెక్రెటరీస్‌కు— మాత్రమే యీ ప్రభుత్వం పనికి వస్తోంది. వాళ్ళ రాజకీయాలకు పనికివస్తున్నట్లు కనిపిస్తోంది గాని తెలంగాణా ప్రజలకుగాని, ఆంధ్ర ప్రజలకుగాని, రాయలసీమ ప్రజలకుగాని పనికివచ్చే వ్యవహారాలేమీ లేవు. హైదరాబాదులో ఉన్న సెక్రటేరియట్, యీ బ్యూరాక్రసీ రాజకీయాలలో జోక్యం కల్పించుకొని పాలసీలను నిర్ణయిస్తోందిగాని యీ ప్రభుత్వానికి అభిప్రాయాలున్నట్లు ఏ విధముగానూ కన్పించుట లేదు. ఏ మినిష్టరయినా సెక్రెటరీ పైన ఆధార పడతాడుగాని, స్వంత అభిప్రాయాలంటూ ఉన్నయా అని సవాల్‌చేసి అడుగుతున్నాను. అడ్మినిస్ట్రేషన్ పైన, ఎలెక్షను పైన సలహాలు యివ్వమని సంజీవరెడ్డిగారు చెప్పారు. స్వంత అభిప్రాయాలుండి, స్వంత పాలసీలు నిర్ణయించుకొని స్వంతంగా పరిపాలన చేసే సమర్థత ఉన్నదా అని ఈ ప్రభుత్వాన్ని సవాల్ చేసి అడుగుతున్నాను. అటువంటిది యింత వరకు నాకు కనిపించలేదు. నాలుగయిదు సంవత్సరాలనుంచి చూచినా

కేవలం వీరు బ్యూరాక్రసీ పైనే అధారపడుతున్నారు. బ్యూరాక్రసీ చేసిన పాలసీలనే అనుసరిస్తున్నారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి (వ్యవసాయశాఖా మంత్రి) : వారు మంత్రివర్గాన్ని మొత్తంగా అంటున్నారు. ఫలాని మంత్రి ఫలానా విషయం చేయలేక పోయాడని వారి అనుభవములో ఏదైనా ఉండి, చెబితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : వారు అనవచ్చును. జనరల్‌గా ప్రజల పనులు కాలేదని చెప్పవచ్చును.

శ్రీ బి. రత్నసభాపతి : తిమ్మారెడ్డిగారి యందు నాకు గౌరవము ఉన్నది. ఈ రోజున ప్రభుత్వముయొక్క పాలసీలు, ప్రభుత్వ వ్యవహారాలు తెలంగాణా ఆఫీసర్లు తెలంగాణా మంత్రులచేత, ఆంధ్ర ఆఫీసర్లు ఆంధ్రమంత్రులచేత చేయించటం యీ విధానం యీ రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి దోహదం చేస్తుందా అని అడుగుతున్నాను. నిన్న యిక్కడ ముఖ్యమంత్రిగారు యిచ్చిన గంభీర ఉపన్యాసములో కూడా కేవలం సెక్రటరీస్, వారికి కావలసిన వారిని గురించి, వారి ఉద్యోగాలు, పదవులు గురించి చెప్పారేగాని, రాష్ట్ర పరిపాలనా విధానంలో కేవలసిన మార్పుల గురించిగాని, లెజిస్లేచర్ యొక్క ఆధిక్యతను గురించిగాని, దేశాభివృద్ధికి ప్రోగ్రెసివ్ ప్ల్యాన్—వీటిని గురించి ఏమైనా చెప్పారా అని అడుగుతున్నాను.

స్మాల్ సేవింగ్సు గురించి మంత్రులు ఉపన్యాసాలు యిస్తున్నారు. కలెక్టర్ల చేతకూడా ఉపన్యాసాలు యిప్పిస్తున్నారు. రెవిన్యూబోర్డు మెంబర్సు చేతకూడా పబ్లిక్ మీటింగ్సులో పొలిటీషియన్సు మాదిరి ఉపన్యాసాలు యిప్పిస్తున్నారు. స్మాల్ సేవింగ్సు అవసరమే. కాని ఒక విషయము అడుగుతున్నాను. ఈ రోజున మంత్రులకుగాని, లెజిస్లేచరుకుగాని, గవర్నరుకుగాని సంవత్సరానికి 54, 55 లక్షలు ఖర్చుపెట్టుతున్నారు. మనమందరమూ కలసి ఈ సంవత్సరం ఈ స్మాల్ సేవింగ్సు ఉద్యమానికి చేసిన దేమిటి? మనమందరమూ చేసి ఏదైనా మార్గము చూపించామా? మనము చేసే ఖర్చులు తగ్గించుకొని స్మాల్ సేవింగ్సుకు గాని, రెండవ పంచవర్ష ప్రణాళికకుగాని ఏమైనా చేశామా అని అడుగుతున్నాను,

15th March, 1958]

Sri Mir Ahmed Ali Khan (Malakpet) شری میر احمد علیخاں (ملک پیٹھ)

جناب صدر - اڈمنسٹریشن کی زبان کے متعلق میں کچھ اظہار خیال کرنا چاہتا ہوں -

نظم ونسق - اسمبلی - جامعہ - عدالتوں اور تمام شعبوں میں آج انگریزی رائج ہے۔ میرے خیال میں یہ مناسب نہیں ہے - ہم کو اپنی زبانوں کی ترقی اور اپنی زبانوں کے استعمال کرنے کی کوشش کرنی چاہیئے - انگریزی یہاں کے بہت کم لوگوں کی زبان ہے - ہمارے آندھرا پردیش میں نودفی صد پاپولیشن (Population) کی زبان تلگو ہے۔ ہم نے جو لنگوسٹک اسٹیٹس (Linguistic states) بنائے ہیں ان کی غرض وغایت یہی ہے کہ ہمارے نظم ونسق سے، ہماری عدالتوں سے، ہماری یونیورسٹی سے اور ہمارے لیجسلیچر سے عوام کا زیادہ سے زیادہ تعلق قائم ہو - یہ اسی وقت ہو سکتا ہے جب کہ ان تمام شعبوں میں عوام کی زبان کو استعمال کیا جائے - میں انگریزی کا مخالف نہیں ہوں انگریزی دنیا کی انٹرنیشنل (International) زبان ہے - اس میں علوم وفنون اور سائنس کے ذخیرے ہیں - ہمارے چند نوجوانوں کو ضرور اس زبان کے ذریعہ ان میں مہارت حاصل کرنی چاہیئے - اور انٹرنیشنل کاروبار میں حصہ لینے کے قابل ہونا چاہیئے لیکن روزمرہ کے کاروبار میں انگریزی کے استعمال سے وہ سہولتیں ختم ہو جائیں گی جن کے لئے لنگوسٹک اسٹیٹس کا قیام عمل میں لایا گیا - اس کے علاوہ ہمارا جو ایک قومی فخر ہے اس کو بھی غیر زبان میں کاروبار کرنے سے دھکہ پہنچتا ہے - اس لئے مجھے اس سے اتفاق نہیں ہے کہ لامتناہی مدت تک انگریزی زبان استعمال کی جائے۔

ہمارے چیف منسٹر صاحب نے اور میسور ومدراس کے چیف منسٹر صاحبان نے مل کر ہندوستان کی زبان کے متعلق جو بیان دیا ہے اس سے مجھے اختلاف نہیں ہے لیکن میں اس اسٹیٹ کی حد تک یہ کہونگا کہ انگریزی کی جگہ ہماری اپنی زبانوں کو ری پلیس (Replace) کیا جائے - اور اپنی زبان میں کاروبار انجام دیئے جائیں - ہمارے نودفیصد عوام کی زبان تلگو ہے اور قابل لحاظ اقلیت کی زبان اردو ہے - ہمارے چیف منسٹر سنجیوا ریڈی صاحب نے اردو فیسٹیول (Urdu festival)

[15th March, 1958 .

میں جو اعلان کیا وہ یہ تھا کہ اُردو آندھرا پردیش میں قایم رہے گی۔ ان کا یہ بیان نہ صرف یہاں کے رہنے والوں بلکہ سارے ہندوستان کے رہنے والوں کے دلوں میں بجلی کی لہر سی دوڑا دیا۔ اور آندھرا پردیش کی رواداری پر جو مدتوں سے ہمارا طرۂ امتیاز بنی ہوئی ہے پھر توثیق ثبت کردیا۔ ہمارا آندھرا پردیش اس روادارانہ اعلان کے بعد سربلندی کے مقام پر پہنچ گیا ہے۔ آندھرا پردیش میں ہندو مسلمان صدیوں سے اتفاق و اتحاد کے ساتھ رہے ہیں۔ رواداری اور میل ملاپ ہماری خصوصیات ہیں۔ یہی وہ خصوصیات ہیں جن کی بناء پر سارے ہندوستان کی نظریں ہم پر لگی ہوئی ہیں۔ ہندوستان نے ہمارے اس اتحاد کو اچھی نظروں سے دیکھا ہے اُردو کے تعلق سے آنریبل چیف منسٹر نے جو اظہار خیال کیا ہے اس بارے میں نہ صرف آندھرا پردیش کی طرف سے بلکہ سارے ہندوستان کے حامیانِ اُردو کی طرف سے میں چیف منسٹر صاحب اور حکومت آندھرا پردیش کا شکریہ ادا کرتا ہوں۔

تلگو اور اُردو کو ہماری مقامی عدالتوں۔ لیجسلیچر اور یونیورسٹی میں لانے کی کوشش کرنی چاہیئے اُسی وقت لنگوسٹک اسٹیٹس کے قیام کا منشاء پورا ہوسکتا ہے۔

ایک چھوٹی سی چیز کی طرف میں حکومت کی توجہ منعطف کرنا چاہتا ہوں۔ چھوٹے چھوٹے معاملات جنھیں ہم آسانی سے طے کرسکتے ہیں انھیں پورا کردیں تو عوام میں اچھے خیالات پیدا ہوں گے۔ مثلاً ہمارے دفاتر پر جو بورڈس لگے ہوئے ہیں ان میں اُردو کو جگہ نہیں دی گئی ہے۔ ہمارے دفاتر کے بورڈس پر انگریزی زبان لکھی ہوئی ہے۔ حالانکہ یہاں کے عوام بہت کم انگریزی جانتے ہیں۔ یہاں کے عوام میں لاکھوں ایسے ہیں جو تلگو جانتے ہیں انگریزی نہیں جانتے۔ اکثریت ایسے لوگوں کی ہے جو تلگو اور اُردو جانتے ہیں۔ اس لئے تلگو کے ساتھ اردو کو بھی دفاتر کے بورڈس پر جگہ ملنی چاہیئے اس سے اردو داں لوگوں پر ایک اچھا نفسیاتی اثر پڑے گا۔ مجھے اُمید ہے کہ ہماری حکومت جلد سے جلد اپنی زبان میں کاروبار انجام دینے کے لئے قدم اٹھائے گی۔ اتنا کہتے ہوئے میں اپنی تقریر ختم کرتا ہوں۔

15th Mareh, 1958]

Sri J. T. Fernandez (Nominated Anglo-Indian) : Mr. Speaker, Sir, I rise to oppose the cut-motion to discuss the delay in conducting the proceedings of the House entirely in Telugu. I would take the opportunity also to commend the GO-SLOW policy and No-Immediate-Change Policy of the Government in this matter.

It is unfortunate, Sir, that, on the first occasion that I rise to speak in this distinguished House, I have had to strike a discordant note; but I have a duty to perform to myself and to the members of the Linguistic minorities.

I appreciate, Sir, the feelings and the sentiments which have prompted the cut-motion and the sentiments which have led to the use of Telugu in this House. In deference to a general demand and with the concurrence of this House and your authority, Telugu has become the medium of expression; but this does not mean, Sir, that the right to use English for all official purposes has been abrogated or surrendered.

I respectfully contend that English is the constitutional language: it is an approved Indian language, and it is the language which this House has accepted for its official proceedings. I, therefore, feel, Sir that any hustling or any side-tracking of the use of English would be detrimental to the utility of the Members of the House. It would be irregular, inexpedient and unconstitutional. It is the intention that every member should understand or at least not misunderstand the official statements, the replies and your hon. rulings and decisions, and, therefore, I request that the procedure in vogue that all quetions be replied to in English, that statements and matters of permanent record be made in English, should continue. I have no objection to the translation. It is a very desirable end. But Telugu cannot be learnt overnight by Members and cannot be introduce by prohibitive means. To coerce the use of Telugu by Members in the House would be to undermine the utility. Therefore,......

Mr. Speaker : No coercion is used. Eeveryone is permitted to speak in any language he or she likes. Therefore, that is not right. There is no coercion. With regard to policy, you may say or give your opinion : there is no objection to ihat. But there is no coercion.

Sri J. T. Fernandez : Thank you, Sir. What I only desire is that all official statements, replies, decisions and rulings which are required to be fully understood by all the members may kindly continue to be made in English. I, therefore, oppose the cut-motion for conducting the deliberations entirely in Telugu.

Thank you, Sir.

Sri P. Anthony Reddy: (Anantapur) : I Just sppport the motion of the Chief Minister for the grant of Demands X and XI.

But I would like to draw the attention of the Government to certain defects that are existing in the administrative set-up at present. Mr. C. R. Reddy, — with your permission I would like to quote him, — once seemed to have said: ' God made the Government but the Devil created the Secretariate'. This statement of his brings out the real truth that is existing in our administrative set-up. The Government is intended for the good of the people. Any Government must try to do something good for the public. But unfortunately, Sir, the Secretariat, as C. R. Reddy said ' the Devil has created, is doing every-thing in order to obstruct some thing good being done to the public.

Mr. Speaker : You mean the bureaucracy ?

Sri P. Anthony Reddy: Yes, Sir. Once a person becomes I. C. S., he feels that he is something super-human. He does not feel any sympathy to the public whose destinies he has held in his sway. He loses, I would say rather strongly, all sense of commonsense. He is more led by the rules that are existing, but he does not realise, Sir, that all the rules that are existing now have been framed during the British Imperialistic period in India. The British, Sir, in order to have their grip over this country, had formulated certain rules. Their whole ideal was to see that their grip on India was unchallenged. For this purpose alone, they had created the I. C. S. During our pre-independent days most of our leaders have been condemning this type of administrative set-up. But after getting independence, what have our Ministers done in order to simplify this administrative set-up? I feel, Sir, that the Ministers themselves are helpless. They are caught in this mesh of administrative set-up and they find it impossible to extricate themselves out of it, I just give an example :

On the 4th February this year, I just represented to the Minister of Education an important flaw in the interpretation given by the Deputy Commissioner of Government Examinations. Hitherto, Higher-Grade teachers who have got certain marks in the S. S. L. C. Examination were allowed to appear privately for the Secondary Grade Examination, and the Government issued a G. O. saying that those who want to appear privately for the secondary grade examination should have obtained 'eligibility marks'. The Deputy Commissioner interpreted the words 'Eligibility marks' as if they meant "eligibility for University courses of study", and refused admission to secondary grade examination for 500 to 600 students. The examination will be held during the first week of April. I represented to the

Government on the 4th February. Till now, Sir, it is over a month and odd and the examintaions are only two weeks hence and the Government, at the secretariat level, has not taken a decision. The Minister has understood my point : he sympathised with me. He has instructed the Secretariat a number of times. The D. P. I. agreed with me and the Secretary and others also agreed with me. But still the G. O. has not been issued, and I do not know what will happen to these 400 Students. This is the system that is existing in our administrative set-up. Commonsense is lost sight of : greatest priority and importance is given to rules and thus, what happens is that the public suffer on account of it. Therefore, I plead with the Ministers : You set up some people who have high sence of responsibility and more commonsense to smplify these rules in order that good work might be expedited'.

Another great defect that I have found, Sir, is the red-tapism. I do not know how the word 'Red-tapism' came into existence. But this red-tapism, Sir, has led the Government into inefficiency, into great expense and loss, and into corruption too. I cannot understand, Sir, why, when a Collector wants some information about a particular village and it is the Revenue Inspector that should give the information, his note should pass through the R. D. O., the Tahsildar and then to the Revenue Inspector. It means that one clerk in the R. D. O.'s office and one clerk in the Tahsildar's office have unnecessarily handled this particular note and ultimately the man who requires information is the Collector and the man who gathers information is the Revenue Inspector, and these two clerks have absolutely nothing to do with it. But still that is our procedure. It means that a thing which could be done in one day would take two to three weeks. A few years back, I had an experience. We got a paper from the Board of Revenue that the reply should be given within two weeks. As you know, Sir. due to red-tapism we got the note after a month. After spending a lot and engaging a taxi and roaming here and there, we collected the information and sent that information to the Tahsildar. The Tahsildar said that he would immediately transmit it to the R. D. O. and then to the Collector and lastly to the Revenue Board. After two months...

Mr. Speaker : You are taking much time on this point only. You have got 2 or three minutes more.

Sri P. Anthony Reddy : I do not want to speak on other points. I want to confine myself to this point only.

After two months we approached the Tahsildar to know whether he has sent our paper. He said he has not sent it; and after six months when we enquired in the Revenue Board, it was found that our paper

was not received. It was an urgent matter, information in respect of which was required to be sent within two weeks. Thus the Revenue Board, the Collector, the R. D. O and the Tahsildar,—none of them has got a high sense of responsibility. When he was asked to give his opinion on the Delhi Secretariat, Sri S. K. Dey said that the present administrative set-up has made sensible people irresponsible—shurk to take responsibility. That is the set-up. Therefore, Sir, I request the Ministers to do all that they can in order to simplify this administrative set-up, in order that rules are not given priority but public good alone is given the greatest priority.

In this world, as many say, 80 per cent of the people are good and only 20 per cent are not good. The present set-up of rules provide for good being done to this 20 per cent of the people. That should not be the case. What all rules exist should help the 80 per cent of people to get good things done. If rules are framed with this outlook, I am sure much more things can be done and quicker results achieved with more efficiency and less of corruption.

Sir, I would just end this short speech of mine by quoting the famous Felix Mendleson, which, if every officer and Minister cares only to remeber, I am sure something good could be done and the administration will be much more for the good of the people. He said, Sir :

"Love the Beautiful ;
Seek out the Truth ;
Wish for the Good ; and
The Best do"
I may add, "Do it quick"
Thank you, Sir.

శ్రీ ఎస్. కాశిరెడ్డి (పొదిలి) : అధ్యక్షా ! ఇది ప్రధానమైన డిమాండు. ఈ డిమాండుపై చర్చ వచ్చిన సందర్భములో అనేక సంవత్సరాలనుంచీ అనేకమంది ప్రతిపక్ష సభ్యులు, ప్రభుత్వ పక్ష సభ్యులు కూడా అనేక సూచనలు చేస్తున్నారు. కాని ఆ సూచనలను బట్టి ప్రభుత్వము చేయదలచినది ఏమిటో, ఈనాడు రాష్ట్రములో ఉన్న ప్రధాన సమస్యలు ఏమిటో, ఆ సమస్యలను ఏ విధంగా పరిష్కరింప చేయదలచుకున్నారో, అనే విషయాలను గురించి ముఖ్యమంత్రిగారు చెప్పకుండా ఏదో ఒకే ఒకసమస్య మీద నేదీర్ఘోపన్యాసం చేయడంజరిగినది. వారి ఉపన్యాసంలో ఒకే ఒక ప్రధానమైన సమస్య ఉన్నప్పటికినీ, దానితోపాటు యింకా వున్న ఇతర సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రిగారు ఏమీ సూచనలు చేయకపోవడం ఒక లోపము. ఈనాడు రాష్ట్రములో రెండవ పంచవర్ష ప్రణాళికను అమలు చేయడంలో అనేక చిక్కులు వస్తున్నాయి. ఈ చిక్కు సమస్యలను పరిష్కరించేందుకు

సూచనలైనా చేయకపోవడంను బట్టి యంత్రాంగం అంతా బూజు పట్టిపోసే అభి ప్రాయం ప్రజలలో బలంగా ఉన్నది. ప్రధాన సమస్యలను పరిష్కారం చేయడానికి ప్రభుత్వాభిప్రాయాన్ని ముఖ్యమంత్రిగారు తెలుపకపోవడం విచారకరమైన విష యము. విశాలాంధ్ర ఏర్పడిన తరువాత కొన్ని కొత్త చిక్కు సమస్యలు వచ్చి నాయి. ఇప్పుడు తెలంగాణాలో జరుపబడే కార్యక్రమాలలో కొన్ని లోపాలు ఉన్నాయి. ప్రజలకు కొన్ని విషయాలలో అన్యాయాలు జరుగుచున్నవి. ఇటువంటి సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయవలసియున్నవి. ఈ విషయాలకు సంబంధించి సంజీవరెడ్డిగారి ఉపన్యాసంలో కొన్ని సూచనలే వచ్చినాయి. Secretariat లోని ఉద్యోగులు ఒక ఆఫీసులో, ఒకేచోట కూర్చొని పనులు చేస్తున్నారు. వారి జీతాలస్కేల్సులో విభేదాలు ఉండడంవల్ల వారు మాన సికంగా ఎంతో బాధపడు తున్నారు. ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన వారు, "మేము efficient గా పనిచేస్తున్నాము, ఎక్కువగా చదువుకున్నాము. పనిబాగా చేయ గలుగుతున్నాము. కాని మాకు ఇచ్చే జీతాలు తక్కువ" అని బాధ పడుతున్నారు. వారి స్థితి యిట్లా ఉండగా, తెలంగాణావారు "మాకు Promo- tions మున్నగు విషయాలలో అన్యాయాలు జరుగుచున్నాయి" అని బాధపడు తున్నారు. ఇది ఒక ప్రధాన సమస్య. ఈ జీతాలలో ఉన్న వ్యత్యాసాన్ని తొలగించ డానికి ప్రభుత్వం ఏమీ చేయబోతున్నదో సూచన మాత్రంగానైనా చెప్పడం జరగ లేదు.

ఇక చట్టాల విషయం తీసుకుందాము. చట్టాలను సమన్వయం చేయనందు వల్ల కొన్నిచిక్కులు వస్తున్నాయి. హైదరాబాదు చట్టాలను అమలు చేయడంలో అనుభవంలేని ఆంధ్ర ప్రాంత ఆఫీసరులు, ఆంధ్రలోని చట్టాలను అమలు చేయ డంలో అనుభవం లేకపోవడంవల్ల తెలంగాణా అధికారులు చాలా చిక్కులు పడ వలసి వస్తున్నది. వాటిని సాధ్యమైనంత త్వరలో సమన్వయం చేయాలి. అట్లా చేస్తేనే చిక్కులు తొలగడానికి వీలుంటుంది. ఈలాంటి విషయాలపై ముఖ్య మంత్రిగారి ఉపన్యాసం కేంద్రీకరింప బడకపోవడం ఒక ముఖ్యమైన లోపం ఉద్యోగుల జీతాల విషయం వచ్చేసరికి డబ్బు లేదు అని చెబుతారు. మనం పంచవర్ష ప్రణాళికను అమలుపరచేందుకు పొదుపు ఉద్యమం ఆరంభించాము. ఈ ఉద్యమాన్ని గురించి ప్రజలలో, గ్రామాలలోని రైతులలోనూ ప్రచారం చేస్తున్నారు. రైతులు పన్నులు కట్టకలిగినా, కట్టలేకపోయినా, వారు కరువు లలో బాధ పడుతున్నప్పటికీ యీ పొదుపు ఉద్యమం పేరుతో బలవంతంగా డబ్బు వసూలు చేస్తున్నారు. కాని యీ ఉద్యమలక్ష్యాన్ని మంత్రుల విషయాలలోనూ, పెద్దపెద్ద ఆఫీసరుల విషయాలలోనూ, అమలుచేయడంలేదు. రావి నారాయణరెడ్డి గారుచెప్పినట్లుగా మంత్రిగారిజీతం 1000రూ.లుఅయినప్పటికీ యింకా 5వేలరూపా

యలు దాకా ఖర్చు అవుతున్నది. ఇది చాలా ఎక్కువ మొత్తమనే చెప్పవలసి ఉంటుంది. మంత్రులు ఖర్చులు తగ్గించుకోవాలంటే "కార్లలో కాకుండా బండ్లలో ప్రయాణం చేయాలా; పూరిగుడిసెలలో ఉండాలా ?" అనే వాదన తీసుకువస్తే న్యాయంకాదు. వారు కారులలో ప్రయాణాలు చేసినా, మేడలలో ఉంటున్నా 500 రూపాయల జీతం తగ్గించుకుంటే, వారికి చాలదనే బాధ ఏమీలేదు. తప్ప కుండా సరిపోతుంది. ఇండ్లలో యితరవిధాలుగా చేసే ఖర్చులుకూడా తగ్గించు కోడానికి అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని బడ్జెటులో పొందుపరచి ఉన్నట్ల యితే బాగుండేది. ఇక గవర్నరుగారి విషయం ఆలోచిద్దాము. అసలు ఆ పదవే దండుగ. ఈ విషయమై ప్రభుత్వానికి ప్రతిపక్షంనుంచి అనేక సూచనలు చేయబడి నాయి. గవర్నరుగారు ఊరికే సంతకాలు చేయడం తప్ప, అంతకన్న ఏమీ పని లేదని ప్రతిపక్ష, ప్రభుత్వపక్ష సభ్యులందరూ కూడా గుర్తించినా కూడా కేవలం హోదాకోసం, ఉండాలని చెప్పడం సరైనదికాదు.

రెవిన్యూ బోర్డు విషయంలో ఇకముందు ఏమి చేయదలచుకున్నారో, ఎటువంటి సంస్కరణలు చేయదలచుకున్నారో సూచనలైనా తెలియ జేయక పోవడం మరొక ముఖ్యమైన లోపం. ప్రజా స్వామ్యయుగంలో ప్రజా స్వామ్య ప్రభుత్వం సక్రమంగా సాగాలంటే, ప్రతిపక్ష సభ్యులు చెప్పిన విషయాలు కూడా విని చిత్తశుద్ధితో అమలు చేయవలసిన అవసరం ఉన్నది. "ఏదో ప్రతిపక్షం చెబు తోంది, పైన కూర్చొని అట్లాగే చెబుతుంటుంది అందులోని కష్టం చేసేవారికి తెలుస్తుంది, అమలుచేసేది మేముకదా ? అనేదృష్టితో ప్రతిపక్షాలవారి ఉపన్యా సాలను తీసుకోవడం విచారకరం. ప్రజాస్వామికయుగంలో ప్రజల ప్రతిపక్షాల అభిప్రాయాలను తప్పకుండా తీసుకోవాలి. పంచవర్ష ప్రణాళికలను అమలుపరచే సందర్భంలో దానిని జయప్రదం చేయడానికి ప్రజలందరి సహకారం తీసుకొనుటలో కూడా వేయబడిన కమిటీలు వారికి సంబంధించిన కొద్దిమందితోనే నడుస్తున్నాయి. **Block Committees** విషయం చూడండి. ఆ కమిటీలలో అన్ని పార్టీల వారినీ కలిపి అందిరి సహకారం తీసుకొంటే, ఆ కార్యక్రమం జయప్రదం కావడానికి వీలుంటుంది. అన్ని **Block Committees**లోనూ **"yes-men"** మాత్రమే ఉండడం జరుగుతున్నది. పూర్వం జిల్లాబోర్డులలో ఏదైనా తీర్మానాలు వచ్చినప్పుడు **"I concur with"** అనడానికి బదులుగా "నాకు ఒకబండి కంకర" అనేవారట. ఈ విధంగా చేతులు ఎత్తడంద్వారా స్వలాభం చూచుకొనే వారినే కమిటీలలో వేస్తున్నారు. కాంగ్రెసుకంటె కమ్యూనిస్టు పార్టీ బాగా బలంగాఉండే ప్రాంతా లలో ఒక్క కమ్యూనిస్టును కూడా కమిటీలలో వేయకపోవడం జరుగుతున్నది. ఉదాహరణకు కురిచేడు బ్లాకులో కమ్యూనిస్టు పార్టీకి సంబంధించి బాగా పని చేయగలరని, చేస్తారనీ ఆఫీసరులకు కూడా నమ్మకం ఉండగా వారిని మాత్రం

ఆ కమిటీలో వేయడం జరగలేదు. అనేక Tribal Committees లో కూడా ప్రతిపక్షం వారిని వేయకపోవడం జరుగుతున్నది. ఇలాంటి పరిస్థితులలో వారు సహకారం చేస్తానన్నా ఆ కమిటీలలోనివారు సహకారం తీసుకోరు. వారు చేసే తప్పుడు పనులలో వారి సహకారాన్ని తీసుకుంటారు. సక్రమంగా పనిచేసేవారిని రేషియో ప్రకారం కాకపోయినా కొంతమంది ప్రతిపక్షం వారినైనా తీసుకొన్నట్లయితే మనప్రణాళిక జయప్రదం కావడానికి అవకాశా లున్నాయి. ప్రభుత్వం యీ విషయాన్ని గమనించినట్లయితే బాగుంటుంది. పంచవర్ష ప్రణాళికలను జయప్రదం చేయడానికి ప్రతిపక్షాల సలహాలు తీసుకో డానికి తగిన సూచనలు చేయకపోవడం మరొక ప్రధానమైన లోపం. మంత్రిగారు అటువైపు పర్యటనకు వచ్చినప్పుడు కరువు పరిస్థితిని గురించి మేము చెప్పినాము. కొన్ని చర్యలు తీసుకున్నారు. అక్కడ పంటలు బాగా పండకపోయినప్పటికీ, తరువాత చిక్కులు వస్తాయనే దృష్టితో బాగానే పండినాయి అని కరణాలు లెక్కలు వ్రాస్తారు, దర్శి, పొదిలి, మొదలైన మెట్ట తాలూకాలు బాగా దెబ్బ తిన్నప్పటికిన్నీ బాగానే పండాయనే రకంగా వ్రాస్తారు. వాటినిఆధారంగ తీసుకొని బాగానే పండినాయికదా, ఏమీ చేయనక్కరలేదు'' అని అభిప్రాయం పడకుండా, వాటిని సవరించవలసి యున్నది. అది సవరించకపోవడం న్యాయంకాదు.

పశువులకు కూడా మేతలేని కొన్ని గ్రామాలున్నాయి. కాని ప్రభుత్వం వారు చౌకడిపోల విషయంగాని, remission విషయంగాని ఎత్తుకోలేదు. సాగు బడి బాగానే అయినది, పంటలు బాగానే పండినాయి remission ఎట్లా యిచ్చారు అనడానికి వీలులేకుండా, తప్పుడు సాగులు వ్రాసిన విషయాన్ని పరిశీలించి శిస్తు remission ఇప్పించాలి. ఇంకా చౌకడిపోలు ఏర్పాటు చేయాలని కోరుతూ నా ఉపన్యాసం ముగించుచున్నాను.

శ్రీ ఎస్. నారాయణప్ప (గుత్తి-జనరల్) : అధ్యక్షా ! ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన పద్దును నేను బలపరుస్తున్నాను. ప్రతి సంవత్సరం ఈ విధంగా పద్దు లపై కేటాయించిన మొత్తములను మంజూరు చేసుకొని ఇండ్లకు వెళ్ళుచున్నాము. ఆ మొత్తములు ఆ యా ప్రాంతాలలో సక్రమంగా సద్వినియోగ మగుచున్నదా? లేదా ! అను విషయమును చూడవలసి యున్నది. ప్రతి సంవత్సరము శాసన సభ్యు లంతా హాజరవడం, వారు ప్రాతినిధ్యం వహించే ప్రజలు ఎదుర్కొనుచున్న కష్ట ముల గురించి శాసన సభలో వివరించడం జరుగుచున్నది. శాసన సభ్యులు సూచిం చిన సలహాలను సెక్రెటేరియట్ లెవెల్ లో విచారణ జరిపి. అవి ఆచరణ యోగ్య మైనవా? కావా? అనే విషయం తిరిగి ఆయా శాసన సభ్యులకు తెలియచేసే పద్ధ తిని ఇచ్చట అనుసరించుట లేదు. ఆ విధంగా చేస్తేనే మేము ప్రాతినిధ్యం వహించి

ప్రజలకు న్యాయము చేసినట్లు ఔతుంది, అది ప్రజాస్వామిక సిద్ధాంతం కూడ అది లేనప్పుడు ప్రతి మార్చి నెలలో శాసన సభలో సమావేశం కావడం దాదాపు 66 కోట్ల ధనమును మంజూరుచేసి ఖర్చుపెట్టే బాధ్యతను ప్రభుత్వ యంత్రాంగమునకు అప్పచెప్పి వెళ్ళడమే ఔతున్నది.

ఇప్పుడు ఉన్న మంత్రులంతా బాధ్యత వహించినవారు. అంతా స్వతంత్రి పోరాటములో పాల్గొని, సంపూర్ణ స్వాతంత్ర్య సంపాదనకు కృషిచేసిన నాయకులు. రత్నసభాపతిగారు మంత్రులకు అభిప్రాయాలు ఉన్నయా అని సవాలు చేసినారు. ఎందుకు లేవు! గొప్ప విద్యావంతులు, దేశం కొరకు త్యాగం చేసినవారు, వారికి అభిప్రాయాలున్నవి కాబట్టే ప్రభుత్వంలోకి వచ్చి ఆ అభిప్రాయాలను అమలు చేయుటకు ప్రయత్నం చేస్తున్నారు. ఆంధ్రలో ప్రకాశంగారి ఆధ్వర్యంలో సంజీవ రెడ్డిగారి నాయకత్వంలో నడిచిన 13 మాసాల ప్రభుత్వం ఎన్ని ఘనకార్యాలను సాధించిందో అందరికి తెలుసు. ఈ ప్రిభుత్వం గూడ ఎంతో బాధ్యతతో శ్రద్ధాశక్తులతో పనిచేస్తున్నది. అలాంటప్పుడు ప్రభుత్వానికి నిశ్చిత అభిప్రాయాలులేవు'' అని శూన్య గాథలు చెప్పినందు వల్ల లాభం లేదు. ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యం క్రింద ఎన్నో ప్రాజెక్టులను సాధించాము. ఎలక్ట్రిసిటి పథకాలు చురుకుగా సాగుచున్నవి. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయుటకు మంత్రులు, వారి యంత్రాంగం శక్తివంచన లేకుండ కృషిచేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రజల అవరసరములను దృష్టిలో పెట్టుకొని కేటాయించిన సొమ్మును ఖర్చుచేస్తూ ప్రజానీకమునకు నచ్చచెప్పాం. ఆ విధంగా చేసిననాడే ప్రజలలో సహకార భావం పెంపొందుతుంది. కాని ఎక్కడ గూడ ఉద్యోగులు ఆ విధంగా చేయుటలేదు. ప్రజలలో విరోధ భావమును సృజించు చున్నారు. శాసన సభ్యులు ప్రిజల విషయములో ఏ ఉద్యోగినైనా కలుసుకొని వెళ్ళిన వెంటనే ఆయన లేనిపోని మాటలు మాట్లాడిప్రభుత్వంపై, శాసన సభ్యులపై ప్రజలలో భేదభావాలను,విరోధ భావమును పుట్టించుచున్నారు. ప్రజలతో సహకరించి బాధ్యతతో మాట్లాడే ఉద్యోగులు చాలా తక్కువగా ఉన్నారు. శాసన సభ్యుని యొక్క, మంత్రియొక్క మర్యాదను వారు నిలుపుటలేదు. కాబట్టి ప్రభుత్వ ఉద్యోగులలోని ఈ భావమును తొలగించుటకు తగిన చర్య తీసికొనవలయును.

ముఖ్యమంత్రిగారు చాలా పట్టుదలగల స్వభావం గలవారు. తుంగభద్ర హై లెవెల్ కాల్వను, నందికొండ ప్రాజెక్టును సాధించారు. రాయలసీమ కరువు ప్రాంతమనే విషయం అందరికి విదితమే. ఈ సంవత్సరం తుంగభద్ర ఎగువ కాల్వకు కేటాయించిన 40 లక్షల మొత్తం చూచినప్పుడు చాలా ఆశాభంగం కలిగింది. 26 కోట్ల ప్రాజెక్టుకు ఈ విధంగా కొన్ని లక్షలు మాత్రమే ఖర్చుచేస్తూ వచ్చిన అది ఎన్ని సంవత్సరములకు పూర్తి అవుతుందో తెలియదు. ఈ ప్రాజెక్టు

రాయలసీమకు ప్రాణంవంటిది. ఆ విషయమును దృష్టిలో పెట్టుకొని పబ్బు ఎక్కువగా కేటాయించి త్వరగా ప్రాజెక్టును పూర్తి చేయించుతారని ఆశిస్తున్నాను. ముఖ్యమంత్రి చేస్తున్న కృషితో మంత్రివర్గం సహకరించి వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల స్థాపనను, వ్యవసాయాభివృద్ధిని చేయవలయును. చిన్న చిన్న కుటీర పరిశ్రమలను విస్తృతం చేయాలనే సంకల్పం ప్రభుత్వానికి ఉన్నది. కాని కావలసిన ఆర్థిక స్తోమతు ప్రజలలో లేనందున ప్రభుత్వం ఆర్థిక సహాయంచేసి అభివృద్ధి చేయవలయును. All India Khadi and Village Industries Board ద్వారా అభివృద్ధిచెందేవాటివల్ల సంపూర్ణముగ నిరుద్యోగమును రూపుమాప సాధ్యంకాదు. కాబట్టి ప్రతి గ్రామములోనూ కుటీర పరిశ్రమలు వృద్ధిచెందిననాడే ఈ నిరుద్యోగ సమస్య తీరుతుంది. అందుకు చిన్న పరిశ్రమలకు ప్రత్యేకంగా ఒక మంత్రిని నియమించడం చాలా సంతోషంగా ఉన్నది. వారు పట్టుదలతో పనిచేసే యువకులు.

ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజ సంపద విస్తారంగా వున్నది. సమగ్రమైన పథకాలను రూపొందించి పరిశ్రమలను స్థాపించాలి. లక్షలకొలది ప్రతి సంవత్సరం తయారౌతున్న విద్యావంతులను ఆ పరిశ్రమలలో ఉపయోగించుకోవాలి. ఈ విధంగా మన రాష్ట్రం యొక్క సంపద, ఔన్నత్యము, కీర్తి శ్రీ సంజీవరెడ్డిగారి నాయకత్వంలో ఇనుమడించగలదని ఆశిస్తున్నాను. అటువంటి ప్రయత్నంలో ప్రభుత్వ యంత్రాంగము, ప్రజలు సహకరించి కృషిచేస్తారని నమ్ముచున్నాను.

శ్రీ టి. హయగ్రీవాచారి (ధర్మసాగర్) : అధ్యక్షా! ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన ఈ డిమాండును నేను ఆమోదిస్తూ నిన్న వారుచేసిన ఉపన్యాసములోని కొన్ని భాగముల గురించి ఇప్పుడు మాట్లాడదలచుకొన్నాను.

తెలంగాణా ఉద్యోగస్తుల గురించి వారు మాట్లాడుతూ "వారికి ఇబ్బందులు ఎక్కువగా లేవు, రంగారెడ్డిగారు ఒకటి రెండు విషయములను మా దృష్టికి తెస్తే వాటిని పరిష్కరించాము' అని చెప్పారు. కాని నేను ఉపాధ్యాయులను గురించి వారికి మనవిచేయదలచాను. 20 వేలమంది తెలంగాణా ఉపాధ్యాయులు ఒక సంఘముగా ఏర్పాటయి ముఖ్యమంత్రిగారి ప్రారంభోత్సవముతోనే ఒక మహాసభను జరిపి కొన్ని సమస్యలను వారికి తెల్పుకొన్నారు. 9, 10 నెలలయినా ఆ సమస్యలు పరిష్కరింపబడలేదు. ఇప్పటికైనా ముఖ్యమంత్రిగారు, విద్యామంత్రిగారు వాటిని ఆలోచించి, త్వరగా పరిష్కరించితే, తెలంగాణాలో కొందరు అశాంతిని రెచ్చకొడుతున్నారనే మాటకు ఆస్కారము లేకుండా పోతుంది. కొందరు రాజకీయ ప్రయోజనాలకోసం అశాంతిని రెచ్చకొట్టవచ్చును, రెచ్చకొట్టక పోవచ్చును. ఉన్న సమస్యలను పరిష్కరించి వాటిని తీర్చి వేసినట్లయితే, అశాంతిని

రెచ్చకొట్టటం సాధ్యంకాదు. ఉపాధ్యాయులకు విద్యాశాఖ మంత్రిగారు ఇంటర్వ్యూ కూడా ఇవ్వకపోతే వారికి అసంతృప్తి కల్గటం అసహజం కాదు.

"బోర్డు తగిలించటానికికూడా చోటులేనిచోట తెలంగాణాలో కాలేజీలు పెట్టా"రని ముఖ్యమంత్రిగారు, విద్యాశాఖ మంత్రిగారు శాసనసభలోను, ఇతర చోట్లకూడా చాలా హేళనగా మాట్లాడారు. ఇటువంటి మాటలు అశాంతిని రెచ్చ కొట్టటానికే పనికివస్తాయని మనవిచేస్తున్నాను. ఆ కాలేజీలను అభివృద్ధిపరచవలసిన బాధ్యత ఈ ప్రభుత్వముమీద వుంది. మన బడ్జెటులో ఎడ్యుకేషన్ పద్దులో unspent balance గా ఉన్న 50 లక్షలను ఖమ్మం, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, నల్గొండ ప్రాంతాలలోని కాలేజీలకోసము, వాటి భవనాలకోసం ఖర్చుపెట్టవలసిన బాధ్యత ఈ ప్రభుత్వమునకు వుంది. అలా చేస్తే ఎవరికీ ఏ విధమైన బాధ వుండ టానికి ఆస్కారము వుండదు.

వరంగల్లులోని ఆయుర్వేద కళాశాల గురించి చెప్పారు. శ్రీ మెహిది నవాజ్‌జంగ్ ఆరోగ్యశాఖ మంత్రిగా వున్నప్పుడు వారే 30 వేల రూపాయలు ఇచ్చి దానికి ప్రారంభోత్సవము చేశారు. అది ప్రభుత్వమునకు తెలియకుండా, ప్రభుత్వ మునకు సంబంధించకుండా చేయబడింది కాదు. ఒక స్పెషల్ ఆఫీసర్ అప్పటి మంత్రివర్గములో ఆలోచించి 15 వేల రూ.లకు డిస్ట్రిక్టుబోర్డునుండి ఇవ్వాలనిసిఫార్సు చేశారు. దానిని ఎక్స్ప్రెస్‌గారు మంజూరుచేశారు. మద్రాసులో శ్రీ రాజగోపాలా చారి హయాములో డిస్ట్రిక్టుబోర్డు డబ్బు దేనికి ఖర్చుపెట్టరాదని అన్నదానికి దీనికి సంబంధంలేదు. ఇంకో రూపంగానైనా దానిని పూర్తిచేయాలి. ప్రభుత్వము 30 వేల రూ. లను ఇచ్చింది. ఆ కాలేజికి మంచి బిల్డింగులుకూడా వున్నాయి. కాని, ఏఆధారము, ఏ ఆస్కారము లేకుండా, గుడిసెలలో కాలేజీని పెట్టటం జరుగలేదు. 50 వేల రూ. ల ఆస్తి దాని క్రింద వున్నది 1st flour పూర్తయింది. 30 మంది 2nd year students, 40 మంది 1st year students చేర్చుకోబడ్డారు. యింకా 60 వేల రూపాయలు దానికి కావాలని స్పెషల్ ఆఫీసర్ తమ రిపోర్టులో తెలియ చేశారు. బడ్జెటులో unspent balance గా వున్న డబ్బునుండి ఈ 60 వేలను ఎందుకు ఇవ్వకూడదని నేను వారిని ప్రశ్నిస్తున్నాను. ఆయుర్వేద కళాశాలలు హైదరాబాదులో ఒకటి, వరంగల్లులో ఒకటి వున్నవి. వరంగల్లు కాలేజీకి 15 వేల రూపాయలు డిస్ట్రిక్టుబోర్డునుండి, 50 వేలు నల్గొండ డిస్ట్రిక్టుబోర్డు ఫండునుండి ఇచ్చారు. పోయిన ప్రభుత్వం మంజూరుచేసినదానిని ఈ ప్రభుత్వం త్రోసివేయటం మంచిది కాదని మనవి చేస్తున్నాను. దాని అభివృద్ధికి కృషిచేస్తామని నిన్న ముఖ్య మంత్రిగారు చెప్పారు కనుక వెంటనే 60 వేల రూపాయలు దానికి ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

ఇంజనీరింగ్ కాలేజి గురించి వారు మాట్లాడుతూ దానిని వరంగల్లులో పెడతామని తెలియచేశారు. తెలియకుండా సంతకాలు చేసినవారు చాలమంది వున్నారని వారు చెప్పారు. తెలియకుండా ఎవరూ సంతకాలు చేయలేదని నేను మనవిచేస్తున్నాను. దానిని గురించి రెండు, మూడు సంవత్సరాలనుండి కరస్పాండెన్స్ నడుస్తున్నది. ఇప్పటికి మూడు కాలేజీలు వున్నాయి.

1. Highly Technical Institute.
2. Centrally Sponsored Engineering College.

దానిని లక్ష్మణస్వామి మొదలియార్ సదరన్ జోనల్ కమిటీలో సిఫార్సుచేశారు. మూడవది హైదరాబాదు యూనివర్శిటీ క్రింద వున్నది. ఈ కాలేజీల పరిస్థితి అందరకు స్పష్టంగా తెలుసును. మొత్తం 116 మంది సంతకాలు చేశారు. నరోత్తమరెడ్డి మొదలైన 12 మంది **M. P.** లు కూడా వున్నారు. సదుద్దేశ్యంతోనే సంతకాలు చేయబడ్డాయి. అక్కడ కాలేజి పెడతామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. స్థానికంగా భవనాలు వున్నాయి, ముఖ్యమంత్రిగారితోను, విద్యాశాఖ మంత్రిగారితోను మాట్లాడాము. కర్నూలులో పెట్టుటకు మహబూబ్‌నగర్ లోని కొంతమంది సభ్యులు మొదట సంతకాలు చేశారు. మా క్లాసును మరింత బలపర్చటానికి సదుద్దేశ్యంతోనే సంతకాలను చేశాము. ఈ కాలేజీ గురించి ఎవరు మాట్లాడుతున్నా రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతున్నారని అనుకోకుండా దానిని పరిష్కరిస్తే బాగుంటుందని, అభివృద్ధిచేస్తే బాగుంటుందని, **unspent** గా వున్న డబ్బుతో ఈ కాలేజీని డెవలప్ చేయాలని, 20 వేలమంది టీచర్సుకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తూ ఇంతటితో సెలవుతీసుకొంటున్నాను.

Sri S. Ranganadha Mudaliar (*Ramakarishnarajupeta*) : Mr. Speaker, Sir. I wish to speak only about matters of vital importance, about a few classes of public servants who have not been able to draw the requisite attention of the Government. I want to focus the attention of the Government to these officers in as much as they are being treated as a sort of step-children by the Government. The position of the Assistant Public Prosecutors--whom I shall refer to as A. P. Ps. for the sake of brevity—is nothing short of the pitiable. These are Law Graduates and they are recruited as A. P. Ps. after three years' practice at the Bar. Three years' practice is insisted as a primary qualification and after selection they are placed on the salary scale of Rs. 150-5-200.

Side by side, another set of Law Graduates are being recruited as Judicial Sub-Magistrates. In regard to these people only two years' practice at the Bar is considered sufficient and they are started on a

salary scale of Rs. 200-10-300. Thus, we see the maximum salary which an A. P. P. can draw is Rs. 200/- which is the initial salary of a Judicial Sub-Magistrate. I do not see any reason why this sort of discrimination should be shown in regard to these officers who start life with practically the same qualifications. It is rather anomolous that one Law Graduate who happens to start life as A. P. P. should end at Rs. 200, while a similar Law Graduate with less experience at the Bar should be started at Rs. 200 and allowed to go on prospering with increased scale of pay.

The prospects of the A. P. Ps. are also equally bad. They find themselves in a blind lane. There is absolutely no scope for their promotion or for transfer to other departments. They may get promoted to the First Grade but such chances are few and far between. So much so, they once start as A. P. Ps. and end their lives as A. P. Ps. But the prospects of the other set of Law Graduates who are recruited as Judicial Sub-Magistrates are different. Twenty per cent of them are eligible to be appointed as District Munsifs. In as much as these Judicial Sub-Magistrates have been placed in the gazetted ranks, certain percentage of the A. P. Ps. should also be transferred and appointed as sub-magistrates so that they may have a chance in life for future promotion. At present, once an A. P. P. is always an A. P. P. It is a misfortune that this discrimination not only with regard to promotion as District Munsifs but also with regard to the unhappy difference in scales of pay of the A. P. Ps. and the Judicial Sub-Magistrates has brought a sense of frustration, among these helpless and much-worked public servants. The work of an A. P. P. is very arduous — both intellectually and physically. These officers have to do rapid touring by trains or buses and their work is not confined to merely conduct of criminal cases before the courts but they have also to do office work, by way of giving opinions in regard to complicated and difficult cases. They have to prepare charge-sheets and they have to peruse case-diaries and case records. They have also to give opinion as to whether in a particular case charge-sheet is desirable to be filed or there is a ground for revision or a ground for filing appeals, etc. Such a lot of work is being done by these public servants but there is no recognition of their work.

Further, these Judicial Sub-Magistrates are placed in gazetted rank and they are eligible for appointment as District Munsiffs and they are independent of the Executive. They are subject only to the control of the High Court, whereas these A. P. Ps. have to be always under the dual control of the D. S. P. and the District Magistrate in matters of promotion and transfers and discipline.

15th March, 1958]

Therefore, my submission is that this discrimination should be put an end to and the A. P. Ps. must be placed on the same scale of pay as the Judicial Sub-Magistrates, i. e. on the scale of Rs. 200-10-300

Sri N. Sanjiva Reddi : I would like to point out that the A.P. Ps. also are entitled to being taken as Munsiff-Magistrates. They too have the advantage of hoping to become Munsiff-Magistrates. All Sub—Magistrates do not become immediately Munsiff Magistrates. They have got a quota and the A. P. Ps. also get their quota, for promotion.

Sri S. Ranganadha Mudaliar : I may submit to the hon. Chief Minister that of late, the policy of the High Court seems to be to confine promotions only to Judicial Sub-Magistrates and I also understand that there is likely to be some change in the policy of the High Court in regard to the A. P. Ps. That is, the A. P. Ps. also are likely to be interviewed for appointment as Sub-magistrates, and some thing is being done for these people. But the most important thing to day is about the scales of their salary. Why should they not be placed on the same scale of pay as that of the Sub-magistrates viz., Rs. 200-10-300?

In this connection, I may invite the attention of the hon. Chief Minister to his answers to questions No. 470 and 471 put to him on the floor of the Andhra Assembly at Kurnool, and the hon. Chief Minister as the Deputy Chief Minister, then said that the question of revision of the salary of the A. P. Ps. was under consideration of the Government. It is nearly 24 months since that statement was made and high hopes have been so far entertained. But our hopes were all blasted recently by the answer given by the hon. Law Minister of Andhra Pradesh on 27–2–1958 to the question put by hon. Sri M. Rajeswara Rao. The question was : "whether there is any proposal to enhance the salaries of the Assistant Public Prosecutors in the State", and the hon. Law Minister said that there was no such proposal. Such an wnswer is not only disheartening but is highly disappointing. It has increased the frustration of the A. P. Ps. hundred-fold. Therefore, I request the hon. Chief Minister to look into this matter urgently and do something.

In this connection, I may invite the attention of the hon. Chief Minister to the Resolutions passed and adopted at the Third Annual Conference of Assistant Public Prosecutors, Andhra Pradesh, held in Hyderabad last December, i.e. on 29-12-1957. I will read these resolutions and I request the hon. Chief Minister to hear :

1. This conference resolves to request the Government to revise the scales of pay of Assistant Public Prosecutors as follows :—

Grade I – Rs. 300–50/2–500

Grade II – Rs. 200-10—300.

2. This Conference resolves to request the Government to Gazette the posts of A.P.Ps., Grades I & II, as has been done in the case of Judicial Second Class Magistrates.

3. This Conference resolves to request the Government to reserve 20% of the posts of District Munsiffs for the A.P.Ps. and show them as promotion posts as has been done in the case of Judicial Second Class Magistrates.

4. This Conference resolves to request the Government to consider the case of A.P.Ps. who acted as temporary District Munsiffs and absorb them as District Munsiffs.

5. This Conference resolves to request 50% of the posts of the Judical Second Class Magistrates to be reserved and filled up by promotion by transfer of services from among A. P. Ps. Grade II.

6. This Conference resolves to request the Government to extend the system of A. P. Ps. to Telangana area.

7. This conference resolves to request the Government to constitute a separate Department of Public Prosecutors with a Director as its Head and make the posts of Public Prosecutors salaried posts and promote A. P. Ps. to those posts.

8. This Conference resolves to request the Government to maintain the District as a unit for recruitment and transfer of A. P. Ps.

9. This Conference resolves to request the Government to permit the Police Prosecuting Officers and Assistant Police Prosecuting Officers' working in Telangana area to enrol themselves as members of the Association of Public Prosecutors".

These are some of the demands made at the Conference of A. P. Ps. and these demands are legitimate, which require immediate attention of the Government.

There is one small matter with regard to these short-hand reporters who are attached to the Short-hand Bureau. People in the world are not aware of the existence of these persons. These people were recruited as sub-inspectors and were being side-tracked into the short-hand bureau. While all other Sub-inspectors would have a chance to become gazetted officers, these short-hand reporting Sub-inspectors have to end their life as Sub-inspectors.

I see that every time the Assembly meets, some police reporters are deputed here for reporting the proceedings of this House, and they seem to be very experienced men. I request the Government to see why some of them atleast should not be absorbed in the Legislature Secretariat and a chance of promotion given to them when vacancies arise. Sir, this is an urgent matter and I request the hon. Chief Minister to look into this matter and help these police reporters who are so helpless.

శ్రీ బి. వి. శివయ్య (మార్టూరు) : అధ్యక్షా! మనం ప్రజాస్వామిక వ్యవస్థ ద్వారా ప్రజలను సేవించాలని, దేశాన్ని పునర్నిర్మించాలని పరిపాలన సాగించు కొంటున్నాము. అంతేకాదు. మనం ప్రతి సంవత్సరం వేసుకునే Budget లో కూడా ఈ పరిపాలనా వ్యవస్థను ఇకముందు కూడా బలపరచాలని, ఇకముందుకూడా అభివృద్ధి చెందాలనే ధృక్పథంతో మనం ఆలోచించడం ఎంతైనా అవసరమై ఉంది. శాసనసభ్యులు అక్కడ ఆ కార్యక్రమం చేయాలి, ఇక్కడ ఈ కార్యక్రమం చేయాలి, ఆ పనిచేసి ఉండినట్లయితే బాగుండేదని సలహా ఇవ్వడం, లేకపోతే విమర్శలు చేయడం అనే ధోరణిలో కనిపిస్తోంది కాని లక్ష్యంలో మాత్రం విశిష్టత కనిపించడంలేదు. ప్రజాస్వామిక యంత్రాంగం నడపడం చాలా కష్టమైన పని. మహాశయుడు అబ్రహాం లింకన్ చెప్పినట్లు "Democracy is the form of Government by the Government, for the Government of the people" అని ముక్త సరిగా మూడు మాటల్లో చెప్పడం సహజం.

Sri N. Sanjeeva Reddy : It is not for the Government; it is for the people.

శ్రీ బి. వి. శివయ్య : Yes, It is the Government of the people, by the people, for the people. ఈ ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రతి మనిషికి సంపూర్ణమైన హక్కులుంటాయి, విమర్శ చేసే హక్కులుంటాయి. ఆ విమర్శను ఎంతో ఓర్పుతోను, సౌజన్యంతోను, spirit of accommodation తోను స్వీకరించిననాడే ఈ ప్రజాస్వామికం జయప్రదమౌతుందని మన నాయకులు, ఇతర ప్రజాస్వామిక పరిపాలనలో అనుభవం ఉన్నవారు చెబుతున్నారు. ప్రజాస్వామిక పద్ధతిలో పరిపాలన చేస్తున్నారంటే ruling party, minority party మీద ప్రభుత్వం చేస్తోందనే భావం ఎక్కడా కలిగించరాదు. మైనారిటీలకు కానీ, ఇతర వర్గాలకు కానీ ఒక విశ్వాసాన్ని కలిగించాలి. అందరికీ కూడా సమానమైన హక్కులున్నాయి. విమర్శించే హక్కు ఉంది, ప్రభుత్వ polocies ను చర్చించే అవకాశం ఉంది. ఈలాంటి అవకాశాలను కలిగించినపుడే ప్రజాస్వామిక పద్ధతిలో విశ్వాసం పెంపొందుతుంది. తెలంగాణా వారి హక్కులకు ఏదో భంగం కలుగుతోందని, వారికి అన్యాయం జరుగుతోందని వారు విమర్శ చేసినంతమాత్రాన, వారిని ఏవగించుకోవడం ప్రజాస్వామికం అనిపించుకోదు. ఆంధ్రరాష్ట్రం రాక పూర్వం రాయలసీమవారు కూడా తమకు ప్రత్యేక రాష్ట్రం కావాలని, ఆంధ్రలో (సర్కారువారితో) కలిస్తే తమను నిర్లక్ష్యం చేస్తారని, తమకు కొన్ని surities కావాలని కోరారు. దాని ఫలితంగానే శ్రీబాగ్ ఒప్పందం (పెద్ద మనుష్యుల ఒడంబడిక) జరిగింది. ఆంధ్రరాష్ట్రమేర్పడ్డాక దానిని అమలు జరపాలని రాయలసీమవారు పట్టుపట్టటం కూడా జరిగింది. అదేవిధంగా తెలంగాణావారు, అభివృద్ధి

చెందిన ఆంధ్రరాష్ట్రంలో చేరితే ఆంధ్రులు తమను నిర్లక్ష్యం చేస్తారనే భయంతో కొన్ని surities కావాలని కోరి ఒక పెద్ద మనుష్యుల ఒడంబడిక చేసుకొన్నారు. కాబట్టి, ఆ ఒప్పందంప్రకారం వారికి ఇచ్చిన surities అన్నీ అమలు జరుపవలసిన బాధ్యత ఆంధ్రులపైవుంది. అప్పుడు ఇచ్చిన surities అన్నింటినీ తు. చ. తప్ప కుండా అమలు జరిపి తెలంగాణా ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకోవడం ఎంతైనా అవసరమని, ఆవిధంగా ప్రతిష్ఠను సంపాదించుకోవడం మంచిదని మనవి చేస్తున్నాను.

Land reforms గురించి, నేను చెప్పవలసి ఉన్నది. రైతులను ఏదో పులి వ్యూహంలో మేకలవలె చెయ్యవద్దని చెబుతున్నాను భూసంస్కరణలు తెస్తామనో, తేమనో, ఏదో ఒకటి ఖచ్చితంగా చెప్పాలి.

"ప్రస్తుతము ఈ పరిణామికా కాలంలో తేదలచుకోలేదని, ఇది ఆహారో త్పత్తికి దెబ్బతీస్తుందని, ఇటువంటప్పుడు ఇది చాల ప్రమాదకరమని", ఈ రకంగా మంత్రివర్గంలోనే, భేదాభిప్రాయాలు ఉండడంవల్ల, శాసన సభ్యులలో "వీళ్లు ఏదో ఒప్పందం కుదుర్చుకొని మాట్లాడుతున్నారా? లేక Concrete proposals లేక మాట్లాడుతున్నారా!" అనే అనుమానం కలుగుతున్నది 1957–58 budget ను ప్రవేశపెడుతూ శ్రీ కళా వెంకటావ్రుగారు "The question of undertaking further measures of land reform is now under the active consideration of the Government and it will become law in the coming budget year." అన్నారు.

ఈ budget అయిపోనా కూడ, ఇంతవరకు దానిని శాసనం చెయ్యలేదు, కనీసం Bill రూపంగా కూడ రాలేదు.

మిస్టరు స్పీకరు : "టైము" చాలా అయిపోయింది కూర్చోండి.

శ్రీ జె. ఆనందరావు (మెట్‌పల్లి) అధ్యక్షా ! ఈ demand పై specific గా 2, 3 విషయాల గురించి మాట్లాడ దలచుకున్నాను

Small Savings Scheme గురించి ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు సాధ్య మైనంత వరకు నిర్బంధముగ వసూలు చేయ్యమని, కలిగిన వాళ్ళ వద్దనుంచే స్వీక రిస్తామని హామీ ఇచ్చారు. ఆ తరువాత, మా జిల్లాలో అన్ని పార్టీల వారము Collector గారి దగ్గర సమావేశమై, బీద ప్రజానీకాన్ని మినహాయించి ఇచ్చుకో గలిగిన వాళ్ళ వద్దనుంచే వసూలుచేసే పద్ధతిని ఆరంభించాలని తరువాత 20/-రూ పైన శిస్తుచెల్లించే వారిదగ్గర, రూపాయికి రు. 0-5-4చొప్పున, రూ 50/-పైనచెల్లించే వారినుంచి రూపాయలు 0.80 చొప్పున రూ. 100/- పైన చెల్లించే వారినుంచి రూపాయికి రూపాయి చొప్పున, ఈ రకంగా వసూలు చెయ్యాలని నిర్ణయించాము. ఈ రూ. -/5/4 చొప్పున వసూలు చేస్తే, కొంత మంది రూ. 6/8/-,

15th March, 1958]

రూ. 7/4/-, రూ. 9/12/-, ఇవ్వవలసి వచ్చింది కాని Small Savings Certificate ను, ఏదో ఒక round figure చేసి ఇస్తేనే తప్ప, ఆ Ticket తీసుకోవ డానికి వీలు ఉండదు. ఈ రకంగా చిల్లర ఇస్తే మధ్య పటేలు, పట్వారీలు కాజేసే పరిస్థితులు ఏర్పడుతవి. గనుక రెండవపద్ధతికి మార్చాలని, తిరిగి మళ్ళీ అందరమూ సమావేశమై ఇంకొక నిర్ణయానికి వచ్చాము. దానిని Collector గారు కూడ ఒప్పుకున్నారు. దానినే అమలు జరుపుతామని చెప్పి కూడ, ఇప్పటి వరకు ఏమీ చెయ్యలేక పోయారు. వారు మొదట జారీ చేసిన "మురాసిలా" ప్రకారంగానే వసూలు చేస్తున్నారు. మా నిర్ణయాలను ఆచరణలో పెట్టమని ఎంత చెప్పినా వారు వినలేదు.

ఈ వసూలు పద్ధతిలో కొన్ని కొన్ని అక్రమములు అవలంబించ బడ్డాయి. Grain Bank System అక్కడి గ్రామాలలో ఉన్నది. సహకార సంఘాలను ఏర్పాటుచేసి, రైతులవద్ద నుంచి కొంత ధాన్యాన్ని వసూలుచేసి, దానిని అక్కడ జమకట్టి, తిరిగి వాళ్ళ సౌకర్యాలకే ఉపయోగపడే లాగు చేశాము. ప్రతి రైతు తన రాబడి దామాషాను బట్టి ఇంత ఇచ్చుకోవాలని ఒక నిర్ణయము చేశాము. ఈ ధాన్యాన్నే, Small Savings Scheme క్రింద వసూలు చెయ్యాలని, అక్కడి Tahasildar గారి కోరిక. ఇది తగదని ఎన్నోసార్లు వారికి చెప్పాము. ఇందు మూలకంగా అక్కడి సహకార సంఘాలు సక్రమముగా పనిచేయడము లేదు. ఎంత చెప్పినా వినకుండా, ఈ ధాన్యాన్ని పొదుపు ఉద్యమము క్రింద జమ కట్టడం జరిగింది. ఆ కారణం చేత ఈనాడు ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలవారు వారి కోటా, పూర్తిచేశారని వాళ్లకు ఏవో, కొన్ని compliments ఇస్తున్నారు. ఈపద్ధతి ఎంతవరకు సరియైనదో, సమాధానం చెప్పాలని కోరుతున్నాను. వాళ్ళదగ్గరనుంచి ధాన్యరూపంలో వసూలు చెయ్యడం మొదటి తప్పు, వసూలుచేసి వాళ్ల సౌకర్యాలకే ఇస్తామని అబద్ధము ఆడి, పొదుపు ఉద్య మము క్రింద జమగట్టడము రెండవ తప్పు. ఈనాడు ఆ వసూలు చేసిన ధాన్యపు లెక్క అస్తవ్యస్తంగా ఉన్నది. దానిలో సగభాగం అక్కడ ఉన్న పెద్దలే కాజేస్తున్నారు. ఈవిధంగాచేస్తూ, ఆ కొరతను పేదరైతాంగములో వారిపేర్ల మీదవ్రాసి, తిరిగి వారివద్దనుంచి నిర్బంధంగా, తప్పనిసరిగా, Inspectors వెళ్లి వసూలు చేస్తూ ఉన్నారు. కొన్ని సందర్భాలలో ఒక రైతు తన అవసరానికి ఏదో 4 కుంచాల ధాన్యాన్ని తీసుకుంటే, తిరిగి ఆ రైతువద్దనుంచి ఒక పల్లా వసూలు చేస్తున్నారు. ఎందుకు ఈ విధంగా వసూలు చేస్తున్నారని అడిగితే, ఏదో Tax లు ఎక్కువైనాయని చెప్పి, వారిని మోసపుచ్చి వసూలు చేస్తున్నారు. అట్లాగ వసూలు చేసినా కూడ, వాళ్లు పాపము ఇస్తూనే ఉన్నారు. నా నియోజకవర్గంలో బొమ్మెర, కాసారం మొదలైన గ్రామాలలో, కొంతమంది పెద్దలనుంచి వసూలు

చెయ్యడమే లేదు. ఎక్కడికి వెళ్లినా ఈ హరిజనులు, కమ్మరి, కుమ్మరి మొదలైన వారు, "మమ్ములను ఈ విధంగా నిర్బంధించి వసూలు చేస్తున్నారు" అని గోల పెడుతున్నారు. ఇవన్నీ కూడ Tahasildar గారి దృష్టికి తేబడ్డాయి. ఈ విషయా లన్నింటికి సరియైన సమాధానం యివ్వాలని అడుగుతున్నాను.

ఇంకొక విషయం ఏమంటే, "రైతు ఎకరానికి, ఇన్ని రూపాయలు ఇస్తేనే, ఇన్ని నీళ్లు వదులుతాము" అని అంటున్నారు. ఆ విధంగా వసూలు చేసిన డబ్బును Small Savings Scheme క్రింద జమ గట్టుతున్నారు, ఇంత డబ్బు ఇస్తేనే, నీళ్లు వొదులుతామని నిర్బంధం పెడుతున్నారు. ఈ విధంగా వసూలుచేసి, ఘనంగా లెక్కలు చూపిస్తున్నారు. ఈ విధంగాచేస్తే ప్రజలనుండి దూరము అయి పోవడమే గాని, మరేమీ కాదు.

ఇక రెండవ విషయం, కరీంనగర్ జిల్లాలోని, ఒక గ్రామములో ఒక చెరువు ఉన్నది. ఆ చెరువు క్రింద 350 ఎకరాలు భూమిని అక్కడి రైతులు సేద్యం చేస్తూ ఉన్నారు. కాని అక్కడ ఉన్నటువంటి పెద్ద భూస్వామి, "చొక్కా రావుగారు" అక్రమంగా, పేదరైతాంగాన్ని మోసబుచ్చి, ఆభూమిని పోరంబోకని తన పేరట పట్టాచేయించుకున్నాడు. ఆ ప్రదేశంలో గండిపడినప్పుడు దానిని మర మ్మతు చేయాలని ఎన్ని దరఖాస్తులు పెట్టినా ఏమీ కాలేదు. దాని మరమ్మతుచేసే సందర్భంలో ఇక్కడ, జె. వి. నరసింగరావుగారి దగ్గర పైరవి అవుతుంటే ఆ భూస్వామి చొక్కారావుగారు, దానిని మరమ్మత్తు చెయ్యడానికి వీలులేదని అడ్డు పడుతూ వచ్చారు. ఎంతకూ ఏమీ కాకపోతే, అక్కడి ప్రజలే కష్టపడి, దానిని బాగు చేసుకున్నారు. మంత్రి, మొహిది నవాజ్ జంగ్ గారు కూడ వచ్చి దానిని చూచి, ఇది సక్రమంగానే చేశారని, ప్రభుత్వం వారిని ఇబ్బంది పెట్టకుండా చేస్తున్నారు, కాబట్టి ఏదో చెయ్య నియ్యండని చెప్పారు. ఏదో పార్టీ కక్షలు పెట్టుకొని, ఇది అక్రమము అని, పదే పదే చెప్పేవాళ్లు కూడ చాలమంది ఉన్నారు. శ్రీ బి. రామకృష్ణారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఈవిషయం వారి వద్దకు విచారణకు వచ్చింది. ఈసందర్భంలోవారు ఒక వకీలును ఏర్పరచి, ఒక సారిజరిగిన చర్చ అంతా విన్నారు. తరువాత ఆ case, pending లో ఉంచబడింది.

"నిదానంగా ఇరుపక్షాలవారి వాదన విన్నతరువాత తీర్పు చెబుతాను" అని శ్రీ రామకృష్ణరావుగారు హామీ యిచ్చారు. ఇంతలో ఆంధ్రప్రదేశ్ వచ్చింది, ఆ ముఖ్యమంత్రిగారి నుండి మన ముఖ్యమంత్రిగారి దగ్గరకు వచ్చిన తరువాత స్వయముగా నోటీసు లిచ్చి రప్పించుకొని ఆర్గ్యుమెంట్ విని పరిష్కారం చేయ వలసివుండె. కాని ఆవిధంగా వారు చేయక, ఆంధ్ర రూల్సు వర్తించాలనే సాకుతో టెక్నికల్ ఆక్షేపణచేసి, శ్రీ జె. వి. నరసింగరావు గారిని పంపించారు.

(శ్రీ) జె. వి. నరసింగరావుగారు ఇరిగేషను మంత్రి అయినప్పటికీ దీనితో బాగా సంబంధం వున్నవారు; ఇక్కడి భూస్వామికి దగ్గర బంధువులు. ఫైలు చేసినవారు, వారి గ్రూపుకి సంబంధించిన వారు, హైదరాబాదు అసెంబ్లీ వుండగా ఒక కమిటె వేశారు. దానిలో సీనియర్ రివిన్యూబోర్డు మెంబరు శ్రీ సుబ్బారావుగారు చాలా తెలివిగలవారు, చాలా అర్హతలుకల పెద్ద రివిన్యూ ఆఫీసరు. ఆయన స్వయముగా వెళ్లి spot enquiry చేసి 30 పుటల రిపోర్టు వ్రాశారు. "ఇది పార్టీ రాజకీయాలకు అతీతంగా వుండాలి. ఇది కమ్యూనిస్టు - కాంగ్రెసు సమస్యకాదు. ఇది ప్రజల సమస్య. ఇందులో వుండే ఖారిజ్ ఖాతా పట్టా, కాన్సెల్ చేయించాలి. 350 ఎకరములు, 400 ఎకరములు వుండాలి'' అని ఏ పార్టీకీ చెందని అనుభవజ్ఞులైన రివిన్యూబోర్డు సభ్యులు వ్రాశారు. అన్ని విషయాలు ఆఫీసర్లు వ్రాసిన ఆ రిపోర్టు రైతులకు అనుకూలంగా వున్నది. చూడని ఆఫీసర్లు పై పైన చెవులతో విని వ్రాసిన రిపోర్టు రైతులకు వ్యతిరేకంగానూ, భూస్వాములకు అనుకూలంగానూ వుంది. ఇది యిలావుండగా ముఖ్య మంత్రిగారు ఇరిగేషన్ మంత్రిగారిని పంపించడంవల్ల వారు బంధుపక్షపాతం భూస్వామి పక్షపాతం చూపించారని, నేనేకాదు,జనసామాన్యం అనుకుంటున్నారు. సస్యశ్యామలమైన యీ భూమి, రైతులందరూ బ్రతికేటట్టుగా వుంది. కాబట్టి వారికి అనుకూలంగా చేయాలనే ధోరణికాక వేరే ధోరణి వచ్చింది. ప్రజలతో సంబంధంవుండి వచ్చినవారు కాదు. కనుక పైవాళ్లను చూసుకొని, ఒక Civil Surgeon గా పనిచేశారు. గ్రామంప్రక్కనే చెఱువు వుంది కనుక దానివల్ల ప్రజలు మలేరియాతో బాధపడే ప్రమాదం వుందని Civil Surgeon వలె ఒక వ్రాత వ్రాశారు. "దోమ లెక్కువవుతున్నాయి. ఇది పనికిరాదు'' అని దోమలగూడాలో నివాసం చేసిన మంత్రిగారు ఆ విధంగా వ్రాశారు. "ఇది ప్రజల సమస్యకాదు. కమ్యూనిస్టుపార్టీ రేకెత్తించిన సమస్య. దీంట్లో దోమలు ఎక్కువవుతాయి. 'బీమారు' వచ్చేప్రమాదం వుంది. ఆగండి, ఆ విధముగా వుండాలి'' అని త్రిప్పి వ్రాశారు. దీనికి ముఖ్యమంత్రిగారు సూటిగా సమాధానం యివ్వాలని ప్రశ్నిస్తున్నాను. ఇది పార్టీ రాజకీయాలకు గ్రూపు రాజకీయాలకు అతీతమైన సమస్య. కాంగ్రెస్‌వారిలోనే అధిక సంఖ్యాకులు కోరుతున్నారు కనుక ఆ విధముగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ (నాగర్ కర్నూల్-రిజర్వుడు) : అధ్యక్షా! ఈనాడు మన ఎదుట ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును, బలపరుస్తూ కొన్ని సూచనలుచేయదలచుకున్నాను. ఇంతకు ముందు సోషల్ వెల్ ఫేర్‌కు సంబంధించిన డిమాండు వచ్చినప్పుడు మాటలాడే అవకాశం చిక్కలేదు. కనుక ఆ విషయాలు కొన్ని ముఖ్య మంత్రిగారి దృష్టికి తేవలసివున్నది. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు

తరఫున హరిజన విద్యార్థులకు ఉచిత విద్యార్థి వేతనములు, పుస్తకముల ఖర్చు నిమిత్తం కొంత డబ్బు యివ్వబడుతుంది. కాని ఆచరణలో, పుస్తకములకు కేటాయించిన డబ్బు పరీక్షలు సమీపించే సమయములో జారీచేయ బడినది. దానివల్ల విద్యార్థులకు ఏలాంటి ఉపయోగము లేకుండా పోతుంది. ఆ డబ్బును బడులు తెరువగానే యిచ్చే ఏర్పాట్లు చేయాలని మనవి చేస్తున్నాను. తెలంగాణాలో యిది వరకు Social Services Advisory Boards వుండేవి. ప్రతి సంవత్సరం జిల్లాబడ్జెటు అలాట్మెంటు కాగానే కమిటీలను వేసి ఆకమిటీ సభ్యుల ఎదుట జిల్లాలో జరిగే కార్యక్రమాలపై ప్రతిపాదనలు తీసుకుని వాటిపై వ్యవహారం చేసేవారు.

కాని విశాలాంధ్ర ఏర్పడిన తరువాత ఆ జిల్లా అడ్వయిజరీ బోర్డులున్నాయో లేవో తెలియదు. ఆకమిటీలను పిలవడం లేదు, జిల్లా Bugdet allotments యేమవుతున్నవో కమిటీ సభ్యులకు తెలియటం లేదు. ఆ విధముగా ఆయా జిల్లాలలో హరిజనులకు సంబంధించిన కార్యక్రమాలు సకాలంలో నిర్వహించడానికి వీలులేక పోతున్నది. తిరిగి ఆ కమిటీలు పనిచేసేటట్లు చేయవలసినదిగా కోరుతున్నాను. రెవిన్యూశాఖ తరఫున హరిజనులకు ప్రత్యేకంగా లావనీ భూములను ఇవ్వవలసినదిగా ప్రభుత్వం వారు1950 సంవత్సరంలో 64వ నెంబరు సర్క్యులరు జారీచేశారు. ఉచితంగా యిచ్చిన ఆ భూములకు వెంటనే పట్టాలు యివ్వవలసినదిగా గౌరవనీయులైన శ్రీ రంగారెడ్డిగారు రెవిన్యూశాఖ మంత్రిగా వున్నప్పుడు 14 వ నంబరు గష్తీని జారీచేశారు. వెంటనే పట్టాలు యివ్వనట్లయితే ఆ బాధ్యత తహసీల్దారులపైన యితర అధికారులపైన వుంటుందనివారు తీవ్రంగా ఆగష్తీలో చెప్పారు. కాని గత పది సంవత్సరాలనుండి హరిజనులు దున్నుకుంటున్న భూములకు యింత వరకు పట్టాలులేని కారణంగా వారిపై పెనాల్టీలు విధించడం జరుగుతున్నది. దీని విషయమై ఒక్క నాగర్ కర్నూలు తాలూకాలోనే దాదాపు 3, 4 వేల కేసులున్నాయి. ఒక వంద కేసులైనా deal చేయలేదు లావోనీ కమిటీ సిఫార్సులు కావాలని చెప్పారు. లావోనీ కమిటీవారు కష్టపడి ప్రతి గ్రామానికి వెళ్లి రిపోర్టు వ్రాశారు. కాని అది జిల్లాకు పంపడంగాని, పట్టాలు యివ్వడంగాని జరుగలేదు. ఆ విధముగా చేస్తే అధికారులగురించి ప్రజలలో అసంతృప్తి కలుగుతుంది. కాబట్టి హరిజనులకు అన్యాయాలు జరుగకుండా ఆగష్తీ ప్రకారం పట్టాలు యివ్వాలని జిల్లా అధికారులకు ఆర్డర్లు పంపాలని కోరుతున్నాను. నాగర్కర్నూలు ముస్తెఖర్ పైన ఒక T. A. C. A. (Taluq Agricultural Cooperative Association) వుంది. దానికి ఎన్నికలు జరిగి, కార్యదర్శి మిగతా డైరక్టర్లు ఎన్నుకోబడ్డారు. ఎన్నికయిన కార్యదర్శికి 'జాయిజా' యివ్వడంలేదు. దానినిగురించి ఆ సంబంధమైన మంత్రిగారికి మిగతా అధికారులకు నేనేకాక యితర ప్రతినిధులు ఎన్నిసార్లు మనవి చేసుకున్నా వారికి'జాయిజా' యివ్వడంలేదు. ఆ విషయంకూడా

సహకార శాఖకు సంబంధించిన మంత్రిగారు వెంటనే చర్య తీసుకోవలసినదిగా కోరుతున్నాను. ఎప్పుడయినా మంత్రులు దౌరా వచ్చినప్పుడు తాలూకాలలో వుండే సిబ్బంది దగ్గర నెలసరి వేతనాలలో ఒకటి రెండు రూపాయలు వసూలుచేసే ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ తహశీల్ కచేరి సిబ్బంది, డివిజను కచేరి సిబ్బంది, తదితర కచేరీల సిబ్బంది, "అయ్యో, ఇదేమిటండి? అసలే మా జీతాలు తక్కువని మేము మొత్తుకుంటూవుంటే మంత్రులు వచ్చేటప్పుడు మా చేతులలోనుంచి రెండు మూడు రూపాయలు కోసివేసి వారికి ఏర్పాట్లు చేయడం అన్యాయం, కాబట్టి మీరైనా అధికారులకు తెలియజేయవలసినది" అని చెబుతున్నారు. ఇలాంటివి జరుగుచున్నప్పుడు వారు స్వయముగా చెప్పుకోలేరు. గౌరవ మంత్రులు దౌరాలో వచ్చినప్పుడు తహసీల్దారుగాని, కలెక్టర్లుగాని చేసే ఏర్పాట్లను ఒక దృష్ట్యా చూచి షికాయతులు లేకుండా చేయవలసినదని మనవి చేస్తున్నాను. ఆ యా డిపార్టుమెంటులకు బోర్డులుండి వారు జరిపే కార్యక్రమాలతో ప్రజల ప్రతినిధులకు కొంత సంబంధం కలిగించాలని నిన్న మొన్న జరిగిన చర్చలలో కొంతమంది చెప్పారు. నేను దానితో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. అలాంటి బోర్డు లేనందువల్లనే పోలీసు శాఖ, మరికొన్ని శాఖలు వారియిష్టంవచ్చినట్లు నడవడం, ఎవరో కొందరి షికాయతులు వినడం, మిగతావారివి వినకపోవడం.దానివల్ల ప్రజలలో కొంత అసంతృప్తి కలుగడం జరుగుతున్నది. అలాంటివి లేకుండా చేయాలంటే యిది చాలా మంచి ప్రతిపాదనని నేను భావిస్తున్నాను. మన ముఖ్యమంత్రిగారు దీనిని బాగుగా ఆలోచించి ప్రతి డిపార్టుమెంటుకు తాలూకా స్థాయిలోనూ, జిల్లా స్థాయిలోనూ ప్రజా ప్రతినిధులతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయడానికి పూనుకుంటారని మనవి చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం-జనరల్) : అధ్యక్షా ! Ministers, Heads of States, and State Legislature Demandsను ముఖ్య మంత్రిగారు నిన్న మన ముందు పెట్టారు. ఆయన speech మీద శ్రీ రావి నారాయణరెడ్డి, శ్రీ బి. రత్నసభాపతి మొదలగు వారు కొందరు కొన్ని విమర్శలుచేశారు. వారితో నేను ఏకీభవింప జాలకున్నాను. ఒక leader ఎప్పుడూ technical గానే పోవాలని లేదు. ప్రజలయొక్క pulseను కూడ దృష్టిలో పెట్టుకొని అందరి హృదయాలలో వున్న సందేహాలను తీర్చుతూ చేయవలసిన అవసరము నాయకుని పైన వుంటుంది. వారు ఆ బాధ్యతను చక్కగా నిర్వర్తించుతూ మా సందేహాలను నివారించ గలిగారు. దానికి మేము ముఖ్యమంత్రిగారిని అభినందించు చున్నాము. మీరు కొద్ది సమయము ఇచ్చినందున కొన్ని ముఖ్య విషయములను చెబుతాను. అసెంబ్లీ లైబ్రరీలో సరియైన పుస్తకములు లేకపోవడము నాకు చాల బాధకలిగించినది. ఈ విషయాన్ని సోదరుడు శ్రీ కృష్ణావతారం చెప్పారు. ఏదైన విషయాన్ని study

[14th March, 1958

చేయాలంటే లైబ్రరీకిపోయి పుస్తకము అడిగితే దొరకదు. ఒక Select commitee లో నన్ను ఒక సభ్యురాలుగా వేశారు. దాని కొరకు పుస్తకాలు కావాలని అడిగితే ఎంత వెతికినా ఆ లైబ్రరీలో దొరకలేదు. కనీసము Catalogue అయినా లేదు, వారికి చెపితే త్వరలోనే కేటలాగు తయారు అవుతుందని చెప్పారు. ఇప్పటికైనా తయారైనదో లేదో నాకు తెలియదు. Women's Problems గురించి బొత్తిగా ఒక్క పుస్తకము కూడ లేదు. ఈ విషయము కూడ వారికి చెప్పాను. శ్రద్ధతీసుకొంటారని ఈ లైబ్రరీని పెద్దది చేసి, అవసరమైన పుస్తకాలన్నింటిని తెప్పించి వృద్ధిచేస్తారని ఆశిస్తున్నాను. ఈ లైబ్రరీకి ఎక్కువ డబ్బు కేటాయించవలెను. Legislative level ను ఉన్నత స్థాయిలోనికి తీసుకొని పోవాలని చెప్పిన ముఖ్యమంత్రిగారి అభిప్రాయముతో నేను ఏకీభవిస్తున్నాను. Engineering కళాశాల విషయము వారు చెప్పారు. బయట జరిగిన విషయాలు ఇక్కడ చర్చించవచ్చునా అని ఇంతకుముందు శ్రీరామమూర్తిగారు అన్నారు. ఇక్కడ మనము చర్చచేసే విషయాలన్నీ కొత్త సమస్య లేమీ కావు. ఇంజనీరింగు కళాశాల కావాలని సంతకాలు చేసిన 116 మందిలో నేను వున్నాను. అయితే మా తెలంగాణాకు కళాశాల కావాలనే ఉత్సాహముతో సంతకాలు పెట్టినాము కాని, మాకు అన్ని పూర్తిగా తెలుసును అని, మేము సర్వజ్ఞులమని కాదు. వారు పూర్తిగా విశదము చేశారు. ఒక అనుమానము మాత్రము వస్తున్నది. మా తెలంగాణాకు State College లేకుండా, Central College లేకుండా పోతుందేమోనని అనుమానము వస్తున్నది. State College అయినాసరే తెలంగాణాకు లభించిన చాల సంతోషము. Central sponsored College ఆంధ్ర ప్రదేశ్ కు దక్కే అవకాశం వుంటుంది. అందుచే మరొక పర్యాయము మేము మార్చుకొనిన అభిప్రాయాన్ని గుర్తుంచుకోవాలని వారిని కోరుతున్నాను. అసెంబ్లీలోని M.L.A. లు అందరు రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొనక ప్రజల శ్రేయస్సునే కోరవలెను. మనము ప్రజలనుంచి ఎన్నిక అయివచ్చినాము. నిజముగా ప్రజలు అమాయకులని చెప్పవలసివస్తుంది. వారు విద్య పొందలేక పోయారు. అన్ని విషయాలు తెలుసుకొనే స్థితిలో లేరు. అయినను మనలను వారు ఎన్నుకొని నందులకు వారి శ్రేయస్సుకు మనం కృషి చేయవలెను. ఈబాధ్యత అందరి M.L. A.ల పైన వున్నది. ముఖ్యముగా తరచు ప్రజల వద్దకు పోయి వారి సమస్యలను తెలుసుకొని అవి మంత్రుల దృష్టికి తీసుకొనివచ్చి, వారి ద్వారా మన ప్రజలకు సేవ చేయించవలెను అని సోదరు లందరిని కోరుతున్నాను. ఇక ముఖ్య మంత్రిగారి విషయములో పూర్తిగా ప్రత్యేకముగా కొన్ని compliments వున్నవి. అవి చేయవచ్చునో చేయకూడదో నాకు తెలియదు. కాని వారు administration చాల efficiency తో నడుపుచున్నారు. District లో వున్న ఆఫీసరులు, ప్రజలు

కూడ అంటున్నారు. డా. సంజీవరెడ్డి మన ముఖ్య మంత్రిగా వుండడము మన అదృష్టమని చెప్పక తప్పదు. ఆయన చాల దేశ భక్తి గలిగినవారు. జైలులోవుండి దేశము కొరకు, దేశ స్వాతంత్ర్యముకొరకు చాల పాటుపడిన వ్యక్తులలో వారు ఒకరు, రైతుల నుంచి వచ్చిన వ్యక్తి వారు. అలాంటి వారు మన ముఖ్య మంత్రిగా వుండడము మనం గర్వించదగిన విషయము. కాని విచారించవలసిన విషయము కాదు. అనుమానాలు గాని, సందేహాలు కాని వుండవలసిన అగత్యము లేదు. వారు Administration లో చాల కచ్చితముగా వుంటారని మన M. L. A. లందరికీ తెలిసిన విషయమే. అది ఒక ఆదర్శము. మిగతా మంత్రులు, సభ్యులు ఈ ఆదర్శాన్ని వారి నుంచి నేర్చుకొని, ఇంకా Heads of Departments కూడా నేర్చుకొని వ్యవహరించగలరని ఆశిస్తున్నాను. వ్యక్తిగతమైన సమస్యలకు తావు యివ్వక వారిధర్మాన్ని వారు సక్రమముగా నిర్వర్తించాలని నేను అందరికి మనవి చేస్తున్నాను. "ముఖ్య మంత్రి బెదిరింపులకు లొంగాలా" అని నిన్న అన్నారు. ఆ విషయము నన్ను ఆకర్షించింది. ఆదర్శాలకొరకు, Principle కొరకు నిలబడి ఎవరి బెదిరింపులకు దడవక, లొంగక పనిచేయవలసిన అవసరము వున్నది. వ్యర్థులకు సంబంధించిన సమస్యలకు ప్రాముఖ్యం యివ్వక పోతే" నేను వుంటానో పోతానో, అని భయపడ నవసరం లేదు. సత్యము జయించును. అందుచే 'సత్యమేవ జయతే' అన్నారు. దేశభక్తి అంటే ఒక నిర్వచనం చెప్పవలసి వున్నది. వ్యవసాయ రంగములో రైతు ఎక్కువ ఉత్పత్తి చేయగలిగితే అదే దేశ భక్తి. స్వాతంత్ర్యము సంపాదించుకొన్నాము. కాని ఇంకా దారిద్ర్యము నుంచి స్వాతంత్రమును పొందలేదు. ఇంకా ఎన్నో సమస్యలలో స్వాతంత్ర్యమును పొంద వలసి వున్నది. అదేవిధముగా ఉద్యోగస్థులు వారికి కొన్ని కారణాలవల్ల జరిగిన నష్టాల దృష్ట్యా అపార్థము చేసుకొనక వారి విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించవలెనని కోరుతున్నాను. ప్రాంతీయ అభిమానాలు లేకుండా వుండాలి అని తెలంగాణా సభ్యులకు నేను చెపుతున్నాను. శ్రీగోపాలరెడ్డి బడ్జెటును ప్రవేశపెట్టుతూ ఆనంద భైరవి రాగాన్ని గురించి చెప్పారు. శ్రీ సంజీవరెడ్డి యువకుడు, కర్షకుడు. ఆయన విప్లవాత్మకమైన మార్పులు రాష్ట్రములో తీసుకొనివచ్చి ఇతర రాష్ట్రముల వారికి ఆదర్శముగావుండి, ప్రజలచేత ఆనంద భైరవిరాగాన్ని ఆలాపింప చేయ గలుగుతారని అనుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి: అధ్యక్షా, ఇంతకు ముందు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ గారు మాట్లాడుతూ అందరిచేత ఆనంద భైరవి పాడించమన్నారు. ముఖ్యమంత్రి గారికి సలహా అది. ఇదివరకు ఆర్థికమంత్రిగారిచేత కూడ అటువంటి ఆనంద భైరవి ఆలాపనే జరిగింది. ఎప్పుడు ముఖారి రాగానికే అలవాటైన గొంతుకతో ఆనంద భైరవి అందుకుంటే కాంభోజిరాగం తయారౌతుందేమోనన్న అనుమానం నాకు

ఉన్నది. సోషలిస్టు పార్టీ తరఫున ఈ బడ్జెట్‌ను తీవ్రంగా ప్రతిఘటిస్తున్నానని మొట్టమొదట నేను మనవి చేస్తున్నాను. ప్రతిపక్షంలో ఉన్న సోషలిస్టు పార్టీ అభ్యర్థులకు చెందిన నియోజకవర్గములలో ఏ ఒక్క అభివృద్ధి ప్రణాళికను ప్రస్తుత బడ్జెట్‌లో చేర్చలేదు. ఇది కేవలం కాంగ్రెసుపార్టీ తాలూకు బడ్జెట్ అని, ప్రజల నుంచి తెచ్చిన డబ్బును కాంగ్రెసు పార్టీవారు ఎన్నికైన నియోజక వర్గములకు మాత్రమే ఖర్చుచేయ తలపెట్టినట్లు భావించవలసి యున్నది. ఈ అభిప్రాయానికి వచ్చుటలో కూడ నేను పొరపాటు చేసి ఉండవచ్చు. కాంగ్రెసు పార్టీ తాలూకు సభ్యులందరి నియోజకవర్గములలో పనులు జరిగి ఉండకపోవచ్చును. ప్రస్తుతము అధికారంలో ఉన్న వారు ముఠా ప్రయోజనాలకోసం ఆయా నియోజకవర్గాలలో మాత్రమే డబ్బు ఖర్చు చేయబడుతున్నదని అనుకొనవలసి యున్నది. ఇందులో సందేహము లేదు. అందువల్లనే ఈ రోజున ఈ సంగతిని చాలా బాధకరమైనటువంటి, తీవ్రమైనటువంటి మాటలలో మనవిచేస్తున్నాను. చాల మంది పేద ప్రజలయొక్క కన్నీళ్ళకు జమాఖర్చు మాత్రమే ఈ బడ్జెట్ అని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. మరణించినటువంటి ప్రజా స్వామ్యానికి కట్టిన గోరీ మాత్రమే ఈ బడ్జెట్ అని భావిస్తున్నాను.

ముఖ్యమంత్రిగారి ఉపన్యాసం విన్న తరువాత నాకొక అభిప్రాయం కలిగింది. లేడీ — మాక్‌బెత్ నాటకంలోని కథ నాకు స్ఫురిస్తున్నది. అధికార కాంక్షతో రాజును చంపిన తరువాత నిద్ర పట్టదు.

మిస్టర్ స్పీకర్ : ఆ విషయములన్నీ నాకు అర్థంకావు. వాటి ఆంతర్యం పార్లమెంటరీ సాంప్రదాయలకు అనుగుణంగా ఉన్నదో లేదో నేను చెప్పలేను. లేడీ మాక్‌బెత్ నాటకం నేను చదువుకోలేదు. అందువల్ల మామూలు మాటల లోనే తమ అభిప్రాయాన్ని చెప్పమని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీరామమూర్తి : ముఖ్యమంత్రిగారు కాంగ్రెసుపార్టీలో ఉన్నటు వంటి ముఠా తత్వాల గురించి ఏకరువు పెట్టారు. "30 సంతకాలు పెట్టించినంత మాత్రాన బెదిరి పారిపోయే వారుకారు సంజీవరెడ్డి" అని వారు ఉద్ఘాటించారు. డిప్యూటీ చీఫ్ మినిస్టర్ అనే పదవి ఆరవ వేలు వంటిది అనుకొన్నామన్నారు. ఇది వారి గ్రూపు రాజకీయాలకు సంబంధించినదే కాని మనకు సంబంధించినది కాదు. అందుచేత వారికి ఈ రోజున ఒక చిన్న సలహా యిస్తున్నాను. నేడో రేపో శ్రీ దేభర్‌గారు యిక్కడకు వస్తున్నారు. ఈ విషయము లన్నిటినీ వారితో చెప్పుకున్నట్లయితే సబబుగా ఉంటుంది తప్ప అప్రస్తుతమైన ఆ విషయములను గురించి శాసనసభలో ప్రసంగించడం సబబుకాదు. శాసనసభలో ఇటువంటి విష యములను గురించి యిక ముందైనా వారు ప్రసంగించరని అనుకుంటున్నాను.

మిస్టరు స్పీకరు : ఏ విషయము శాసనసభలో మాట్లాడవచ్చునో? నిర్ణయించవలసిన పని నాది. నేను మాట్లాడనిచ్చాను గనుక వారా విషయాలను గురించి ప్రసంగించారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి : మా పార్టీ నాయకుడు శ్రీ రత్నసభాపతిగారు చెప్పిన ప్రతి విషయాన్ని నేను బలపరుస్తున్నాను. సోషలిస్టు పార్టీ సభ్యులు శాసన సభలో 17 మంది ఉన్నారు. నవశక్తి పత్రికలో వ్రాసిన ప్రతి విషయంతోను యీ పదిహేడుమంది ఏకీభవిస్తారని ఆ పత్రికలో వ్రాసిన సంగతులకు వారు బాధ్యత వహిస్తారని నేను స్పష్టముగా మనవి చేస్తున్నాను. నవశక్తిలో వ్రాసినటువంటి వార్తలు తప్పులని ప్రభుత్వం భావించినట్లయితే, ఆ విషయం నిరూపించగలిగినట్లయితే సవరణలను కూడా ప్రచురించడానికి సిద్ధంగా ఉన్నాము. అటువంటి పని ప్రభుత్వం చేయలేకపోతే వారిని ఊరుకోమనండి. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఒక గ్రూపును నవశక్తి పత్రిక విమర్శించినట్లయితే యింకొక గ్రూపువారు నవశక్తి పత్రిక ప్రతులను జేబులలో దాచుకొని చదువుకుంటున్నారు. ఢిల్లీ వెళ్లినప్పుడు కూడా ఆ పత్రిక ప్రతులను చూపిస్తున్నారు. కాంగ్రెసు పార్టీవారిలో ప్రబలిన ముఠాతత్వాలను గురించి నవశక్తి పత్రిక ప్రచురించిన విషయాలను వారు ఉదాహరణలుగా తీసుకుంటున్నారు. ఇక్కడ శాసనసభకు వచ్చి, నవశక్తి పత్రిక గట్టర్ పత్రిక అని చెప్పడం చాలా విచారకరమైన విషయం. కాంగ్రెస్ రాజకీయాలలో ఈనాడు ఉన్న కుళ్లు, కంపు, అవినీతి నవశక్తి పత్రికకు తెలుసును. కంపు కొడుతున్న రాజకీయాలు కాంగ్రెసుపార్టీలో ఉన్నాయని నవశక్తి పత్రికకు తెలుసు. కాంగ్రెసుపార్టీ వారిమీద రాళ్లు వేయవలెననే ఉద్దేశ్యములేదు. రాళ్ళు వేస్తే కుళ్ళు తుళ్ళుతుందనే విషయం కూడా తెలుసు. అయినప్పటికి ఆ పత్రిక తన బాధ్యతను నిర్వహించవలసియున్నది, ఒక్క విషయం మాత్రము చెప్పి నవశక్తి పత్రికను గూర్చి మాట్లాడడం మానుకుంటాను. ఈ పత్రికలో వ్రాసినటువంటి ఏ విషయము గురించి అయినప్పటికి ఎంక్వయిరీ కమిషన్‌ను వేయవచ్చు. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటును గూర్చి కానివ్వండి, ఫారెస్టు డిపార్టుమెంటును గురించి కానివ్వండి, సాల్టు డిపార్టుమెంటును గురించి కానివ్వండి, ఏ డిపార్టుమెంటును గూర్చి ఆ పత్రిక వ్రాసినప్పటికి దానిలో తప్పు ఉన్నట్లయితే — నేను రాష్ట్ర సోషలిస్టు పార్టీ కార్యదర్శిగా మనవిచేస్తున్నాను — మేము సంపూర్ణమైన బాధ్యత వహిస్తున్నాము. అది మా సోషలిస్టు పార్టీ పత్రిక. ఆ పత్రిక వ్రాసిన వ్రాతలను తప్పుగా నిరూపించినట్లయితే ఆ పత్రికను యిటువైన ప్రచురించడం మానుకుంటామని చెపుతున్నాను. అంతేకాదు, ఇటువైన ఏ పత్రికలూ ప్రచురించమని మేము చెపుతున్నాము. వెనుకకు జంకి, ధైర్యము లేక నిజాన్ని ఎదుర్కొనలేక నవశక్తి పత్రికను నిందించడం సరియైన విధానం కాదు.

ఇంటిగ్రేషన్ ఆఫ్ సర్వీసెస్ గురించి ఒక విషయం మనవి చేస్తాను. గత సంవత్సరం బడ్జెట్ చర్చల సందర్భములో ఈ విషయమై నేనొక సూచనచేశాను. ఒక హై పవర్ కమిటీని వేసి సర్వీసెస్‌ను ఏ విధంగా విలీనీకరణ చేయవలెనో సమగ్రంగా విచారణ జరిపించవలెనని నేను కోరియున్నాను. ఇందుకై ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు పత్రికలలో చూచాను. ముఖ్యమంత్రిగారుకూడా ఆ విషయాన్నే తెలియపరచారు. ఈ కమిటీలో ఎవరో కొందరు సీనియర్ ఉద్యోగులను వేసినంత మాత్రాన సరిపోదు. పదిహేను మాసాలు అధికారంలో ఉన్న ఈ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించ లేకపోయినది. ఈ ప్రభుత్వం క్రింద పని చేస్తున్న ఉద్యోగులు ఈ కమిటీలో ఉండడంకంటె చీఫ్ జస్టిస్‌గారిని లేక హైకోర్టు జడ్జిని కాని ఆ కమిటీలో వేసినట్లయితే సబబుగా ఉంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. చాగ్లా కమిషన్ యిచ్చినటువంటి నివేదికను పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనను పరిశీలించే నిమిత్తము కేంద్ర ప్రభుత్వం వారు ఒక కమిటీని వేశారు. అందులో సుప్రీమ్‌కోర్టు జడ్జి ఒకరిని వేసినారన్న విషయము ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం జ్ఞాపకం ఉంచుకోవాలి. కాబట్టి ఈనాడు మన ప్రభుత్వం నియమించిన కమిటీని ఏదో నామకః వేసినట్లుగానే భావిస్తున్నాను. వారు న్యాయాన్ని కలుగజేయలేరని మనవి చేస్తున్నాను. ఇందులో ఒక ముఖ్యమైన విషయమున్నది. ప్రొబేషనర్స్ విషయములో ఆంధ్ర ప్రాంతంలో ఉన్నటువంటి వారికి ప్రొబేషన్ పీరియడ్ కూడా వారి సర్వీసులో కౌంట్ అవుతుంది తెలంగాణా ప్రాంతములో ఉన్నవారికి కౌంట్ కాదు. అందుచేత సీనియారిటీ విషయములో యిబ్బంది కలుగుచున్నది. ఈ విషయాన్ని ప్రభుత్వము పరిశీలింపవలెనని మనవి చేస్తున్నాను. సివిల్ సర్వీసెస్‌కు సంబంధించినంత వరకు ఒక శాసనాన్ని ఈ సభలోనే అమోదించవలెనని నేను కోరుచున్నాను. ఇది మా పార్టీ తాలూకు అభిప్రాయం. ప్రజాస్వామ్యం ఎంతో కాలంగా అమలులోవున్న బ్రిటన్‌వంటి దేశాలలో ఏ రకమైనటువంటి సర్వీసెస్ ఉండాలి, ప్రమోషన్ ఏ విధంగా ఉండాలి, ఇంక్రిమెంట్సు ఏ విధంగా ఉండాలి, కాండక్టు రూల్సు ఎట్టివై ఉండాలి అనే విషయమై సమగ్రమైన శాసనాలు ఉన్నాయి. అటువంటి శాసనాన్ని మనం కూడా తయారు చేసినట్లయితే తెరవెనుక జరుగుతున్న భాగోతాలు తగ్గిపోతాయని నేను భావిస్తున్నాను. ఇటువంటి నిర్ణయానికి రావలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ సందర్భంలో ఒక ఉదాహరణ మనవి చేస్తాను. ఇటీవల డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్తుగా ఒకరిని నియమించారు. వారి పేరు......నాయుడు గారనుకుంటాను. వారికి కొన్ని బ్లాక్ ఎంట్రీస్ కూడా ఉన్నాయట. సీనియారిటీ లిస్టులో ఆరవ వారట. ఆయనను డైరక్టరు ఆఫ్ హెల్తుగా ఏ కారణం వల్లనో నియమించడం జరిగింది. సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌లో ఉన్న హెల్తు ఆఫీసరు సీని

యర్ ఉద్యోగి అయి ఉన్నారు. ఆయనకు ప్రమోషన్ యివ్వవలసిన అవసరాన్ని గుర్తించక ఆంధ్ర ప్రాంతంలో ఒక ఉద్యోగికి పక్షపాత బుద్ధితో ప్రమోషన్ యిచ్చినట్లు మా దృష్టికి వచ్చింది. దీనిని గురించి ముఖ్యమంత్రిగారు ఏమి తెలియ జేస్తారని అడుగుతున్నాను. ఏదో విధంగా సర్దుకుందామనే ఉద్దేశంతో వారిని సెలవు పెట్టమని కోరినట్లు చెప్పుకుంటున్నారు. దానిని గురించి వివరాలు తెలియ పరిస్తే మంచిది.

శ్రీ రామప్పగారి కేసు కోర్టులో ఉన్నది. కరప్షన్ చార్జెస్‌మీద సస్పెన్షన్‌లో ఉన్న మనిషిమీద ఇంతవరకు ప్రభుత్వము ఎందుకు చార్జిషీట్ దాఖలు చేయలేదని అడుగుతున్నాను. ఇట్టి ప్రభుత్వానికి నీతిపైన, న్యాయంపైన, ధర్మం పైన మాట్లాడడానికి హక్కులేదని నేను తెలియజేస్తున్నాను. ఇంతేకాదు. డైరెక్టర్ ఆఫ్ ప్రింటింగ్ అండ్ స్టేషనరీ ఉద్యోగంలో శ్రీ గులాం రసూల్‌గారు ఉన్నారు. వారి యిష్టమువచ్చిన ప్రెస్‌లకు మాత్రమే టెండర్లుకూడా లేకుండా పని అప్పగిస్తున్నట్లు తెలుస్తున్నది. శ్రీ జి. రామిరెడ్డి అనేవారు కమర్షియల్ టాక్సెస్ డిపార్టుమెంటులో పనిచేస్తూ ఉండేవారు. తెలంగాణా ఆంధ్ర విభేదాలను పురస్కరించుకొని చాల తీవ్రమైన అన్యాయాలు జరుగుతున్నాయని వారు రాజీనామా యిచ్చి వెళ్ళిపోయారు. ఈ విషయమై బహిరంగ విచారణ జరిపించాలి. ఇంక 10, 15 మంది కూడా యిటువంటి పరిస్థితులలోనే రాజీనామా చేయవలెనని ఆలోచిస్తున్నట్లున్నది. వారి చర్యను తెలంగాణా ప్రాంత ఉద్యోగస్తులందరుకూడా బలపరుస్తున్నారు. ఇటువంటి దుర్భర పరిస్థితులను ప్రభుత్వమువారి దృష్టికి తీసుకువస్తున్నాను. డైరెక్టర్ ఆఫ్ ప్రింటింగ్ అండ్ స్టేషనరీ పేజీకి 22 రూ. ల వరకు కొన్ని సందర్భములలో ప్రింటింగ్ చార్జెస్‌క్రింద యిస్తున్నట్లు తెలుస్తున్నది. 60,000 రూ. ల వరకు టెండర్లు లేకుండానే ప్రెస్‌లకు పని అప్పగించినట్లు తెలుస్తున్నది. వారి యిష్టమువచ్చినవారికి యిస్తున్నారు. అకౌంటెంట్ జనరల్‌గూడ దీనిని అబ్జక్టు చేసినట్లు తెలుస్తున్నది. ఇటువంటి పరిస్థితి ఏ రకంగా నీతివంతమో ప్రభుత్వము తెలియపరచవలసియున్నది.

ఇటాలియన్ ఫరమ్ అని భారతదేశంలోనే ఒక కంపెనీ ఉన్నది. పై దేశములనుంచి కాపర్‌వైర్ ప్రభుత్వం పేరుతో వచ్చినట్లయితే కస్టమ్స్ డ్యూటీ 5 శాతము ఉంటుంది. ప్రైవేట్ పార్టీ అయినట్లయితే 40 శాతమువరకు ఉంటుంది. ప్రైవేట్ ఫరమ్ పేరుతో కాకుండా ఛీఫ్ ఇంజినీర్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ పేరుతో దిగుమతిచేసుకోవడం జరిగింది. కస్టమ్స్ డ్యూటీనుంచి తప్పించుకోవడంకోసం ఈ విధంగా చేశారు. దీనిని గురించి ఎంక్వయిరీ జరిపించమని కోరాము. ఒక సందర్భంలో కస్టమ్స్ శాఖవారు ఆ కన్‌సైన్‌మెంటులో ఉన్న కంటెంట్స్ ఏమని

అడిగినపుడు సరియైన సమాధానము చెప్పలేకపోయారు. ఒకసారి సి. ఐ. డి. వాళ్ళు వచ్చి వెతకడం జరిగింది. ఇంకా తగాయిదాలో ఉన్నది.

మిస్టర్ స్పీకరు : ఈ విధంగా ఉద్యోగస్తులగురించి చెపుతూపోతే ఆ ఆరోపణ లన్నిటికినీ సమాధానం యియ్యటానికి 8 గంటలు కావలసివస్తుంది. అందువల్ల శ్రీరామమూర్తిగారు యింతటితో ముగించవలెనని కోరుతున్నాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :- అధ్యక్ష మహాశయా! ఈ డిమాండుల పైన చాలా బాగా చర్చ జరిగినదని నేను తమద్వారా, యీ చర్చలో పాల్గొన్న మిత్రుల నందరినీ అభినందిస్తున్నాను. నా అప్పీలు కొంతవరకు ఉపయోగపడిందని, ప్రేమ పూర్వకంగా సభ్యులు పాటించినారని నేను చాలా సంతోషపడుతున్నాను. చాలా హై-లెవెల్‌లో డిస్కషన్ జరిగింది. కొంచెము కోపము ఉన్నవారు ఒక రిద్దరు ఆ కోపమును వెళ్ళగక్కినా, తప్పుగా నేను భావించను. వారి కోపానికి కారణం నాకు తెలుసు.

రావి నారాయణరెడ్డిగారు, అపోజిషన్ డిప్యూటీలీడరు, చర్చను ప్రారంభించారు. ఎన్నికలు సరిగా జరిగాయని ముఖ్యంగా ఉద్యోగస్థులు బాగా జరిపారని అభినందించినందుకు వారిని నేను అభినందిస్తున్నాను. జయాపజయాలు ఎటు వైపైనా ఉంటూంటాయి. ఒకతూరి వారు గెలవవచ్చు, ఒకతూరి యితర పార్టీలవారు గెలవ వచ్చు. మంత్రులు ఏదైనా చేశారని అన్నాకూడా నాకు ఆక్షేపణలేదు. మంత్రులుకూడా ఒక రాజకీయ పార్టీకి చెందినవారే. ఈ ఎన్నికలప్పుడు ఒక పట్వారీని సస్పెండు చేశారని వారన్నారు. వారు స్పెసిఫిక్‌గా చెప్పిన ఇన్‌సిడెంట్ అది ఒక్కటే. వారు చెప్పిన తరువాత, ఆ విషయం ఏమిటో, అది ఎలెక్షన్సుకు ఏమైనా సంబంధం ఉన్నదేమోనని విచారించాను. కాని అది ఎలెక్షన్సుకు సంబంధం లేదని మాత్రం తమద్వారా వారికి తెలియ జేస్తున్నాను. అతను పర్మనెంటు పట్వారీకూడా కాదు. ఆక్టింగుగా ఉన్నాడు. డబ్బు తిన్నాడనే నేరము అతనిపై ఉండుటవలన అతనిని సస్పెన్షన్‌లో పెట్టారు. డబ్బు తిన్నారన్న నేరము ఉన్న వ్యక్తులు తమ పార్టీని బలపరచినారని అటువంటి వ్యక్తులను వారు బలపరిస్తే అది అంత మంచిది కాదేమోనని అనుకొంటున్నాను.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి (భువనగిరి) : సస్పెండ్ చేస్తే రెండవ తారీకు తరువాత చేయవచ్చును కదా? రెండు మూడు రోజులు ముందుగానే చేయడమంటే ఏమిటి?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అది ఎలెక్షన్ సందర్భంలో పెట్టిన చార్జీ కాదు. ఆ రోజు ఉదయం కేసు పెట్టి, సాయంత్రానికి సస్పెన్షన్‌లో పెట్టడమూ కాదు. అతని మీద డిఫాల్కేషన్ నేరము ఉన్నది. ఏ నేరమైనప్పటికీ ఎలెక్షన్స్ రోజు

లలో ఉద్యోగస్థులు చేయవచ్చునని వారి భావమా? ఎవరు ఏ నేరము చేసినా ఎలెక్షన్ అయిపోయేవరకు ప్రభుత్వ ఉద్యోగస్థులను కూడా ముట్టకూడదని వారి అభిప్రాయమా? అటువంటి డిఫాల్కేషన్ నేరము ఉన్న ఫలానివాడు, ప్రభుత్వ ఉద్యోగి అయినప్పుడు, "అతను మా పార్టీవాడు" అని అనుకోవడ మెందుకని అడుగుతున్నాను. కమ్యూనిస్టు పార్టీకి పని చేస్తున్నాడని శిక్షించిన సందర్భం కాదు ఇది. ప్రభుత్వ అడ్మినిస్ట్రేషనులో, ఒక అంగంగా ఉన్న మనిషి మీద డిఫాల్కేషన్ నేరము ఉండి సస్పెండ్ చేస్తే, అది ఎలెక్షన్సుకు జోడించి తమకు సంబంధించినవారిని శిక్షించినారని అనుకుంటూంటే, యింకా వేరే విచారణ, సాక్ష్యం అవసరం లేకుండానే ఆ మనిషి ఆ పార్టీకి పని చేస్తున్నాడనేది ఋజువవుతుంది. ఇంకా ఎంక్వైరీ కూడా అనవసరం. ఒక ప్రభుత్వ ఉద్యోగి నేరము చేసినప్పటికి సస్పెండ్ చేసే హక్కు ప్రభుత్వమునకు లేదా? ఎలెక్షను అయ్యేవరకూ అట్లానే ఆ దుర్మార్గాన్ని కంటిన్యూ చేయవలెనా? సస్పెండ్ చేయుట తప్పు అని ఆ ఉద్యోగి అనుకుంటే, అతని పై ఆఫీసరుకు అప్పీలు చేసుకొంటాడు. అంతే గాని, నేరము లేకుండానే, యిది ఎవరో చేయించారని అనుకోవడం మంచిది కాదు.

తరువాత, వారు రెండు మూడు చిన్న సలహాలు చేశారు. నెహ్రూగారు ఈ ఉద్యోగస్థులనందరినీ బూరాక్రటిక్ అడ్మినిస్ట్రేషన్ అన్నారని నెహ్రూగారి స్వీయచరిత్రలోదో, ఎక్కడిదో కోట్ చేశారు. మరి ఆ నెహ్రూగారే యీ బూరాక్రటిక్ ఆఫీసర్సుతోనే అడ్మినిస్ట్రేషన్ కంటిన్యూ చేస్తున్నారు. నెహ్రూగారి దగ్గర ఉన్న ఉద్యోగస్థులను యీనాడు ఎక్కడినుంచో సృష్టించి తెచ్చుకోలేదు. ఛీఫ్ అడ్వైజర్సు, విదేశ వ్యవహారాలలో సలహాదారులు, సెంట్రల్ సెక్రెటేరియేట్‌లోని సెక్రెటరీస్, డిఫెన్సు సెక్రటరీ—వీరంతాకూడా ఆ ఓల్డు సెటప్‌లోనుంచి వచ్చిన వారే. ఆ నాడు మాస్టర్సు ఏ రకంగా ఉన్నారో, ఆ రకంగానే గవర్నమెంట్ సర్వీసెస్‌కూడా ఉన్నవి. అప్పుడున్న బ్రిటిష్ గవర్నమెంట్ ఏ పద్ధతి ననుసరించి రాజ్యాన్ని పాలించమంటే, ఆ పద్ధతిలోనే వారు పాలించారు. పైన రాజ్యాంగంలో ఉన్నవారినిబట్టి, క్రింది ఆఫీసర్సు పనిచేస్తూంటారు. ఆవాడు ఉన్నట్లుగానే ఈనాడుకూడా పరిపాలన ఉన్నదని అనుకోడం భావ్యంకాదు. ఆనాడు లా అండ్ ఆర్డర్ మైన్టైన్ చేసుకొనడం మాత్రమే వారి విద్యుక్తధర్మమనుకొని, ప్రజలను అణిచిపెట్టి ఉంచేవారు. ఆనాటి పరిపాలకుల కనుగుణ్యంగా రాజ్యాన్ని నడిపారు. ఈనాడూ అట్లానే ఉన్నదా? అయినట్లయితే యీ డెవలప్‌మెంటల్ ప్రోగ్రామ్సు, యీ ప్రాజెక్ట్సు, యీ పనంతా ఎట్లా జరుగుతున్నది? మన ఇండస్ట్రియలైజేషన్ విధానం, పెద్ద పెద్ద ఫ్యాక్టరీస్, యీ బురాక్రటిక్ ఉద్యోగస్థులే ఎట్లా నడుపుతున్నారు? పైన పాలసీ మేకర్సు ఏ విధంగా పాలసీలు నిర్ణయించి చెబితే ఆ విధం

గానే వాటిని ఆఫీసర్సు adopt చేసి రాజ్యాన్ని నడుపుతారు. ఆనాడు నడుపుతున్న ప్రభుత్వానికి అనుగుణ్యంగా వ్యవహరించే సివిల్ ఆఫీసర్సును నెహ్రూగారు కండెమ్ చేశారు. ఈనాడు ఆ నెహ్రూగారె ఆ ఉద్యోగస్థులచేత దేశ క్షేమానికి, దేశ సౌభాగ్యానికి పనిచేయిస్తున్నారు. నెహ్రూగారే కాదు. ఈనాడు ఆ బురాక్రటిక్ ఆఫీసర్సును ఉపయోగించి కేరళ ప్రభుత్వము చక్కగా నడిపించుకొనుట లేదా? ఈనాడు ఒక్కసారి వారినందరినీ డిస్‌మిస్ చేసి ప్రభుత్వానికి సంబంధించిన పార్టీవారినే పెట్టుకోవాలని ఎక్కడా అనుకోలేదే? మన పద్ధతి, మన సిద్ధాంతం అది కాదు. ఉన్నవాళ్ళను ఉపయోగించి దేశ క్షేమంకోసం పనిచేయాలి.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి : అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్సు గురించి చెప్పారు, కేరళలో అందుకు ఒక కమిటీని వేశారని చెప్పాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : నాకుతెలుసు. వాళ్ళు వేయని కమిటీలు మనము ఎన్నో వేసుకున్నాము. మనము వేయని కమిటీలు వారు వేశారు. కాబట్టి వారు ఏదైనా చేస్తే అది మాకు వేదవాక్యం కాదు. వారు చేసినదానికి తాన తందానా అనే రకంగా అనాల్సిన పనేలేదు. వాళ్ళకు తెలిసినంత మాకూ అడ్మినిస్ట్రేషన్ తెలుసు. వాళ్ళకన్న ఎక్కువే మాకు అనుభవం ఉన్నది. మాకు యిదే మొట్టమొదటి తూరి కాదు.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి : కేరళపేరు వారే తీసుకువచ్చారు. నేను తేలేదు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : వారి అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్సు గురించి ఘనంగా చెబుతూంటే దానికి నేను చెబుతున్నాను. టౌనెన్ హామ్ సిస్టిమ్ నూరేండ్ల నాటిదని, బూజు పట్టినదని, ఆ సిస్టమునే పట్టుకు పరిపాలన చేస్తున్నారని అన్నారు. ఆసిస్టము ఎప్పుడు వచ్చినదో తెలుసుకు చెబితే, సంతోషించే వాడిని. నేను విచారిస్తే యీ టౌనెన్‌హామ్ సిస్టము 1923 లో ప్రారంభించారని తెలిసింది. తరువాత అనుభవాన్ని బట్టి ఎన్నో మార్పులు చేశారు. ఒక సిస్టము, తప్పుదుదా, రైటుదా, అని కాదు. దానిని నడిపే విధానంలో ఉన్నది, ఆ సిస్టము యిప్పటి వరకూ అనుభవాన్ని బట్టి పరిపాలనా పద్ధతిని బట్టి, బాగానే జరుగుతోందని అనుకొంటున్నాను. ఆ సిస్టము బాగుండ లేదని యింకొక కొత్త సిస్టమును తేవటానికి ప్రయత్నిస్తున్న వాళ్ళు, ఎటువంటి సిస్టమును సృష్టించి తెస్తారో అది ఎంతవరకు జయప్రదంగా నడుస్తుందో మేమూ చూస్తాము. అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్సు కొరకు ఒక హైపవరు కమిటీని వేసినారని చెబుతున్నారు కదా. సంతోషం. అది ఎంత హైపవరు కమిటీయో, దానికున్న పవరు ఏమిటో, ఆ సిస్టము ఏమిటో, ఏ రకంగా ఆరూపాన్ని చిత్రించి బయటికి తెస్తారో అదంతా చూచి, అది బాగుంటే మేము కూడా ఎడాప్టు చేస్తాము. వాళ్ళు చెప్పింది పనికిరాదనిగాని, కమ్యూనిస్టు గవర్నమెంటు చేసింది

కాబట్టి అంగీకరించ తగినది కాదనిగాని భావించే వాళ్ళలో నేనొకడిని కాదు. వారేదైనా మంచి సిస్టమును ఏర్పాటు చేసి, మంచి పద్ధతులు అవలంబించితే ఆ మంచినంతా అంగీకరించటానికి సిద్ధముగా ఉన్నామని చెబుతున్నాను. ఇంతలోపల తొందర పడవద్దని నారాయణరెడ్డిగారికి తమ ద్వారా మనవి చేసుకుంటున్నాను.

లాండ్ రిఫారమ్సు తెస్తామని యింతవరకు యీ ప్రభుత్వం ఏమీ చేయడం లేదని అన్నారు. అది అంత సులభమైనది కాదు. ఏదో ఒక నెలరోజులలో వ్రాసి తయారుచేసే చట్టము కాదు అది. అందులో ఎన్నో సమస్యలు ఉన్నాయి, మేము కాబినెట్‌లో కన్‌సిడరు చేస్తున్నాము. ప్రతి మీటింగులో కొంచె మయినప్పటికీ ముందుకు పోలేక పోతున్నాము. ఒక క్లాజు తీసుకుంటే బ్రహ్మాండమయిన సందేహాలు, ఆటంకాలు, వస్తున్నాయి. లీగల్‌గా, మోరల్‌గా, పొలిటికల్‌గా, ఎన్నో ఆటంకాలు వస్తున్నాయి. ఫలానా ఆస్తిని మనము పూల్‌లోకి తీసుకొన వచ్చునా లేదా? విధవకు తండ్రి ఎప్పుడో యిచ్చి పోయిన ఆస్తి ఉంటే ఏమి చేయాలి? లేదా భార్యకు తండ్రి యిచ్చిన ఆస్తి ఉన్నది, భర్త యిచ్చిన ఆస్తి ఉన్నది—ఈ రెండూ పూల్‌లో కలపవలెనా, లేదా? స్త్రీ ధనము పూల్‌లో కలిపితే చట్ట సమ్మతంగా ఒప్పుకుంటారా? ఆదాయాన్ని ఏ బేసిస్‌పైనచేయాలి? ఇటువంటి సమస్యలు ఎన్నో ఉన్నాయి. పోనీ మేము చేతకాని వారము అనుకుంటే, చేతనైన ప్రభుత్వాల్లో యింకా రాలేదే? ఏదో కాగితాల మీద ఉండి, అటూ యిటూ తిరుగుతున్నాయి. మాలాంటి చేతకాని వాళ్ళకు ఎక్కువ టైము పట్టుతుందనుకుంటే మంచి శక్తివంతులైన వారికి తక్కువ టైము పట్టవచ్చును. కాబట్టి తొందర పడవద్దని మాత్రం చెబుతున్నాను. లాండ్ రిఫారమ్సు ప్రవేశపెట్టుటకు యీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది."లాండ్ రిఫారమ్స్ అంటే ఏమిటి?ఎంతవరకు రైతుకు భూములుఉంచాలి, అతనికి కొంతవరకైనా తన కుటుంబాన్ని పోషించుకొని తన పిల్లలను చదివించుకోటానికి కావలసిన ఆదాయాన్ని వదలవలెనా. మన స్టేటులోని ప్రతి పిల్లవాడిని ప్రభుత్వమే చదివించే స్థితిలో మనం లేము. మనం వాళ్ళ పిల్లలను చదివించుకొనే శక్తి వారికి ఇవ్వక, మనం చదువు చెప్పించలేక, ఇటువంటి సందిగ్ధావస్థలో, రైతుల యొక్క ఆదాయాన్ని ఎంతవరకు లిమిట్ చేయవచ్చు?"—ఈ సమస్య లన్నీ ఒకటి తరువాత ఒకటి చర్చిస్తున్నాము ఎవరినో తృప్తిపర్చవలెనని "మీ అందరి తలలు తీసేస్తున్నాం; ఏమో చేస్తున్నాం" అని తొందరగా ఒక చట్టాన్ని చేసివేయ దలచుకోలేదు. కొద్దిగా ఆలస్యం కావచ్చును. కొన్ని నెలలే ఆలస్యం కావచ్చును గాని, కొన్ని సంవత్సరాలు ఆలస్యం కాదని నేను చెబుతున్నాను.

రావినారాయణరెడ్డిగారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు మినిస్టర్ల జీతాలు, గవర్నర్ జీతం గురించి మాట్లాడారు. నేను 1937 వ సంవత్సరంనుండి చూస్తున్నాను. ఇదే విషయాన్ని ప్రతి సమావేశంలోను చెబుతున్నారు. కాని

రావి నారాయణరెడ్డిగారు కొండను త్రవ్వి ఎలుకను కనిపెట్టినట్లు, ఒక విష యాన్ని కనిపెట్టారు. పేరుకు వెయ్యి రూపాయలే జీతమైనా, ప్రతి మినిస్టర్ కు ఐదు వేల రూపాయలు ఖర్చు అవుతున్నా యన్నారు. 5 వేల రూపాయలు మిని స్టర్సుకు ఎందుకు ఖర్చు అవుతున్నాయో, వారు చెప్పి ఉంటే బాగుండేది. అది టి. ఎ. లకు, డి. ఎ. లకు గాను ఖర్చు అవటంలేదు. మినిస్టర్సుకు ఉన్న పర్సనల్ సెక్రటరీలు. స్టాఫ్, టైపిస్టుసు, ప్యూన్స్ అక్కడ ఉన్న గార్డెన్సు మొదలైనవాట న్నింటికి కలిపి అవుతున్న ఖర్చు అది. ఆ ఇళ్ళు మేము వచ్చిన తర్వాత కట్టినవి కావు. మేము రాకముందు ఎప్పుడో ఆ ఇళ్ళు కట్టారు. ఆ ఇళ్ళలో పెద్ద పెద్ద గార్డెన్స్ ఉన్నాయి. ఆ గార్డెన్స్ మాకోసం సృష్టించినవి కావు. ఆ గార్డెన్స్, ఆ స్విమ్మింగ్ పూల్స్, ఆ టెన్నిస్ కోర్టులు, మేము వచ్చిన తరువాత కట్టించినవి కావు. వాటిని మేము ఇంతవరకు అనుభవించింది లేదు। ఆ స్విమ్మింగ్ పూల్ లో చేయిపెట్టి, నేనుగాని, నా కుటుంబంలోని ఎవరుకూడ, నీళ్ళు అయినా తాకలేదు. ఆ టెన్నిస్ కోర్టులో యీనాటికీ కాలుపెట్టిందిలేదు, ఆ టెన్నిస్ కోర్టును మొన్న మేము ఏదో పెర్ఫార్మెన్స్ కొరకు ఉపయోగించాము. ఇప్పుడు గౌరవసభ్యులు ఆ గార్డెన్స్ ను మెయిన్టెయిన్ చేయవద్దని అంటారా? ఆ గార్డెన్స్ పబ్లిక్ ప్రాపర్టీ. అవి ఛీఫ్ మినిస్టర్ వి కావు. "ఇదంతా వేస్ట్ అవుతోంది; యీ గార్డెన్స్ వద్దు. ఈ డజన్ మంది నీళ్ళు పోసేవారు, గార్డెన్ చూసేవాళ్లు ఎందుకు" అని సభ్యులు అంటే అనండి. అందుకు నాకేమీ ఆక్షేపణ లేదు. ఎందుకంటే, ఆ గార్డెన్సు నాకు అవసరంలేదు. అవి పబ్లిక్ ప్రాపర్టీ. ఆ ఆస్థి మనది. అక్కడున్న గార్డెన్స్; అక్కడున్న స్టాఫ్ మొదలయినవారందరియొక్క ఖర్చు కలిసి, మంత్రి గారికి•ఐదువేల రూపాయలు ఖర్చు అవుతోంది అనటం న్యాయమైందికాదు. వావి లాల గోపాలకృష్ణయ్యగారు మంత్రిగారికి వెయ్యి రూపాయలు జీతం ఎక్కువఅని అంటారు. ఆయన బ్రహ్మచారి అని ఎవరో అన్నారు. వారికి 150 రూపాయలైనా, 50రూపాయలైనా చాలు. ఆయన ఉడికినవో, ఉడకనివో తింటారు. ఆయన ఎట్లా గైనా జీవించగలరు. మంత్రిగారికి వెయ్యి రూపాయల జీతం ఎక్కువకాదని నేను చెబుతున్నాను. ఇప్పటికి నేను పదేళ్లుగా మంత్రిగా ఉన్నాను. మేము మా ఊరు నుండి బియ్యం వగైరా తెచ్చుకొన్నప్పటికి, ఏ నెల అయినాసరే, మాకు బ్యాంక్ బాలెన్స్ 30 వ తేదీన ఎంత ఉంటుందో చూడండి. అదేవిధంగా మిగతా మంత్రు లకు కూడ ఉంటుంది. పెట్రోలుకు మేము రెండువందల రూపాయలు తీసు కొంటున్నాము. నేను రావి నారాయణ రెడ్డిగారిని, వావిలాల గోపాల కృష్ణయ్య గారిని అడుగుతున్నాను. మీరు పోయి, నా పెట్రోల్ బిల్లులు చూడండి. 500 రూపాయలకంటె ఎప్పుడైనా తక్కువ ఖర్చు అయిందేమో చూడండి. నా దగ్గరకు కొంతమంది వస్తూంటారు. "నేను గొప్పవాడనని, శృంగారవంతుడనని"

నన్ను చూడటానికి రావటంలేదు. చీఫ్ మినిస్టర్ను కాబట్టి, ఎవరో రావటం, పోవటం జరుగుతుంది. ఆ వచ్చేది మా బంధువులు కాదు. పూర్వపు రోజులలో ఆ కార్ల ఖర్చు అంతా చీఫ్ మినిస్టర్ బేర్ చేసేవాడు కాదుట. తాను వాడే కారుకు తప్ప, మిగిలినవన్నీ వారు బేర్ చేసే అలవాటు లేదన్నారు. కాని, ఆ రకంగా ప్రొవిజన్ చట్టంలో లేదు. అది చట్టంలో లేదుకాబట్టి, నేను ఆ ప్రివిలేజ్ ఎంజాయ్ చేయనని చెప్పాను. నేను పెట్రోలుకు నాలుగైదువందలు ఇచ్చుకొంటున్నాను. మిగిలిన జీతం, 500 రూపాయలైనా, తన సంసారానికి ఖర్చుపెట్టుకొనేటట్లు మినిస్టర్స్‌కు లేకపోతే ఎట్లాగు? నేను గడిచిన సంవత్సరం చెప్పాను. అసలు జీతం తీసుకోకుండా పని చేసేవారు చాలామంది ఉన్నారు. మంత్రులు 500 రూపాయలే జీతం తీసుకోవాలని గోపాలకృష్ణయ్యగారు చెబుతారు. అసలు, 500 రూపాయలుకూడ తీసుకోకుండా పనిచేయటానికి సిద్ధంగా చాలమంది ఉన్నారు. 500 రూపాయలు ఇచ్చి, మంత్రి పదవి చేయటానికి సిద్ధంగా ఉన్నారని కూర్మయ్య గారు చెబుతున్నారు చాలా సంతోషము. అలాంటివారికి యీ ప్రభుత్వాన్ని అప్పజెప్పటానికి నాకు ఆక్షేపణలేదు. మంత్రులు జీతం చాలా ఎక్కువగా ఉన్నదని, యీ ఒక్క అసెంబ్లీలో మాత్రమే సభ్యులు చెబుతున్నారు గాని, ఇంక ఎక్కడా ఎవరూ చెప్పటంలేదు. 1937 వ సంవత్సరంలో మంత్రులకు 500 రూపాయలు ఉండాలని అన్నారు. అప్పటి 500 రూపాయలకు, ఇప్పటి వెయ్యిరూపాయలకు ఎంత తేడా ఉన్నదో నేను చెప్పనక్కరలేదు. ప్రతి తూరి, ప్రతి వారు ఇదే విషయాన్ని రిపీట్ చేస్తూంటే, "మేము వెయ్యి రూపాయలు తీసుకొని బ్యాంక్స్‌లో వేసుకొని, వేల రూపాయలు, లక్షల రూపాయలు సంపాదించుకొని, ఫిక్సెడ్ డిపాజిట్స్ కట్టుకొంటున్నామని" ప్రజలు అనుకోవడానికి అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. ఆవిధంగా ప్రజలు భావించేటట్లుగా పెద్దలైనవారు ఉపన్యాసాలు చేస్తూంటే నాకు కష్టంగా ఉంటుంది. మంత్రులకు పెద్ద భవనాలు ఎందుకు అని అన్నారు. నేను చిన్న ఇంటిలో కాపురం చేసిన వాడనే. రేపు మళ్ళీ నేను చిన్న ఇంట్లోనే ఉండాలి. ఆ పెద్ద ఇంట్లో, నా ఆఫీసుగది, పైన ఉన్నటువంటి నా గది తప్ప, మిగిలిన హాల్సులో నేను విహారం చేయడంలేదు. ఆ విహారం చేసే అవకాశమూలేదు, టైమూలేదు. అంత పెద్ద బిల్డింగులు ఎందుకు అంటే, ఎవరైనా మీలాంటి పెద్దలు వస్తారు. అంతేగాని, ఎప్పుడూ మంత్రులు గార్డెన్స్‌లో వనవిహారంచేస్తూ, స్విమ్మింగ్ పూల్స్‌లో స్విమ్ చేస్తూ, టెన్నిస్ కోర్టులలో టెన్నిస్ ఆడుకొంటూ కూర్చుంటారని సభ్యులు అనుకోరనే నేను అనుకొంటున్నాను. ఏదో యీ అసెంబ్లీలో చెప్పాలిగాబట్టి, శాసన సభ్యులు చెప్పారేగాని, వారి భావము అదైఉండదని నా ఉద్దేశము. అయినా ఇది దేశంలో బేడ్ రియాక్షన్ క్రియేట్ చేస్తుంది. మనకు అధికారంఉంది కాబట్టి ఏదో అంతా చేసేస్తున్నాం, అనే భావం కలిగించినట్లు అవుతుంది.

పోతే, గవర్నర్ విషయం చెబుతున్నారు దానిని ఇక్కడ డిస్కస్ చేయటం ఎంతవరకు మంచిది అన్నది ఆలోచించాలి. గవర్నర్‌కు ఒక సింబాలిక్ సిగ్నిఫికెన్స్ ఉంది. వారు ఉండాలి. వారి అవసరం ఉంది. దేవాలయంలో ఒక విగ్రహం ఉంటుంది. ఆ దేవునికి అందరు నమస్కారం చేస్తారు. అదేవిధంగా వారు మనకు పెద్ద అని ఒక ఫీలింగ్ క్రియేట్ చేయటానికి, ఒక ముద్ర వేయడానికి గవర్నర్ అని ఒకరు ఉన్నప్పుడు, వారికి కొంత ఖర్చుపెట్టాలి కదా. "ఏవో ప్రొసెషన్స్ తీసుకుపోతున్నారు; ఏ వేవో చేస్తున్నారు"అని రత్న సభాపతిగారు కొంచెం చులకనగా మాట్లాడారు. ఆ పద్ధతి మంచిదని మా ఉద్దేశము. సభ్యులు వద్దని అంటే, మానేస్తారు. అసలు ఆయనకు ఇష్టమే లేదు. అందులో ముఖ్యంగా, మన గవర్నర్‌గారి విషయం చెబుతున్నాను. వారు ఎక్కడనుండో, ఆకాశంనుండి ఊడిపడినవారు కారు. వారు దేశానికి 30, 35 ఏళ్ళు సేవచేసి, అనేక కష్టాలుపడి, నెలకు 30 రూపాయలు ఖర్చు పెట్టుకొని జీవించిన కాంగ్రెసుసేవకులలో నుండి వచ్చినటువంటివారు. "5 వేల రూపాయల జీతం కావాలి; ఈఅట్టహాసాలు కావాలి; ఈ కార్లు, ఈజీపులు వెంబడిరావాలి"అని వారు కోరలేదు. వారు ఎవరో కాదు. వారు మన హెడ్ అఫ్ ది స్టేట్. మనదేశానికి మన రాష్ట్రానికి పెద్దవారు. మనమే వారిని గౌరవించాలి. "మనగవర్నర్‌గారు వస్తున్నారు. వారినిచూడాలి; వారిని గౌరవించాలి" అనే అపేక్ష, కుతూహలం ప్రజలలో లేకపోతే, వారి మీటింగ్‌లకు అన్ని వేలమందిరారు. వారు పోతూంటే, వీధులలో అన్ని వేలమంది నిలబడరు. మనమే వారిని గౌరవించాలి. ఆ గౌరవాన్ని మనము చూపకపోవటం మంచిదికాదని అనుకొంటున్నాను. ఇక వారి పర్సనల్ స్టాఫ్‌గురించి, టి. ఎ, డి. ఎ లనుగురించి, చెప్పారు. ఎన్నో లక్షల రూపాయలు ఖర్చుఅవుతున్నాయని చెప్పారు. ఆ ఖర్చులు తప్పవు. అవి ఆఫీసుకు సంబంధించినవికాబట్టి, ఆ ఆఫీసు ఉన్నంతవరకు ఈ ఖర్చులు తప్పవు.

"మంత్రులు ఎలక్షన్స్‌లో పాల్గొంటున్నారు. చెరువులు రిపేర్ చేయిస్తామని అంటున్నారు." అని చెప్పారు. పోనీ, ఎలక్షన్స్ పేరు మీదనైనా, కొన్ని చెరువుల్లు రిపేర్ అయితే ఎందుకు విచారపడతారు?

శ్రీ ఆర్. నారాయణరెడ్డి : అసలు, అవి రిపేర్ చెయబడతాయా అని మా అనుమానం. ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు చేసి, ఎగవేసిన ఉదాహరణలు అనేకము ఉన్నాయి.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : చెరువు రిపేర్ చేయించింది కూడ నేరమేనా?

యల్లారెడ్డిగారు కొత్తగా ఎన్నికైనారు. అందువల్ల బహుశవారు కొంత ఉత్సాహ పూరితముగ మాట్లాడుతున్నారు అనుకుంటాను. అయినను కొన్నాళ్ల

జరిగిన తరువాత వారి ఉత్సాహముకూడ అందరి మాదిరిగా చప్పబడిపోతుంది. లెండి.

తరువాత అద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారు మాట్లాడుతూ గోదావరి నది, Irrigation, shutters, Sales Tax వగైరాలను గురించి చాలా మాట్లాడారు. కాని వారు మాట్లాడినది ఏమిటో నాకు సరిగా అర్థముకాలేదు. వారు అన్ని విషయాలను గురించి మాట్లాడారు. Paddy prices మొదలుకొని గోదావరి ఆనకట్ట shutters వరకు మాట్లాడారు. తరువాత డిపార్టుమెంట్ల సెక్రటరీలు, మంత్రులు తగిన చర్య తీసుకోవాలని అన్నారు. తప్పకుండా తీసుకుంటారు. అయిననువారు చాలా ఉపయోగకరమైన సూచనలే చేశారు.

తరువాత కె. వి. యస్. పద్మనాభరాజుగారు, మిగిలిన Socialist Party Leaders అందరు వారివారి పార్టీల గురించి, press ను గురించే మాట్లాడారు. సోషలిస్టు పార్టీవారు చెప్పిన విషయాలను నోటు చేసుకున్నాను. కాని దానికి నేను ఏమని సమాధానమువ్వాలనో నాకేఅర్థముకాలేదు. ఇక రత్నసభాపతిగారు మాట్లాడుతూ నవశక్తి ప్రెస్సును గురించి చెప్పారు. Defeated Candidates ను గూడ గవర్నర్లుగా పంపుతున్నారని అన్నారు. వాటికి నేను ఏమైనా సమాధానము చెప్పవలెనా అని నాకు అనుమానము కలిగింది. అయినను ఆ విషయము వారికి మాత్రము తెలియదా! ఏదోమాట్లాలని మాట్లాడారు. వారు ఏదో సోషలిస్టు పార్టీ తరఫున చెప్పారు. అందులో వారు మొదట్లో పి. యస్. పి. పార్టీ తరఫున ఎన్నికై వచ్చారు. తరువాత Socialist పార్టీలోనికి convert అయ్యారు తరువాత ఎప్పటికైనా కాంగ్రెసు పార్టీలోనికి గూడా మారుతారేమోనని అనుకుంటాను. వస్తానంటే chance ఉన్నది. లేకపోలేదు వారు ఏదో పార్టీ తరఫున మాట్లాడాలని మాట్లాడినట్లుగా ఉన్నది. వారికి మాట్లాడాలని అపేక్షఉండి మాట్లాడి ఉండవచ్చు. అందులో వారు రాయలసీమ కంతటికినీ solitary మెంబరుగా ఉన్నారు, పాపము వారు రాయలసీమ తరఫున వెళ్లి తెలంగాణాకు పోయి, నేను రాయలసీమ తరఫున చెబుతున్నానని ఉపన్యాసమిచ్చి వచ్చారు. బహుశ మమ్ములను ఒక్కొక్కరిని ఒక్కొక్క లక్ష మంది ఎన్నుకుంటే, వారిని ఒక్కరినే అక్కడ ఉన్న అరవై లక్షల మంది సెలెక్టు చేసుకున్నట్లుగా కన్పిస్తున్నది. అయినను రాయలసీమ తరఫున మాట్లాడి వచ్చారు. అంతవరకు నాకు సంతోషమే. దానికి నా కేమి ఆక్షేపణలేదు. అంతవరకైనా వారు ధైర్యముగాను, సాహసముగాను చెప్పగలిగి నందుకు నేను వారిని ప్రత్యేకముగ అభినందిస్తున్నాను.

"వాహిని" పత్రికపైన నాకుఉన్న అభిప్రాయమును నేను చెప్పాను. వారి అభిప్రాయమును చెప్పటానికి వారికి ఎంత హక్కు ఉన్నదో, నా అభిప్రాయమును

చెప్పటానికి నాకు గూడ అంతే హక్కు ఉన్నది. స్పీకరుగారు కూడ నేను అన్న మాటే,అన్నారు. అది మాopinion. దానిని వారుఎట్లా curtail చేయగలరు?మాకు కూడ ఏదైనా పత్రిక ఉంటే, దానిమీద మీకుగూడ contempt ఉండవచ్చు. అది పార్టీ పత్రిక కాదు అనే నేను చెప్పేది. దానిని గురించి అందరు చెప్పారు. మీరు ఎందుకు కేసు పెట్టకూడదు, అని కొంతమంది మిత్రులు అన్నారు. దానికి నేను మొన్న నా ఉపన్యాసములోనే సమాధానము చెప్పాను. అంతకంటే ఇప్పుడు మరల పెద్దగా, బ్రహ్మాండమైన సమాధానము చెప్పడము మంచిదికాదు. దానికి ప్రత్యేకమైన ప్రాముఖ్యత యివ్వడము మంచిదికాదు. ఉపన్యాసము చేయడము ద్వారా స్పీకరుగారు ఉపయోగించిన పదమునే నేను కాపీచేశాను గాని, కొత్తగా అన్నది ఏమీలేదు. పద్మనాభరాజుగారు మాట్లాడుతూ నా ఉపన్యాసము చాలా low level కు పోయిందని అన్నారు. ఏదో పెద్దలు అన్నారని నేను ఆ మాటను వాడినానే గాని, అది ఏమంత unparliamentary పదము కాదు అని నా ఉద్దేశ్యము. నేను మామూలుగా వాడేపదమునే వారికి చెప్పాను. ఇక దానిని గురించి నే నేమి చెప్పవలసిన అవసరము లేదు.

తరువాత కృష్ణావతారముగారు most constructive speech ఇచ్చారు వారిని నేను నిజముగ congratulate చేయవలసియున్నది. వారు ప్రభుత్వాన్ని పొగిడారనికాదు. వారు మంచి సలహాలే యిచ్చారు. మంత్రులు ఒక్కొక్కసారి బైటికి టూరుకు వెళ్లినప్పుడు వెంటనే తిరిగి రాకుండా, అక్కడ రెండు మూడు రోజులు ఉండి, అక్కడ చేయదగిన కార్యక్రమము అంతా పూర్తి చేసుకోనిదే రావద్దు, అంతేకాని, పొద్దున వెళ్లి సాయంత్రము తిరిగివచ్చి మరల రెండోనాడో మూడోనాడో అదే ప్రదేశము పోవడము అంటే, అది ప్రభుత్వానికి డబ్బు ఖర్చుతప్ప, సరైన విధానముకాదని అన్నారు. ఇది నిజముగ realistic suggestion గానే ఉన్నది. Programmes అన్నీ బాగా phase చేయాలని అన్నారు. ఈ సలహా పాటించడము నేనొక్కడినే కాదు, ఇతర మంత్రులందరు కూడ పాటిస్తారు. వారు యింకొక సలహాకూడా యిచ్చారు. ఇక్కడ Legislature Library కూడ ఏమీ బాగాలేదు, దీనిక్రింద ఒకలక్ష రూపాయలు ఖర్చు చేస్తున్నప్పుడు, యీ Library ను బాగుగాను, proper గాను equip చేయండి అని అన్నారు. ఇదే విషయము మన టి. లక్ష్మీకాంతమ్మగారు కూడ అన్నారు. ఈ రెండు సలహాలకును నేను వారినిద్దరిని హృదయ పూర్వకముగ అభినందిస్తూ వాటినిగురించి పరిశీలిస్తానని అంటున్నాను. దీనిమీద తప్పకుండా చర్య తీసు కుంటాను.

ఇక వావిలాలవారు Scales of Pay ను గురించి మాట్లాడుతూ, ఒకేచోట పనిచేసేవారికి జీతాలలో తేడాలు ఉంటే, వాళ్లకు కడుపుమండదా అని అన్నారు.

ఒక్కే పని చేసేవారికి రెండురకాల scales of pay ఉన్నవి. వీటిని సరిజేయాలని అన్నారు. సరిచేయాలనే ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యము. ఈ suggestion ను నేను అంగీకరిస్తున్నాను. ఇలాంటి differences ఉంటే, నిజంగా చాలా కష్టముగానే ఉంటుంది. ఈ తేడాలు సరిచేయాలంటే తక్కువ జీతాలవారిని ఎక్కువ జీతాల వారితో సమానముగ తీసుకుని రావాలి. అలాచేస్తే సరిపోతుంది. అది Lower Categories లో చేయాలంటే చేయవచ్చు కాని, Deputy Secretaries, Assistant Secretaries, వీరందరు వున్నారు వీళ్లయొక్క Pay scales లో కూడ తేడాలు ఉన్నవి. వీళ్లేకాదు. ఇంకా ఇంజనీర్లుకూడ ఉన్నారు. అన్ని Categories లోనూ తేడాలు ఉంటున్నవి. ఇవి అన్నీ ఒక్కసారిగా సరిజేసేది ఎట్లా ? ఒక్కసారిగా చేయాలంటే గౌరవసభ్యులు అనుకున్నంత సులభమైన పని కాదు. క్రమేణా చేసుకొని రావాలి. ప్రభుత్వానికి ఆర్థికపరిస్థితి బాగుపడి మంచి రోజులువస్తే తప్పకుండా ఆ పని చేయటానికి ప్రభుత్వము పూనుకుంటుంది.

ఇంకొక విషయము కూడ అన్నారు. మా గుంటూరుకు ఇచ్చిన సొమ్మును తీసుకునిపోయి ఎక్కడో రాయలసీమలో ఖర్చు చేస్తున్నారు, గుంటూరుకు ఎక్కువగ allot చేస్తున్నారన్న మాటేగాని, ఆ సొమ్ము గుంటూరులోనే ఖర్చు చేయడములేదు అని అనుకుంటున్నారని చెప్పారు. నిజానికి వారు చెప్పింది నాకేమి అర్థముకాలేదు. అయినను ఆంధ్ర ప్రాంతానికి సంబంధించినంత వరకు బడ్జటులో కేటాయించిన సొమ్ము మొత్తము తీసుకునివెళ్ళి గుంటూరు, విజయవాడ ప్రాంతములోనే ఖర్చు చేస్తున్నాము. ఈ విషయము గోపాలకృష్ణయ్యగారికి తెలియకపోలేదు. కృష్ణా బారేజికి అనండి, నాగార్జున సాగర్ కు అనండి, Flood sluices కు అనండి, ఆంధ్రలో ఏ స్కీములకైనాసరే, అక్కడ కోట్లకొలది రూపాయలు ఖర్చు చేస్తున్నాము. అంతేకాని ఈ సొమ్ము అంతా ఎక్కడో రాయల సీమలోనో, లేక శ్రీకాకుళం జిల్లాలోనో ఖర్చుచేస్తే, అది అయిదు లక్షలో, పదిలక్షలో ఖర్చుచేస్తే చేయవచ్చు. కళింగ ప్రాజెక్టుకు ఎంత ఖర్చు అవుతున్నది? మహా అయితే ఆరు లక్షలో, ఏడు లక్షలో అవుతుంది. అదీ ప్రాజెక్టే ఇదీ ప్రాజెక్టే. నాగార్జున సాగర్ క్రింద 130 కోట్లదాకా ఖర్చు చేస్తున్నాము. ఈ సొమ్ము అంతా ఎక్కడికో తీసుకునిపోయి ఖర్చు చేస్తున్నామని చెప్పడము పొరబాటు. నాగార్జున సాగర్ కొరకు సిమెంటు క్రింద ఖర్చుచేసే సొమ్ము యితర చోట్లలో అన్ని స్కీములకు చేర్చినా కాదు. అంతేకాని యీ సొమ్ము ఎక్కడో కొండల మీద కృష్ణా నది నీటిని ఎక్కించటానికి డాములు కట్టడము లేదు. ఖర్చు చేసేది ఎక్కువగ గుంటూరు జిల్లాలోనే జరుగుతున్నది. గోదావరి నది యొక్క రూపురేఖలు మార్చి, ఆ నీటిని ఇంకా ఎక్కడికో తరలించడము లేదు. ఈ విషయము ఒక్క గోపాల కృష్ణయ్యగారికే కాదు అది మనకు కూడ ఉన్నది. కాబట్టి

[15th March, 1958

ఈ సొమ్ము అన్ని రంగాలలోను అవసరమున్నచోట ఖర్చు చేయాలనే ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యము. ఎక్కడో నదులు ఉన్నచోట ఈ ప్రాజెక్టులు కట్టాలి, ఇంకొక చోట కళాశాలలు నిర్మించాలి. ఆ విధముగ మార్చుకోవలసి ఉంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): ఎక్కడైతే అవసరము ఉంటుందో అక్కడ ఖర్చుచేసి, అన్ని ప్రాంతములు సమానముగ అభివృద్ధి చేయటానికి ప్రయత్నించడము మంచిది. ఆ ఆఫీసరుని, యీ ఆఫీసరుని వెంట బెట్టుకొని వెళ్లి వారుచెప్పిన దంతా చేయటానికి ప్రయత్నించ వద్దు ఆ విధానము మార్చుకుంటే బాగా ఉంటుందని నేను appeal చేశాను గాని, వేరే విధముగా అపోహపడటానికి చెప్పలేదు

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : ఎవరో అంటున్నారని గోపాల కృష్ణయ్యగారు అన్నారే కాని, వారు అనలేదు లెండి.

తరువాత Officials కొందరు insulting గా మాట్లాడారని తెలంగాణా మెంబర్లు కొందరు complaint చేశారు. వారు officials ను గురించి కూడ insulting గా మాట్లాడారు. పెద్ద పెద్ద ఆఫీసర్లు వచ్చి యిక్కడ తెలంగాణా ఆఫీసర్ల ను గురించి హీనముగ మాటాడారని అన్నారు. వావిలాల గోపాల కృష్ణయ్యగారు చెప్పేదిచూస్తే, అది తెలంగాణా అని, ఆంధ్ర అని ఏమీ లేదు. మొత్తము మీద అందరినీ insulting గానే మాట్లాడుతున్నారు అని అన్నారు. అయితే officials ఎవరైనా యీ పొదుపు అప్పును గురించి insulting గా మాట్లాడారా లేకపోతే అది బహుశ వారి ఆఫీసులో వారి క్రింద subordinate officers గా ఉన్నవారిని అదుపులో పెట్టుకొని బాగా పనిచేయించటానికి ఒకవేళ ఆ విధముగా మాట్లాడి వుంటారేమోనని నేను అనుకుంటాను. అంతేకాని ప్రజానీకాన్ని ఆ విధముగ మాట్లాడి ఉంటే, అప్పుడు దానిని గురించి మనము సవరించుకోవచ్చు. ఏదైనా మీటింగ్సులో పొదుపు అప్పులను గురించి మాట్లాడే టప్పుడు కొంచెము ఎక్కువగ చందాలు వేయండి అని కోరి ఉండవచ్చు. ఈ అప్పు వసూలు కృష్ణా జిల్లా కంటె గుంటూరు జిల్లాలో చాలా తక్కువగా అయింది చిత్తూరు జిల్లాకంటె గూడ తక్కువే. ఈ పొదుపు చందాలు కొంచెము ఎక్కువగ యివ్వండి అని అడిగితే, దానికి మనస్సుకు కష్టము తోచి మాట్లాడితే అది insulting క్రిందకు తీసుకోరాదు. మనము ఒక్క గుంటూరుజిల్లా కొరకు ఎన్నో కోట్లు ప్రాజెక్టు క్రింద ఖర్చు చేస్తున్నప్పుడు, దానివల్ల ఆ జిల్లా వాళ్లు ఎంతో లాభము పొందబోతున్నారు. అంత పెద్ద ప్రాజెక్టు కొరకు, Elctricity కొరకు కోట్ల కొలది ఖర్చు చేస్తున్నప్పుడు, మీరు కొంచెము ఎక్కువగా contribute చేయండి అని Officers appeal చేసి అడిగితే, తప్పులేదు. అంత మాత్రముచేత వారు

insulting గా మాట్లాడారనడము న్యాయముకాదు. నిజానికి ఈ Small Savings Scheme క్రింద గుంటూరుజిల్లాలో వసూలు అయిన మొత్తము కృష్ణా జిల్లాలో వసూలు అయిన దానిలో సగము కూడ కాదు. ఎంతో backward disrtrict అయిన అదిలాబాదుజిల్లాకు నిర్ణయించిన కోటా 10 లక్షలు. దాని జనాభా కూడ అయిదు లక్షలే. ఆ జిల్లాలో దాదాపు సగము మంది కొండ జాతులవారే. మన నరసింగరావుగారు, మిగిలిన వారు ఎవరో కొంత మంది ఆ జిల్లా నుంచి వచ్చిన వారే. వారు తప్ప మిగిలినవారు అందరు కొండ జాతుల వారు. అలాంటి జిల్లావారు కూడ ఎక్కువగ contribute చేశారు. ఏమైనప్పటికినీ సోదర సభ్యులందరు, ఉద్యోగస్థులకు తగినంత సహకారము యిచ్చి, ప్రజానీకాన్ని ప్రోత్సహించినట్లైతే, యీ స్కీము successful గా carry out చేయగలమనీ నానమ్మకము. ఒక్క గుంటూరుజిల్లాలో ఏ 20 లక్షలో వసూలుచేసి యున్నట్లైతే బాగా ఉండేది. వరంగల్లులోగాని, చిత్తూరులోగాని, అదిలాబాదులో గాని వారివారికి నిర్ణయించిన quotas పూర్తిచేసి, యింకను దానికి పైగానే వసూలుచేయటానికి ప్రయత్నిస్తున్నారు. ఈ వసూలు విషయంలో గుంటూరుజిల్లా చాల వెనుకబడి యున్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారికి, యింకను మిగిలిన మిత్రులందరికీ గూడ యీ ఉద్యమము చాలా అవసరము గనుక, వసూలు ఎక్కువగ చేయటానికి ప్రయత్నించమని కోరుతున్నాను. ఎక్కడో బొత్తుగా లేనివారివద్దకు పోయి, రూపాయి, అర్ధ, ఒకటి, రెండు యీ విధముగా పీడించి వసూలుచేసేబదులు, యివ్వగలవారివద్దనే మరింత వసూలుచేయటానికి ప్రయత్నించాలని అంటున్నాను. పెద్దవాళ్ళు యివ్వగలవాళ్ళను అడిగి పుచ్చుకొనవచ్చు దీనికి income-tax లేదు. అయినను, 25 వేలకంటె contribute చేయటానికి వీలులేదు. గనుక పెద్దవాళ్ళనే ఎక్కువగా ప్రోత్సహించి వసూలు చేస్తే ఎంతో ఉపయోగముగ ఉంటుంది. ఈ కార్యక్రమానికి గట్టిగా పూనుకోండి. అంతే కాని ఇవ్వలేని వాళ్ళను పీడించడము మంచిదికాదు.

ఇక పోతే చన్నప్పగారు, చంద్రమౌళిగారు కొద్దిగా constructive సలహాలు యిచ్చారు. అవి నేను నోటుచేసుకున్నాను.

ఇక మన దివి కొండయ్య చౌదరిగారు మాట్లాడుతూ ఏవో కొన్ని సలహాలు యిచ్చారు. వాటి అన్నింటినీ నేను అంగీకరించగలనుగాని ఒక్క దానికిమాత్రము నేను అంగీకరించడములేదు. పార్టీ నాయకుని ఎన్నికప్పుడు ఏదో political crisis వచ్చినప్పుడే M. L. A. లకు మర్యాద అనేది ఉన్నది, మిగిలిన సమయములలో వాళ్ళకు మర్యాద అనేది లేదని అన్నారు. అయితే కొండయ్య

[15th March, 1958

చౌదరి గారిని నేను ఒక్క విషయము అడుగుతున్నాను. నాయకుని ఎన్నిక జరిగినప్పుడు ఏమండి! కొండయ్య చౌదరిగారు! మీరు ఎక్కడ ఉన్నారు? అని నేను ఎప్పుడైనా అడిగినానా అని ఇప్పుడు వారిని అడుగుతున్నాను. Crisis మరలరాలేదు గనుక మరల యీ నాడు వారిని గౌరవించలేదని అంటే ఒప్పుకుంటాను గాని, Leader ఎన్నిక అయినప్పుడైనాసరే, ఏమండీ మీరు ఎక్కడ ఉన్నారు. రండి అని గౌరవించి, ఆరోజున ఉప్మా కాఫీలు యిచ్చి, యీ రోజున యివ్వకపోతే ఆ పొద్దున అంత గౌరవించారే యీ రోజున యివ్వలేదేమి? అని అనవచ్చు. వారినే కాదు, ఇంకా ఎవరినైనాసరే, సాధారణముగ నేను ఎప్పుడు ఏదో పని చేసుకుంటూంటాను కాని అప్పుడు ఎప్పుడో గౌరవించి యీ నాడు గౌరవించడము లేదంటే, ఇప్పుడు ఇచ్చిన గౌరవమునే, నేను ఆ నాడు యిచ్చానే గాని, ఒక్క దమ్మిడీ ఎత్తు గౌరవము కూడ ఆ నాడు ఎక్కువ యివ్వలేదు. ఈ నాడు తక్కువ ఇవ్వలేదు. నేను ఎప్పుడు ఎవరికైనా ఒకే విధమైన గౌరవము ఇస్తూంటాను Leader ఎన్నిక రోజున ఓటు ఎవరు ఇచ్చారో, ఎవరు ఇవ్వలేదో, ఎవరు బలపరుస్తున్నారో, ఎవరుకాదో, ఎవ్వరికీ తెలియదు. ఆ ఎన్నికలో secret voting జరిగింది. ఒక పక్షమును బలపరుస్తానని చెప్పి ఇంకొక పక్షమునకు ఓటు చేసే పెద్దలు కూడ ఉండకపోరు. అలా చేయడము తప్పు. కొండయ్య చౌదరి గారు నా వద్దకు వస్తూనే ఉన్నారు. ప్రాజెక్టుల విషయము చెబుతూనే ఉన్నారు. ఈ దినము ఉదయమో, నిన్న సాయంత్రమో, కోర్టులను గురించి చెప్పారు. విన్నాను. అంతవరకే నేను యిచ్చే గౌరవము. అంతకంటే ఎక్కువ గౌరవము ఏమి యివ్వమంటారు? గౌరవ సభ్యులు వచ్చినప్పుడు చెప్పినదేదో వింటాము. చేతనైతే చేస్తాం. లేకపోతే వీలులేదని చెబుతాము. అంతవరకే నేను గౌరవించగలను. నేను ఒకప్పుడు ఇచ్చిన గౌరవమునే ఇప్పుడు కూడ ఇస్తూన్నాను. ఒకప్పుడు హెచ్చులేదు, ఇప్పుడు తక్కువలేదు. ఎప్పుడు ఒకటే విధమైన గౌరవము యిస్తున్నాను. అంతకంటే ఇంకా ఏవిధముగ గౌరవించాలో నేర్పితే, నేను నేర్చుకుంటాను.

పూర్వం కొన్ని ప్రభుత్వాలు చెట్టు క్రిందనే ఉత్తరువులు వేసేవి అని కొందరు quote చేశారు. ఎక్కడ పడితే అక్కడ చెట్టుక్రిందనే ఉత్తరులు వేస్తే పరిపాలనంతా—పనులన్నీ ఏమి కావాలి? "చెట్టు క్రిందనే ఉత్తరువులు వేయాలా, ఏమిటి యీ పద్ధతి" అని నేను యిదివరకు అనుకొనే వాడను. కాని కొంచెం చదువుకున్న తరువాత, చెట్టు క్రిందనే ఉత్తరువులు వేస్తే అవి ఎంత ప్రమాదకరమైన ఉత్తరవులు అవుతాయో తెలిసింది. ఏదో ఫలానాచోట ప్రమాదం వచ్చింది. అక్రమం జరిగింది అని కొందరు చెబుతారు. అక్రమంగానే ఉన్నది, వారు చెప్పినది నిజమే అనుకుంటాము, నిజమే అనుకొని ఆ అక్రమాన్ని నివారించడానికి

అక్కడనే ఉత్తర్వులు వేస్తే, తరువాత డిపార్టుమెంటుల ద్వారా enquiry చేయిస్తే మనం అనుకున్నది నిజం కాదు. ఎంత పొరబాటుగా ఉత్తరువులు వేశాము అని బాధపడవలసి వస్తుంది. ఎవరో ఒకరు చెప్పిన దానిని బట్టి one sided గానే విని, అది నిజమే అనుకొని ఉత్తరువులు వేస్తే చాలా ప్రమాదాలు జరుగుతాయనే విషయం నాకు అర్థం అయినది. చెట్టు క్రింద ఉత్తరువులు వేసే విధానాన్ని అవలంబించితే యీ రాజ్యాంగం నడపడం చాలా కష్టం. పార్టీ సభ్యులలో, స్నేహితులలో, బంధువులలో వచ్చి ఫలానా Sub-Inspector చాలాదుర్మార్గం చేస్తున్నాడు. మెహిదీ నవాజ్ జంగ్ గారి వద్ద రూ.లు 100/- రావి నారాయణరెడ్డిగారి వద్ద రూ.లు200/- లంచం పుచ్చుకున్నాడు అనిచెబితే దానికి సంబంధించిన మంత్రిగారు ఆ Sub-Inspector ను suspension లో పెట్టాలని వెంటనే ఉత్తరువులు వేస్తే అతని గతి ఏమికావాలి? ఈవిషయాన్ని సభ్యులు ఆలోచించాలి. Local factions వల్ల, వారికి ఉండే కోపతాపాలవల్ల యిటువంటి సందర్భాలు వస్తుంటాయి. లేకపోతే ఒక పెద్దమనిషి వెళ్ళి ఆ Sub-Inspectorను influence చేయడానికి ప్రయత్నిస్తే, ఆయన లొంగకపోతే వారిమీద నేరం మోపి ఉండవచ్చు. corruptionసంగతి వద్దు, మంచిపనినే తీసుకుందాము. ఒకచోట స్థలంకాళీగాఉంది school భవనంకు కావాలి, ఆస్థలం ఇప్పించండి, schoolకు building కట్టించుకుంటాము అని అడుగుతారు. వారు డబ్బు ఖర్చుపెట్టి school building కట్టించుకుంటామంటున్నారు. ఈ కోరిక ఎంత సమంజసంగా కనబడుతున్నదో ఆలోచించండి. న్యాయంగానే ఉన్నదనుకొని అక్కడనే ఉత్తరువులు వేస్తే తరువాత చాలా చిక్కులు ఏర్పడతాయి. ఈ విషయం నేను అనుభవంమీద చెబుతున్నాను. ఆ స్థలం వారికి సరిపడని వారిదెవరిదో అయివుంటుంది. అక్కడ ఫలానా రామయ్యను ఇల్లు కట్టుకోకుండా చేయాలిఅనే దృష్టితో school పేరుతో ఆ స్థలాన్ని అతనికి లేకుండా చేయాలని ప్రయత్నించేవారున్నారు. ఈ విధంగా అర్జీలు పెట్టిన instances యిప్పుడు కూడా ఉన్నాయి. ఈ విషయాలన్నీ గమనించకుండా చెట్టు క్రిందనే ఉత్తరువులు వేసినట్లయితే చాలా చిక్కులు వస్తాయి. School building కు స్థలం ఇవ్వడం మంచిపనే కావచ్చు, కాని అట్లా అనుకొని, వాస్తవ పరిస్థితిని తెలుసుకోకుండా ఉత్తరువులు వేస్తే ఆవును చంపి చెప్పులుదానం చేసిన పద్ధతిగా తయారవుతుంది. మంచిపనికి చెట్టుక్రింద ఉత్తరువులు వేసే విధానం కొంతకాలం పోయిన తరువాత వస్తుందేమో, కాని ప్రస్తుతం అట్టి విధానంతో పరిపాలనచేయడం సాధ్యంకాదు, మంచిది కూడా కాదని నా అభిప్రాయం. ఎవరో యీ విధంగా చేస్తున్నారని కొంత మంది చెప్పారు. వారు ఎట్లా చేస్తున్నారో ఏమో నేను చెప్పిన ఇబ్బందులన్నీ వస్తున్నాయో లేదో, ఒక team ను పంపి study చేయించాలి.

ధర్మ బిషంగారు నల్లగొండలోని small-pox గురించి చెప్పారు. ఇది దేశంలో చాలా చోట్ల విజయనగరం, విశాఖపట్టణం, నల్లగొండ మొదలైన అన్ని ప్రాంతాలలోనూ ఉన్నది. ఈ మధ్యన ప్రిజెష్టు ప్రాంతంలో కొంచెం కలరా కూడా వచ్చినట్లు తెలుస్తోంది. వాటినిగురించి నేను ఇప్పుడు details ఏమీ చెప్పలేను. వారు చెప్పినది అబద్ధమని చెప్పవలసినపనిలేదు. అది నిజమేకావచ్చు. నాకు అందిన Official figures లోనే పొరపాటు ఉన్నదేమో. ఔననికాని, కాదనికాని యిది నిజమనికాని, అది నిజమనిగాని నేను ఇప్పుడు చెప్పలేను. వారుచెప్పిన విషయాలను తీసుకొని పరిశీలన చేస్తాము. Health Demand వచ్చినప్పుడు వారుగాని, ఇంకొకరుగాని యీ విషయం మాట్లాడితే అప్పుడు దానినిగురించి సమాధానం చెబుతాను.

రాజేశ్వరరావు గారు ఆఫీసరులకు overwork అవుతున్న దన్నారు. "ఒక్కొక్క ఆఫీసరుకు 100, 150 files వస్తున్నాయి, చాలా కష్టంగా ఉన్నది, ఇప్పుడు retrenchment చేయడం చాలా తప్పు" అన్నారు. అయితే వారికి ఒక్కొక్కరికీ 150 files వస్తూంటే వారందరి దగ్గరనుంచీ మాకు వచ్చే ఫైల్సు ఎన్ని ఉంటాయో ఆలోచించండి. Heavy work ఉన్నమాట వాస్తవమే. కాని "surplus staff ఉన్నది. తగ్గించాలి" అని ఎవరో మంత్రులు చెప్పలేదు. ఒకవేళ Politician ఎవరైనా అట్లాచెబితే, పొరపాటు చేస్తున్నారు, Secretariat లోంచి చాలామందిని తీసేస్తే ఎట్లా పని జరుగుతుంది అనేవిషయం పునరాలోచించ దానికి అవకాశం ఉండేది. Officers నే వేశాము. సుబ్రహ్మణ్యంగారు, అబ్బాసీగారు, ఇక్కడ ఉన్న రామకృష్ణరాజుగారు - వీరందరిని బ్రహ్మానందరెడ్డిగారి అధ్యక్షతన కమిటీగా వేశాము. Officials ను వేయకుండా ఎవరో politicians చెప్పిన మాటలనుబట్టి తొందరపడి ఉద్యోగులను తీసేయాలనే నిర్ణయం తీసుకోలేదు. Secretariat కు వెళ్లి. అన్ని డిపార్టుమెంటులనూ చూచి ఏ ఉద్యోగి ఎంత పని చేస్తున్నాడు, Upper Division clerks ఏమి పని చేస్తున్నారు, Lower Division clerks ఎట్లా కూర్చుంటున్నారు అన్ని విషయాలూ పరిశీలించిన తరువాతనే నిర్ణయం జరిగినది. ఇక్కడ కాగితం అక్కడికి, అక్కడి కాగితం యిక్కడికి అందించడానికే కొంతమంది గుమాస్తాలున్నారట. ఇవన్నీ చూచి, కమిటీవారు చెప్పిన సలహాలనుబట్టి నిర్ణయం చేయబడినది కాని, తొందరపడి తీసుకొన్న decision కాదు.

శ్రీ ఎం. రాజేశ్వరరావు:—Retrenchment చేయకూడదని నేను చెప్పలేదు. ఇప్పుడున్న పద్ధతి ప్రకారం ఇప్పటికే over-work ఉన్నది. అందువల్ల procedure ను change చేయకుండా retrench చేస్తే చాలా ప్రమాదానికి దారి తీస్తుందేమో అన్నాను.

శ్రీ యన్. సంజీవరెడ్డి:—ఇప్పుడున్న Procedure ను administer చేస్తుండగానే వారు చెప్పిన report ప్రకారం retrenchment చేయవలసి వచ్చింది. Procedure ను మార్చాలని ఆకమిటీ చెప్పలేదు. ఈ Procedure ఉంటేనే యింత మంది తగ్గించుకోవలసి వచ్చింది. ఈprocedureను కూడా simplify చేస్తే యింకా ఎంత మందిని తగ్గించవలసి వస్తుందో! That is a further question to be looked into. తెలంగాణా ఆఫీసరులలో unqualified వారు చాలా మంది ఉన్నారన్నారు. వారిని lighter work కు transfer చేయాలన్నారు. ఆ పని చేయకుండానే యింత గొడవ వస్తున్నది, సభ్యుల సలహాలను పాటించి ఈపనికూడా చేస్తే యింకా చాలా ప్రమాదం వస్తుంది. అందుచేత పనిచేసినా, చేయకపోయినా ఇపుడున్న వారిని ఉన్నట్లుగానే ఉంచితే మంచిది, Seniority ని మాత్రం తప్పకుండా గమనించాలి. B. A. pass అయినవారు, Intermediate pass అయిన వారూ ఉంటారు. తెలంగాణా వారిలో కొంతమందికి ఇంగ్లీషు రాకపోవచ్చు. ఇదివరకు ఇంగ్లీషు వచ్చి తీరాలిఅనే నిబంధన వారికి లేదు. ఉర్దూలోనే కార్యక్రమం జరుపుకున్నారు. ఉర్దూలో బాగా వ్రాయగలిగిన ఉద్యోగు లున్నారు; కాని ఈ నాడు చిన్నఉద్యోగాలకీ, పెద్ద ఉద్యోగాలకీ కూడా ఇంగ్లీషువచ్చి తీరాలి, వారికి ఉర్దూ ఒక్కటే తెలుసును కాబట్టి ఉద్యోగంలో ఉండడానికి వీలులేదు అంటే బాగా ఉండదు. అది సబబుగాదు. వారిని అట్లానే అట్టే పెడితే అవసరమైతే ఉర్దూలోనే వ్రాస్తూంటారు. ఇక ముందు మాత్రం ఆంధ్రి రూల్సు అన్నీ తెలంగాణాకు కూడా వర్తింపజేస్తున్నాము. B. A., Intermediate, Matriculation మొదలైనవి pass కావాలని, Service Commission పరీక్ష pass కావాలనీ అంటున్నాము. కాబట్టి యిప్పుడే తొందరపడి అవన్నీ మార్చడం మంచిదికాదు.

[ఒక గౌరవ సభ్యుడు లేచి నిలువబడెను.]

మిస్టర్ స్పీకర్ : ముందు అధ్యక్షా అని పిలిచి అధ్యక్షుని యొక్క attention ను draw చేసి, అప్పుడు point of information అనో, point of order అనో మాట్లాడేందుకు హక్కు ఉన్నది, అవకాశం ఇస్తాను. సాధారణంగా పార్టీ నాయకులు ఏవో అడుగుతున్నారు. దానికి నేను పెద్ద పట్టింపుచేయడం లేదు. కాని, సభ్యుల హక్కు పోయిందనికాదు, అధ్యక్షా అని అడగాలి.

ఒక గౌ॥ సభ్యుడు:—Corruption గురించి ప్రతిపక్షంవైపునుంచి చేయబడిన ఆరోపణకు మంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరం ఉన్నది; చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:- Corruption గురించేకాదు. ఇంకా చాలా విషయాలు ఉన్నాయి. అవన్నీ బయటకు తీయవలసివస్తోంది; అయినా నేను యీ

విషయమై నిన్ననే చెప్పాను. అప్పుడు వారు సభలో లేరోమో ఇప్పుడు మళ్ళీ చెప్పాలంటే 'పెద్దరెడ్డి వచ్చె మొదలాడు' అన్న సామెతగా తయారవుతుంది. నిన్న చెప్పినదానికంటె ఎక్కువ చెప్పడానికి ఏమీలేదు. ఉద్యోగస్థులపైన corruption ఉన్నదని పత్రికలలో వ్రాస్తున్నారు ఆ విషయం గురించి ఏమి చర్యలు తీసుకోవాలి? ఆ ఉద్యోగస్థులు case పెడతారో, లేదో చూస్తాము. "మేమే కాదు; ఎ. సి. సుబ్బారెడ్డిగారుకూడా charge చేశారు కదా" అన్నారు. ఎ. సి. సుబ్బారెడ్డిగారు charge చేశారు, తీర్మానంచేశారు. దానిపైన ప్రభుత్వం ఏమీ enquiry చేయకుండా ఊరుకొనలేదు. Officers పైన allegations వస్తే enquiry చేయడం లేదని ఎవరైనా అనుకుంటే అది చాలా పొరబాటు. Allegations వచ్చినంతమాత్రాన నూటికి నూరుపాళ్ళు నిజమని చెప్పడానికి వీలులేదు. అట్టి allegations ప్రతిపక్షంవారు చేశారు, కాబట్టి నూటికి నూరుపాళ్ళూ అబద్ధం అని చెప్పడానికి వీలులేదు. ఆనాడు రత్న సభాపతి శాసనసభ్యుడు కాదు. వారు తరువాత వచ్చారు. ఎ. సి. సుబ్బారెడ్డిగారూ, వీరూ యిప్పుడు allegations చేస్తున్నారు. 1954 వ సం॥ లో నేను పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రిగా ఉన్నప్పుడు యిటువంటి allegations విని, C. I. D. enquiry జరిపించానని తెలిస్తే వారికి యిది ఒక news గా ఉంటుందనుకొంటాను. Head of the Department పైన enquiry పెట్టించడమనేది చాలా అరుదుగా జరుగుతూ ఉంటుంది, ఒక ఆఫీసరు dynamic గా పనిచేస్తున్నప్పుడు కొంత offend చేస్తాడు, కొన్ని పొరపాట్లు జరుగుతూ ఉంటాయి. Under-hand dealings ఏమైనా ఉంటే ఉండవచ్చు. Until one proved guilty, he is supposed to be innocent.

తరువాత ప్రాపర్ ఎవిడెన్సు లేక ట్రిబ్యునల్‌లో నిలువనప్పుడు లేదా ఛార్జెస్ ప్రూవ్ కానప్పుడు ఎవ్వరినీ శిక్షించ వీలుకాదు. మరి అటువంటి ఆఫీసర్ల ఉద్యోగకాలాన్ని ఎందుకు extend చేస్తున్నారు అని అడుగవచ్చు. ఒక ఆఫీసరు చాలా చురుకుగా పనిచేస్తున్నప్పుడు, ఎక్కడా short fall అనేది లేకుండ పని చేస్తున్నప్పుడు వారిని రిటైర్ చేస్తే చేయవచ్చు. కాని అంతకంటె మంచి ఆఫీసరు వస్తే మనం సంతోషించవచ్చు. ఎవరో మంచివారు వస్తుంటే వారిని అణచిపెట్టుటకు సంకల్పించినది కాదు. నేను, గోపాలరెడ్డిగారు, నరసింగరావుగారు ముగ్గురం రికార్డ్సు తెప్పించి పరిశీలన చేసినాము. C. I. D. enquiry జరిపించినాము. ఆయన నరసింగరావుగారికి ఆప్తుడు కాడు; నాకు బంధువుకాడు. ఆయనను ఉంచుటకు రెండు కారణములున్నవి. ప్రూఫ్‌కానిదే ఎవ్వరినీ శిక్షించుటకు వీలు లేదు. అతనిని తీసివేసినప్పుడు వచ్చువాడు మంచివాడుగా ఉండాలి. మేము ముగ్గురం ఆలోచించి కొన్ని నెలలపాటైనా కనీసం తెలంగాణ స్కీములు అమలు జరుగువరకు యథాతథంగానే ఉండనివ్వాలని అనుకొన్నాము. ఆంధ్రలో ఎలెక్

15th March, 1958]

ట్రిసిటీ పనులు 30 సంవత్సరములలో కావలసినవి మూడు సంవత్సరములలో చేయబడినవి. ఇప్పుడు కొంచెం పని మందగించినది. తెలంగాణలోని పనులకు కొంచెం tempo ఇవ్వాలి. రామగుండం స్కీము పూర్తి అయినది. దానిని అనుభవమునకు తెచ్చుకోవాలి. నల్లగొండ, అదిలాబాదు జిల్లాలలో గూడ కరెంటు లేదు. ఇక్కడ త్వరత్వరగా ప్రోగ్రామ్సు ప్రకారం పని జరగాలి. అటువంటి అపేక్ష నరసింగరావుగారికి ఉండుటలో ఏమీ తప్పులేదు. ఈ పని జరుగుటకు సమర్థులైన ఆఫీసర్లు కావాలి. అంతేకాని ఆయన corrupt అయినా వారిని ఉద్ధరించాలనో లేక ఆయనకు పది లక్షల అని ఉండేదానికి మరొక పది లక్షలకు చేకూర్చుకోనివ్వాలనే అపేక్ష ఎవ్వరికి లేదని నేను చెప్పుచున్నాను, అలాంటివి తెలంగాణలో జరిగివుంటే అసెంబ్లీలోనే చెప్పాలని లేదు, ఈ విషయాలలో మాత్రం ఎప్పుడు చెప్పినాసరే చర్య తీసుకొనుటకు నేను సిద్ధంగా ఉన్నాను. నరసింగరావుగారు కూడ సంపూర్ణంగా సహకరిస్తారని చెప్పుచున్నాను. ఈ విషయంలో మాకు పూర్తి అంగీకారం ఉన్నది. Difference of opinion ఏమీలేదు.

ఫెర్నాండెస్‌గారు మాట్లాడుచూ 'Keep English for some time; do'nt impose Telugu too much' అని అన్నారు. నిజంగా కొన్ని ఇబ్బందులున్నాయి. తొందరపడి తెలుగు ప్రవేశపెట్టినచో ఉర్దూమాత్రం తెలిసిన మిత్రులకు కష్టంగా ఉంటుందని నేనుగూడ చెప్పినాను.

తరువాత అంథోనిరెడ్డిగారు God made the Government bnt devil made the secretariat అన్నారు. దానిని చూస్తే ఆయన ఎంత బాధపడినారో అనిపిస్తుంది. హరిజనులకు ఇచ్చిన concessions ను క్రిస్టియన్ హరిజన్సుకు గూడ ఇవ్వాలని గత రెండేండ్ల నుండి కృషిచేస్తున్నారు. ఆ ప్రిన్సిపిల్‌ను నేను అంగీకరించాను. క్రిస్టియన్ ఐనా పేదవాడు పేదవాడే. సంజీవయ్యగారు కూడ ఇదే అభిప్రాయంతో ఉన్నారు. అందుకు సంబంధించిన కాగితములు పైకిరాలేదు. కొంచెం అక్కడ పేపర్ల ఆలస్య మౌతుంటవి. మేము చూచిన తరువాత కూడ further enquiry కి పోతుంటవి. అది ఒక మహాసముద్రము. M. L. As కు పేపరు ఎక్కడ ఉండేది తెలియకపోవడం కాదు. మంత్రులకు, ముఖ్య మంత్రులకు కూడ అంత సులభంగా తెలియదు. ఒకసారి ఆర్డరు వేసిన ఫైల్ కూడ కనపడడం కష్టం. దానిని simplify చేయుటకు ఒక కమిటీని వేసినారు. రెడ్ టేపిజం గురించి ఇంతకంటె ఎక్కువ చెప్పడం మంచిది కాదనుకొంటాను.

కాశిరెడ్డిగారు ఉద్యోగులలో అసంతృప్తికి కారణ మేమిటో ముఖ్యమంత్రిగారు చెప్పలేదు అన్నారు. నేను ఆ విషయం గురించి చెప్పినాను. ప్రిమోషన్ కావాలనే అపేక్షేకారణం. అతనికి ప్రమోషన్ రాకపోతే 'నేను తెలంగాణ వాడిని కాబట్టి ఇవ్వలేదు' అంటాడు. ఆంధ్ర ప్రాంతంవానికి రాకపోతే 'కావలసిన

వాడికి ఇచ్చారు. నాకు ఇవ్వలేదు' అంటాడు. అది Personal factor. అంతే కాని, అక్కడ రాజకీయ భేదాలు లేవు.

బ్లాకు కమిటీలు మొదలైనవాటిలో కమ్యూనిస్టుల సహకారం తీసుకో వడం లేదు అన్నారు. All M. L. As are members of the Block Committe అన్నప్పుడు సహకారం తీసుకోక పోవడమేమిటి? ఏ ప్రపొర్షన్‌లో M. L. As ఉన్నారో ఆ రీతిగా బ్లాకులలో మెంబర్సుగా ఉన్నారు. కమ్యూనిస్టులని, సోషలిస్టులని వారందరిని తీసివేయాలని మేము ఎప్పుడూ ఉత్తరువులు జారీచేయలేదు. సెంటర్‌లో కమిటీని వేసినప్పుడు గూడ సుందరయ్యగారు, నాగిరెడ్డిగారు మెంబర్లుగా ఉన్నారు.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి : అధ్యక్షా ! నామినేటెడ్ సభ్యులలో discrimination జరుగుచున్నది.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : నామినేటెడ్ సభ్యులు లేరు. Co-opted సభ్యులు. ప్రభుత్వం నామినేట్ చేసి పంపుటలేదు. Co-opt చేసుకోండి అని అన్నాము. ఎవరికి మెజారిటీఉంటే వారు వస్తారు.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి : అధ్యక్షా ! నల్లగొండ జిల్లాలోని 12 సీట్లలో 9 సీట్లు మాపార్టీకి వచ్చినవి, 18 మంది Co-opted సభ్యులలో మా పార్టీ తరఫు నుండి యిద్దరినే తీసుకున్నారు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : చాలా సంతోషం. నారాయణరెడ్డిగారు చాలా ఉదారంగా ప్రవర్తించారు. ఆవిధంగానే అందరూ ప్రవర్తించాలని కోరుచున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) : అధ్యక్షా ! నల్లగొండ జిల్లాలో బ్లాకు కమిటీలో ప్రత్యేకంగా కాంగ్రెసు వారినే వేసుకోవడం జరిగింది.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : ఆ విషయం గురించి ఆలోచిస్తాము. రాజుగారు కూడ వింటున్నారు. వారు సహకార మిస్తాము అంటున్నారు. ఇప్పుడు నలుగు రున్నచోట ఇంకొక ఇద్దరిని వేసుకొన్నందువల్ల వచ్చే ప్రమాద మేమీ లేదు. వారికి బత్తాలు ఇచ్చేది కూడ లేదు. కాబట్టి వారి సహకారం కూడ తీసుకొంటా రని ఆశిస్తున్నాను.

సంఛా నారాయణప్పగారు మాట్లాడుతూ మేము 'అసెంబ్లీలో ఎన్నో సూచనలు చేస్తుంటాము. వాటిని ప్రభుత్వం అమలు చేయగలదో లేదో తెలియ జేస్తుండాలి' అని అన్నారు మంచి సలహాలే ఇస్తున్నారు. కాని ఎలా తెలపడం? అనేక కొందరు సలహాలు ఇస్తుంటారు. హాస్టలు కావాలనో, చెరువుకు రిపేరు కావా లనో లైబ్రరి కావాలనో ఎన్నో చెప్పుతుంటారు. అవి అన్ని ఒక్కసారి చేయుటకు ఎలా సాధ్యమౌతుంది?

నారాయణప్పగారు తుంగభద్ర కాల్వకు ఎక్కువ డబ్బు మంజూరు చేయుటకు ముఖ్యమంత్రిగారు ప్రయత్నించాలని అన్నారు. ప్రయత్న లోపం లేదు. రెండవ ప్లానుకు ఎంత కేటాయించినామో అంతే సంపాదించుటకు వీలవుతుంది. ఎక్కువ కావాలంటే కేంద్ర ప్రభుత్వంగూడ ఇచ్చే స్థితిలో లేదు. ఎక్కడో ఒక చోట పొదుపుచేసి second plan ను పూర్తి చేయాలని వారే బాధపడుతూ ఉంటే, మనం డబ్బు ఎక్కువ అడిగినా ఇస్తారనే నమ్మకం లేదు. తుంగభద్ర ఎగువ కాలవకు సంబంధించి 40, 50 లక్షలు ఖర్చుపెడుతున్నాము. మైసూరు ప్రభుత్వము కూడా ఖర్చుపెడుతోంది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కేటాయించిన మొత్తమునంతా రానున్న రెండు సంవత్సరాలలో ఖర్చుపెడతాము.

నాగార్జునసాగర్‌కు ప్లానులో వున్న 7 కోట్ల రూపాయలు కాక దాదాపు 9 కోట్లు ఖర్చుపెడుతున్నాము." పని చురుకుగానూ, న్యాయంగానూ జరుగుతోంది అని ఢిల్లీ ప్రభుత్వము ఒప్పుకొన్న తరువాత తప్పక సహాయము చేస్తారు. బడ్జెటులో లేని డబ్బుకంటే ఎక్కువ డబ్బు వారు ఇస్తారని ఆశిస్తున్నాను. వంశధార ప్రాజెక్టు వచ్చే సంవత్సరం ప్రారంభిస్తామని అనుకొంటున్నాము. ఈ మూడు ప్రాజెక్టులు ఆంధ్రదేశంలో ప్రారంభం అయ్యేటట్లు ప్రయత్నిస్తాము.

హయగ్రీవాచారిగారు కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ ఇచ్చారు. విద్యామంత్రిగారు ఉపాధ్యాయుల సంఘానికి ఇంటర్వ్యూకూడా ఇవ్వలేదని చెప్పారు. మరి వారు ఏ పనిమీదనైనా వున్నారో, లేక Camp కు వెళ్ళారో! శాసన సభకు వెళ్ళే ముందో, మీటింగ్‌లో వున్నప్పుడో, భోజనానికి వెళ్లేముందో, పడకగదిలోనికి పోతున్నప్పుడో, ఇంటర్వ్యూ కావాలని అడుగుతూ వుంటారు. ఆ సమయంలో వీలులేదని చెబితే వారికి బాధ కలుగవచ్చు. వారు చెప్పినవాటిని అమలుజరిపినా, జరుపక పోయినా interview ఇస్తే బాగానే వుండేది. మంత్రిగారు ఏ కారణాలవల్ల ఇవ్వలేదో? వారు ఆయుర్వేద కాలేజీల గురించి చెప్పారు. Why not give all the money అని అడిగారు. 60 వేలను ఇవ్వటానికి నాకేమీ ఆక్షేపణ లేదు. ఉన్న funds తో రెండు మూడు కాలేజీలను పెట్టటమా, లేక 2, 3 లక్షలు ఖర్చుచేసి ఆయుర్వేద కాలేజీని డెవలప్ చేయటమా అనేదే ప్రశ్న. 60 వేలు ఇవ్వటానికి ఏమి అభ్యంతరము? అది నా స్వంత డబ్బు కాదు. ప్రజల డబ్బును, ప్రజల తరఫున ప్రభుత్వము పంచిపెడుతోంది. పూరికే లక్షలు ఇస్తామని చెప్పటానికికూడా వీలు లేదు. ఆర్ట్సు కాలేజీలు వున్నాయి. నేను వెళ్ళి చూచాను. వాటికి ఎక్కువ సహాయము చేయవలసి వుంది. విద్యాశాఖా మంత్రిగారు ఆ కార్యక్రమములోనే నిమగ్నులై అవసరమైతే యింకా ఎక్కువ డబ్బును ఇవ్వటానికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను. ఇంజనీరింగ్ కాలేజీ గురించికూడా హయగ్రీవాచారిగారు మాట్లాడారు. 112 మంది సంతకాలు చేశారు. సుందరయ్యగారు, రావి నారాయణ

రెడ్డిగారు మొదట్లో సవాకంతా కూడా చేశారు తాను సంతకం చేసినప్పటికి ఇప్పుడు withdraw చేసుకొంటానని లక్ష్మీకాంతమ్మగారు చెప్పారు Withdraw చేసుకోవలసిన అవసరం ఏమి వచ్చింది ఎందుకు పెట్టారని నేను సుందరయ్యగారిని అడిగాను "ఏం చేయాలి అడిగితే వద్దనటం కష్టము. వద్దంటే తెలంగాణాకు వ్యతిరేకంగా అంటారేమోనని పెట్టానని" వారు చెప్పారు నేను దానిని అంగీకరించాను పెట్టటానికి నాకు ఏమి ఆక్షేపణలేదు కాని రంగారెడ్డిగారు "అది Centrally sponsored college, దానిలో ఇతర స్టేటు పిల్లలను కూడా తీసుకోవలసివస్తుంది అది తెలంగాణాకు నష్టంకదా" అని చెప్పేవరకు నాకు తెలియదు. అయినా పెడతామని చెప్పాము కనుక కేంద్ర ప్రభుత్వంవారు అడిగినపుడు అక్కడే పెట్టమని మన విద్యాశాఖ మంత్రిగారు రికమెండ్ చేస్తారు. కాని ఆ కాలేజి అక్కడ పెడితే ఏమి లాభం అని సభ్యులు అనుకొంటే, ఈ నెలాఖరులో meet అయ్యే రీజనల్ కమిటీలో స్టేటు కాలేజి కావాలని కోరితే అది పెట్టటానికి ఆక్షేపణలేదు. ఒకసారి పొరబాటుచేస్తే, దానిని తరువాత దిద్దుకోవచ్చును.

శివయ్యగారిని నేను ప్రత్యేకంగా అభినందించాలి. అందరము కలసి పని చేయాలన్నారు. ఎన్నికలలో దెబ్బలాడుకొన్నా, తలలు పగలుగొట్టుకొన్నా తరువాత అంతా మరచిపోవాలి. We are hear for a particular purpose. టాలరేషన్ లేకపోతే ఏపని జరగదు. ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు మంత్రివర్గానికి చెప్పమని గౌరవ సభ్యు లందరికి మనవి చేస్తున్నాను. కొందరు చెప్పినవి చేస్తున్నామని, కొందరు చెప్పినవి చేయటంలేదని అనకుండా ఏ కారణాలవల్ల ఏ ఇబ్బందులవల్ల చేయటంలేదో గమనించాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాయలసీమ అభివృద్ధికి శ్రీ బాగ్ ఒడంబడిక వుందని అన్నారు. దానిని కల్లూరి సుబ్బారావుగారు చేశారు. అప్పుడు మేమంతా students గా వున్నాము. దానికి మనము బాధ్యులము కాము. ఆంధ్ర రాష్ట్రములో వుండగా వారు శాసన సభ్యులుగా లేరు. నేను ప్రప్రథమముగా చేసిన పని రాయలసీమ డెవలప్ మెంట్ బోర్డును రద్దుచేయటం. ఆబోర్డులో కూడా స్కూల్సు, కాలేజిలు కావాలని తీర్మానాలు చేశారు. కాని ఏ పని జరుగలేదు. ఆంధ్ర రాష్ట్రములో P W D. మంత్రిగా వుండి ఆ డెవలప్ మెంటు బోర్డును రద్దుచేశాక కొత్తప్రాజెక్టుల పని జరిగింది. స్నేహం పెరిగింది అటువంటి బోర్డులు శాశ్వతంగా విడదీయటానికే ఉపయోగపడతాయి. రాయలసీమ డెవలప్ మెంట్ బోర్డును రద్దుచేసిన తరువాతనే రాయలసీమ "ఇజం" పోయింది. తెలంగాణాలో కూడా కొన్ని కార్యక్రమములు జరిగి, చిన్న చిన్న ప్రాజెక్టుల పని పూర్తిఅయి చురుకుగా పనులు జరుగుతూ వుంటే అప్పుడే ప్రజలు గమనిస్తారు ఈ వేరతనం పోవాలి. అప్పుడే ఈతెలంగాణా "ఇజం" కూడా పోతుంది. 3, 4 సంవత్సరాలు చురుకుగా పని చేయటం ద్వారా

ప్రజలను ఆకర్షించవచ్చును.

డిప్యూటీ ఛీఫ్ మినిస్టర్ పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. నాకు ఇవ్వటానికి ఏమీ ఆక్షేపణలేదు. దానివల్ల నష్టమేమిలేదు. కాని ఎవరైనా కావాలో, వారువద్దని చెప్పారు. మరల ఆలోచించాలని పెద్దలు కోరితే, నా కేమీ ఆక్షేపణలేదు.

శ్రీ ఎస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం-రిజర్వుడు):- డిప్యూటీ ఛీఫ్ మినిస్టర్ పదవి వద్దని మంత్రులు అన్నారా? ప్రజలు అన్నారా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:—ప్రజలు ఏ నాయకుని చెప్పలేదు. ఎవరు ఉన్నా, ఎవరు లేకపోయినా ప్రజలకు అంత పట్టింపులేదు.

శ్రీ మహేంద్రనాథ్ సోషల్ వెల్‌ఫేర్ విషయాల గురించి మాట్లాడారు. సంజీవయ్యగారి డిమాండు time లో అవకాశంలేక చెప్పలేదు కనుక చెప్పారు. వాటిని note చేసుకొన్నాము, ఆలోచిస్తాము.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారు చక్కని కాంప్లిమెంట్స్ ఇచ్చారు. I can say thanks.

వారి లీడర్, డిప్యూటి లీడర్ తిట్టింది చాలదన్నట్లు శ్రీరామూర్తిగారు యింకా తిట్టారు. నవశక్తిని పొగిడారు, కాకిపిల్ల కాకికి ముద్దు అనే సామెతవుంది. వారి పత్రికను వారు పొగడకపోతే యింకా ఎవరు పొగుడుతారు? తిట్ల తదనంతరం కొన్ని మంచి సలహాలను వారు ఇచ్చారు.

డైరక్టరు ఆఫ్ పబ్లిక్ హెల్తుగా, జూనియరును తీసుకొని వచ్చివేసినట్లు చెప్పారు. Integrated seniority list సెక్రటేరియట్ లెవెలులో పరిశీలన జరుగుతోంది. అదే నిజమైతే తప్పకుండా చూస్తాను. ఈ విషయమై రంగారెడ్డిగారు కూడ చెప్పారు. మాకు యెవరైనా ఒక్కటే. ఈ నాయుడుగారు లేకపోతే— యింకో నాయుడుగారు వస్తారు. ఈ విషయమై తప్పక పరిశీలన చేయిస్తానని శ్రీరామమూర్తిగారికి హామీ యిస్తున్నాను. ఇక రామప్పగారి సంగతి తీసుకొని వచ్చారు. అది ట్రిబ్యునల్ ముందర ఉన్నది. Evidence gather చేస్తున్నారు. అది కోర్టుకు పోనక్కరలేదు. Departmental గా విచారణ అయి, ట్రిబ్యునల్ జడ్జిగారి వద్దకు పోతుంది. ప్రతిది కోర్టుకు పోనక్కరలేదు. ట్రిబ్యునల్‌కు కూడ ఒక జడ్జిగారు ఉన్నారు. తరువాత డైరక్టర్ ఆఫ్ ప్రింటింగు, టెండర్లు లేకున్నా ప్రెస్‌లకు పనులు ఇస్తున్నారని చెప్పారు. ఆ ఎలిగేషన్ ఎంతవరకు నిజమో పరిశీలిస్తాను. అందులో యెంతవరకు నిజము ఉన్నదో తెలుసుకోకుండా యిపుడు మాత్రం చెప్పడం కష్టం.

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

కార్యదర్శుల కార్యాలయములు నడుపు విధానములను మరియు ప్యూన్ను చేత తమ యింటి పనులను చేయించుటను గూర్చి చర్చించుటకు.

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

ప్రభుత్వ ఉద్యోగులు లంచగొండితనము, సోమరితనముచే కార్యములు సరిగ నడుపనందులకు.

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

పల్లెటూళ్లను దోచి పట్టణాలలో పెద్దపెద్ద భవనాలు మొదలగునవి నిర్మించుట, పెద్దపెద్ద ఉద్యోగుల కొరకై వృధాగా ఖర్చులు చేసినందులకు.

To reduce the allotment of Rs. 1,14,16.100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

పెద్ద ఉద్యోగుల వేతనములు తక్కువ చేసుకోనందులకు, గాంధీగారి సలహాలను పాటించనందులకు.

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

హైదరాబాదునుండి ఆంధ్రి చిన్న ఉద్యోగులను తెలంగాణా జిల్లాలలో నింపు ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు.

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

కార్యదర్శి ఆఫీసులో ప్రభుత్వ నియమావళి తీసివేసినా మదరాసు రూల్సును తెచ్చి రుద్దే ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు.

To reduce th eallotment of Rs. 1,1,14,1600 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

కొత్త ఉద్యోగ స్థలాలలో మూడింట రెండు తెలంగాణా వారిని తీసుకునే బదులు ఆంధ్రి జిల్లాలనుండి హైదరాబాదు ఆఫీసులకు నేరుగా ట్రాన్సుఫరుచేసి

15th March, 1958]

ఆంధ్ర జిల్లాలలో క్రొత్త అపాయింటుమెంట్సు హోంసు ప్రిన్సిపల్ విధానమును విమర్శించవలెనందులకు.

The motions were negatived.

Mr. Speaker : The question is:

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

జీవనప్రమాణ సూచక దృష్ట్యాను, జీవిత అత్యవసర వస్తువుల ధరలపెరుగుదల దృష్ట్యాను, నాన్‌గెజిటెడ్ ఉద్యోగస్థుల జీతభత్యములను పెంచవలసినదిగాను వారి కనువుభత్యము కేంద్ర ఉద్యోగులతో సమానముగ చేయవలెనందులకు.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Re. 1
To discuss the functioniug of the Heads of State.

The motion was negatived.

Mr. Speaker : The question is:

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

పెద్ద ఉద్యోగస్థుల జీతాలను తగ్గించనందులకు.

To reduce the allotment of Rs 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

ప్రజలు సమర్పించు వినతి పత్రములు, వారి కేసులు సంవత్సరముల తరబడి తీర్పుచేయక, ఆలస్యము చేయుచున్నందులకు.

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

దేశములో లంచగొండితనమును అరికట్టుటలో విఫలమయిన మంత్రుల విషయము చర్చించుటకు

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

ఉద్యోగులు తమ ఇండ్లలోను తమ స్వంత పనులలోను ప్రభుత్వముచే నియమించు ప్యూనులచే పని చేయించుకొనుచున్నందులకు విమర్శించుటకుగాను

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

ఇంటిగ్రేషన్‌లో, సీనియారిటి లిస్టులు మొదలైన వ్యవహారాలలో, అన్యాయాలు జరగకుండా చూచుటకు ఒక Chief Justice తో కమిటి వేయమని చాల మంది చెప్పారు. ప్రతిదానికి Chief Justice తో పనిలేదు. సీనియారిటీ గురించి ఆయన యేమి చేయగలడు? అందుగురించి పబ్లిక్ సర్వీసు కమిషన్ ఒక కమిటీని వేసినది. ఇదికాకుండా గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు రెండు కమిటీలు వేశారు. ఏమైనా అన్యాయాలు జరిగినట్లయితే ఆ కమిటీలకు refer చేయవచ్చు. అంతేగాని ప్రతిదానికి చాగ్లా కమీషన్‌లు వేయమంటే అంత బాగా ఉండదు. ప్రతి రోగానికి పాషాణాదుల వేసినట్లే ఉంటుంది. పబ్లిక్ సర్వీసుకమిషన్ అంటే అది ఒక స్వతంత్రమైనసంస్థ. దాని ఆధ్వర్యముననే విచారణలు జరుగుతున్నాయి. ఏమైనా అన్యాయం జరుగుతోంటే ఆకమిటీల దృష్టికి తీసుకొనిరండి. నాతో కూడ చెప్పినట్లయితే తప్పక చూస్తాను.

ఉరుదూ గురించి యెవరూ భయపడవలసిన అవసరంలేదు. ఆంధ్ర ప్రదేశ్‌లో దానికి ప్రత్యేకమైన స్థానము ఉన్నది. తెలుగు రాకపోయినా, ఇంగ్లీషు వచ్చినట్లయితే ప్రభుత్వోద్యోగాలకు అర్హులు. కాని జిల్లాలలో పనిచేసే ఉద్యోగస్థులు తెలుగు నేర్చినట్లయితే, వారికే మంచిది. ఏదైనా అర్జీవచ్చినట్లయితే వారంతట వారు చదివి అర్థం చేసుకొన్నప్పుడు-వారి పనిని వారు సక్రమంగా చేయగలుగుతారు. నేను మదరాసులో మంత్రిగా ఉన్నప్పుడు, అరవజిల్లాలలో పర్యటన చేస్తున్నప్పుడు అరవంలోనే ఉపన్యాసాలు యిస్తుండేవాడిని. అందువలన ఉరుదూ గురించి ఎవరు భయపడవలసిన అవసరంలేదు.

శ్రీ జె. ఆనందరావు : అధ్యక్షా! నేను అడిగిన సమాచారానికి జవాబు రాలేదు, అది చెరువులకు సంబంధించినది.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అవి యేవో అడ్మినిస్ట్రేటివ్ మేటర్సు అయి ఉంటాయి అనుకుంటాను.

శ్రీ జె. ఆనందరావు : రేణిగుంట చెరువు సమస్య గురించి నేను అడిగినది. దాని విషయంలో ప్రత్యేకంగా మెమోరాండం కూడ యిచ్చాము, ఇంతవరకు చర్య తీసుకోలేదు.

మిస్టర్ స్పీకర్ : ఇరిగేషన్ డిమాండు వచ్చినప్పుడు సమాధానం చెపుతారు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : వారు చెప్పింది నేను విన్నాను. చెరువును గురించి చెప్పారు. అది కూడ ఈ రోజునే మాట్లాడారు. దానికి కావలసిన భోగట్టాను తెప్పించుటకు సరియైన వ్యవధిలేకపోయింది. ఆ విషయమై ఆలోచిస్తాను.

గౌరవ సభ్యులందరూ constructive suggestions యిచ్చారు. చాలా సంతోషం. ఇప్పటికే టైము చాలా అయినది, కాబట్టి Cut motions అన్నిటిని

15th March, 1958]

ఉపసంహరించుకొని యేకగ్రీవంగా డిమాండ్సును ఆమోదిస్తారని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : Leader of the Opposition యేమంటారు?

శ్రీ ఆర్. నారాయణరెడ్డి : Withdraw చేసుకొనే ఉద్దేశ్యమే లేదు.

మిస్టర్ స్పీకర్ : నేను కూడ thanks చెప్పుతున్నాను. బహుపరసంగా high leavel లో చర్చలు కొనసాగిస్తున్నారు సభ్యులు. ఇట్లాగే హై లెవెల్‌లో చర్చలు సాగించాలని గౌరవసభ్యులను కోరుతున్నాను.

DEMAND No. X — *Heads of State Rs. 1,14,16,100 Ministers and Headquarters Staff.*

Mr. Speaker: The question is:
To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100
మంత్రుల జీతాలు రు. 500 కు తగ్గించుకోనందులకు.

The motion was negatived.

Sri Vavilala Gopalakrishnayya : I demand a division Sir,
The House then divided Ayes: 30; Noes: 106; Neutral: 1.
The motion was negatived.

Mr. Speaker: The question is:
To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100
ఆర్థికమంత్రి బడ్జెటు ఉపన్యాసంలో చెప్పినట్లు హైదరాబాదులో వారికి 18 రూపాయలు, బయట జిల్లాలలో ఉన్నవారికి 12 రూ. ల రూ. 100 తక్కువ జీతం పొందే యన్. జి. ఓ లకు ఇవ్వనందుకు నిరసనగా

The motion was negatived.

Mr. Speaker: The question is:
To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of Stare, Ministers and Headquarters staff by Rs. 100
గాంధీజీ అజ్ఞానుసారము వేతనములు పెంచనందులకు

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100
మంత్రులు ఆకస్మికపర్యటన చేయనందులకు మరియు పాత సాంప్రదాయముచే నడిపించినందులకు

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100
సర్కారు ఉద్యోగులను భర్తీచేయు విధానమును గూర్చి చర్చించుటకు

[15th March, 1958

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

కార్యదర్శుల కార్యాలయములు నడుపు విధానములను మరియు ప్యూన్ను చేత తమ యింటి పనులను చేయించుటను గూర్చి చర్చించుటకు.

The motions were negatived.

Mr. Speaker : The question is:

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

ప్రభుత్వ ఉద్యోగులు లంచగొండితనము, సోమరితనముచే కార్యములు సరిగ నడుపనందులకు.

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

పల్లెటూళ్లను దోచి పట్టణాలలో పెద్దపెద్ద భవనాలు మొదలగునవి నిర్మించుట, పెద్దపెద్ద ఉద్యోగుల కొరకై వృధాగా ఖర్చులు చేసినందులకు.

To reduce the allotment of Rs. 1,14,16.100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

పెద్ద ఉద్యోగుల వేతనములు తక్కువ చేసుకోనందులకు, గాంధీగారి సలహాలను పాటించనందులకు.

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

హైదరాబాదునుండి ఆంధ్ర చిన్న ఉద్యోగులను తెలంగాణా జిల్లాలలో నింపు ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు.

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

కార్యదర్శి ఆఫీసులో ప్రభుత్వ నియమావళి తీసివేసినా మదరాసు రూల్సును తెచ్చి రుద్దే ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు.

To reduce th eallotment of Rs. 1,1,14,1600 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

కొత్త ఉద్యోగ స్థలాలలో మూడింట రెండు తెలంగాణా వారిని తీసుకునే బదులు ఆంధ్ర జిల్లాలనుండి హైదరాబాదు ఆఫీసులకు నేరుగా ట్రాన్సుఫరుచేసి

15th March, 1958]

ఆంధ్ర జిల్లాలలో కొత్త అపాయింటుమెంట్ల కారణము ప్రభుత్వ విధానమును విమర్శించవలెనందులకు.

The motions were negatived.

Mr. Speaker : The question is:

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

జీవనప్రమాణ సూచక దృష్ట్యాను, ఇతర అత్యవసర వస్తువుల ధరలపెరుగుదల దృష్ట్యాను, నాన్ గెజిటెడ్ ఉద్యోగస్థుల వేతనములను పెంచవలెననుటకు గాను వారి కరువుభత్యము కేంద్ర ఉద్యోగులతో సమానముగా చేయవలెనందుకు.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Re. 1
To discuss the functioning of the Heads of State.

The motion was negatived.

Mr. Speaker : The question is:

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100
పెద్ద ఉద్యోగస్థుల జీతాలను తగ్గించనందులకు.

To reduce the allotment of Rs 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

ప్రజలు సమర్పించు వినతి పత్రములు, వారి కేసులు సంవత్సరముల తరబడి తీర్పుచేయక, ఆలస్యము చేయుచున్నందులకు.

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

దేశములో లంచగొండితనమును అరికట్టుటలో విఫలమయిన మంత్రుల విషయము చర్చించుటకు

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

ఉద్యోగులు తమ ఇండ్లలోను తమ స్వంత పనులలోను ప్రభుత్వముచే నియమింపబడ్డ ప్యూనులచే పని చేయించుకొనుచున్నందులకు విమర్శించుటకుగాను

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

అధికారులు సక్రమముగా పనిచేయక పోవుటయు అందువలన ప్రజలకు కలుగు ఇబ్బందులను విచారించుటకు

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

మంత్రులు అధికార పర్యటనలను తమ పార్టీ ప్రయోజనాలకై వినియోగించుకొనుట గురించి చర్చించుటకు గాను

The motions were negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

To discuss the failure of the Government to increase the scales of pay of the Non-gazetted or low-grade employees.

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

To discuss the failure of the Government to constitute a Pay Commission with a view to make recommendations for the increase of scales of pay of non-gazetted officials and low grade employees.

The motions were negatived.

Mr. Speaker: I will now put cut motion No. 498 of Sri B. Sreeramamurthi to the vote of the House:

The question is:

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

(To discuss the failure of the Government to appoint a high power administrative enquiry committee to go into the question of integration of services in Telangana and Andhra regions

The motion was negatived.

A poll was demanded.

Sri J. T. Fernandez: Mr. Speaker, Sir, may I ask that the question be repeated in English?

Mr. Speaker: I have read the cut motion. I cannot give concessions to those who are ignorant of Telugu. I can only allow them to talk in English.

(Mr. Speaker then called for all those who are for the motion to stand and all those who are against to stand, and then asked the neutrals to stand.)

Sri J. T. Fernandez: Since you refused to put the question again in English, I sat back.

Mr. Speaker: So, the Hon. member is not voting?

Sri J. T. Fernandez : Yes.

The House then divided.

Ayes : 31 ; Noes : 106.

The motion was negatived.

Mr. Speaker: I will now put cut motion No. 1499 of Sri B. Sreeramamurthi to the vote of the House.

Sri N. Sanjeeva Reddy : I think the official language of India still being English and when one does not understand any other language, why not we repeat the motion, whether they are for or against, in English also. Because State language is still English and we have not taken any other decision regarding official language.

Mr. Speaker : It is true. But, can he not accommodate himself?

Sri N. Sanjeeva Reddy : No, he does not. That is exactly the difficulty.

Mr. Speaker : Mr. Fernandez, you don't know even this Telugu?

Sri J. T. Fernandez : I said this morning that I do not want at least to misunderstand any question. That is why I have requested the Chair to read the question in English.

Mr. Speaker : Then, you require every speech to be understood by you?

Sri J. T. Fernandez : No, Sir. On a point of principle......... I think the Chief Minister has very correctly interpreted my point of view. I think that as long as the official language of India remains English, I am entitled at least not to be misunderstood or not to misunderstand.

Mr. Speaker : No misunderstanding between us. But the question is, how far you want English. Really speaking, English is the official language, but we are going by convention ; we are using Telugu as far as possible because our aim is to switch over to Telugu as early as possible. If that is not done, then I must talk in English ; I should not talk in Telugu ; why should I, unless I make special arrangements for translating the speeches. According to the rules, particularly the Chair should talk only in English. And if anybody even wants me to translate, I should not. Why should I? English is the official language and I am bound to talk only in English.

Sri N. Sanjeeva Reddy : I would suggest a via media. It is not everything. That is impossible and we cannot run the business at all.

Mr. Speaker : Then, what is the meaning?

[15th March, 1958

Sri N. Sanjeeva Reddi : He does not want any translation or anything. Only putting the question to vote, whether in favour or against the motion, that much can be said in English so that he may not vote in the wrong way.

Mr. Speaker: I have no objection. But, he says 'I am standing on a principle'. What is the principle?

Sri J. T. Fernandez: I do not wish to question any of your orders. I do not want to do a wrong thing. And so long as I do not understand the question, I am always likely to do the wrong thing.

Mr. Speaker: Yes, if you do not really understand Telugu, I will help you. Therefore, because it is a simple thing, I will put the question both in Telugu and English. But if you say it 'on principle' I cannot help it.

Now, the question is:

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs 100

To discuss the failure of the Government to fix the maximum limit of the highest scales of pay at Rs. 1000 per month and their failure to increase the scale of pay of the low-paid employees.

The motion was negatived.

Sri R. Narayana Reddi: I demand a division Sir.

The House then divided.

Ayes: 31 ; Noes: 107.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1.14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

To discuss the failure of the Government to adopt economy measures, simplify the procedures and to cut red-tapism and reduce the top-heaviness of the administration.

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

To criticise the compulsory collection of small savings from persons belonging to low-income groups.

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

To criticise the failure of the Government to re-organise the structure of administration to suit the needs of democracy and decentralization and to end red-tapism and bureaucracy.

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

To criticise the failure of the Government to adopt Telugu as the official language of the State Government.

The motions were negatived.

504 (1100) Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

మంత్రులు ప్రజలయొక్క డబ్బును సరియైన పద్ధతిలో వినియోగించక అనవసరముగా కొల్లగొట్టుచున్నందువల్ల.

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

హెడ్ క్వార్టర్సు స్టాఫ్‌ను అధికంగా పెట్టి ప్రజలయొక్క ద్రవ్యమును సరియైన విధానంలో ఖర్చుపెట్టనందుకు.

The motions were negatived.

Mr. Speaker: I will now put the cut motion No. 507 of Sir K. L. Narasimha Rao to the vote of the House.

The question is:

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

మన రాష్ట్రంలో జరుగుచున్న బై-ఎలక్షన్ల సందర్భంలో మంత్రులు అధికారయుతంగా పర్యటించడంగురించి, ప్రతిపక్షాలను అసహ్యాకరమైన దుర్భాషలాడడం గురించి, ఎన్నికలలో దౌర్జన్యమును రెచ్చగొట్టి, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరుగవలసిన సత్సాంప్రదాయాన్ని అడుగడుగునా అడ్డగిస్తున్న విధానాన్ని గురించి.

Sri K. L. Narasimha Rao (Yellandu): Sir, I demand for a division.

[Then, the division bells were rung.]

శ్రీ గోపిడి గంగారెడ్డి : అధ్యక్షా ! గౌరవసభ్యులు శ్రీ ఫెర్నాండిజ్ తమ స్థలంలో కూర్చోలేదు. 4 వ బ్లాకులో కూర్చున్నారు.

Mr. Speaker: Mr. Fernandez, you are out of court. Your vote will not be taken. So, you are neutral. (Interruption from Sri Fernandez). Now, I cannot give you permission.

Sri J. T. Fernandez: Sir, I voted against the cut motion.

An hon. Member: Even last time he did like that.

[15th March, 1958

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి (నెల్లూరు) : అధ్యక్షా ! Invalidate చేయండి కాని neutral చేయడాని వీల్లేదు. Invalidate that vote

Mr. Speaker : That is all the same. I accept 'invalidation'.

Sri J. T. Fernandez : Sir, I beg to state that I came here (Block IV) because I had no mike at my seat in Block V. I wanted to draw your attention and to speak and that is why I came here.

Mr. Speaker : The result is the same, 'invalidate' or 'neutral'. 'Neutral' is probably more respectable term than 'invalidate'. It does not matter. I accept the term 'invalidation'. It would not be counted. I accept Sri A. C. Subba Reddi's view because he knows better.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

యన్. జి. ఓ. లలోను, ఇతర ఉద్యోగులలోను పెరిగిపోతున్న అసంతృప్తికి కారణాలను పరిశీలించి న్యాయమైన పద్ధతులద్వారా వాటిని సవరించి వారిలో సమర్థతను పెంచుటలో ప్రభుత్వ విఫలతను గురించి

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిపరచడంలో తీసుకొనవలసిన ప్రత్యేక శ్రద్ధ మన మంత్రులలో లోపించడంగురించి.

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో శ్రద్ధ చూపుటకు బదులు మంత్రులు పర్యటన విషయంలోనే అనవసరమైన శ్రద్ధ చూపు విధానముగురించి.

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

విచ్చలవిడిగా డిపార్టుమెంట్సులో హెచ్చుమీరుతున్న లంచగొండి విధానము, బంధుప్రీతిని, ఆశ్రిత పక్షపాతమును తొలగించడంలో మంత్రుల విఫలతను గురించి.

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

ప్రజా సమస్యల పరిష్కారం ఎడల స్వయంగా మంత్రులు అవలంబిస్తున్న [illegible]వైఖరి, ప్రాంతీయ తత్వముమ గురించి.

15th March, 1958]

To reduce the allotment of Rs. 1,14,16,100 for
Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

ప్రజల ఆర్థిక స్థితిని గమనించికూడా ప్రతినిత్యం సాధారణ ప్రజానీకంపై ప్రత్యక్షంగాను, పరోక్షంగాను పన్నుల భారాన్ని మోపడం గురించి స్మాల్ సేవింగ్స్ రైతులనుండి నిర్బంధంగా వసూలుచేయడం గురించి.

The motions were negatived.

DEMAND NO. XI—*State Legislature*—*Rs.* 38,72,700.

Mr. Speaker; The question is:
To reduce the allotment of Rs. 38,72,700 for
State Legislature by Rs. 100

యం. యల్. ఎ. హాస్టలులోనూ, ఎసెంబ్లీలోనూ అదనంగా ఇంకా రెండు టెలిఫోనుబూతులు యేర్పాటుచేయవలసినదిగా కోరుటకు.

The motion was negatived.

Mr. Speaker: The question is:
To reduce the allotment of Rs. 38,72,700 for
State Legislature by Rs. 100

ప్రతిపక్ష నాయకులకు ఒక కార్యదర్శిని, ఒక కారును ఏర్పాటుచేయవలసిన అవసరాన్ని గుర్తించనందులకు.

To reduce the allotment of Rs. 38,72,700 for
State Legislature by Rs. 100

శాసనసభా శెక్రిటేరియేట్‌లోను, మొత్తం శెక్రిటేరియేట్‌నుండి విడదీయు విషయమును చర్చించుటకు.

To reduce the allotment of Rs. 38,72,700 for
State Legislature by Rs. 100

తెలుగులో మొత్తం శాసనసభా వ్యవహారములను నడుపుటలో విలంబన జరుగుతూన్న విషయమును చర్చించుటకు.

To reduce the allotment of Rs. 38,72,700 for
State Legislature by Rs. 100

[15th March, 1958

పిల్లలు ప్యాసుకాబడి తరువాత స్కూల్సు రావడంలో జరుగుతూన్న జాగును గురించి చర్చించుటకు.

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 38,72,700 for State Legislature by Rs. 100

శాసనసభా సభ్యులకు సరైన సౌకర్యములు, వసతులు ఏర్పరచలేనందులకు.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 38,72,700 for State Legislature by Rs. 100

అసెంబ్లీలో ఇవ్వబడే ప్రధానమయిన రిపోర్టులు, బడ్జట్టుపట్టికలు తెలుగులో ఇవ్వకపోవడంగురించి.

To reduce the allotment of Rs. 38,72,700 for State Legislature by Rs. 100

శాసన సభా సభ్యుల క్వార్టర్సులో సాధారణంగా కావలసిన సౌకర్యాలు కూడా కలిగించకుండుటను గురించి.

To reduce the allotment of Rs. 38,72,700 for State Legislature by Rs. 100

శాసనసభాసభ్యులకు వారి నియోజకవర్గములోనూ, అధికార, అనధికార సమావేశముల సందర్భంలో ప్రయాణంచేయుటకువీలుగా బస్సు, రైల్వేపాసులు ఇవ్వకపోవడంగురించి.

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 38,72,700 for State Legislature by Rs. 100

To discuss the failure of the Government to either take suitable and prompt action or even send up replies to the Legislators on the matters brought by them to the notice of either the officials or the ministers.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 38,72,700 for State Legislature by Rs. 100

శాసనసభాసభ్యులు పంపుకునే ఉత్తరాలకు మంత్రులనుండిగాని, అడ్మినిస్ట్రేషన్ శాఖలనుండిగాని సమాధానములు ఇవ్వకపోవడంగురించి.

The motion was negatived.

Mr. Speaker : I will now put the main Demands to vote.

The question is :

That the Government be granted a sum not exceeding Rs. 1,14,16,100 under Demand No X — Heads of State, Ministers and Headquarters staff.

The motion was adopted.

Mr. Speaker : The question is :

That the Government be granted a sum not exceeding Rs. 38,72,700 under Demand No. XI — State Legislature.

The motion was adopted.

The House then adjourned till Half Past Eight of the Clock on Monay, the 17th March, 1958.